701593

VISALANDHRA VIJAYAWADA PHONE NO 376

6 పేజీలు 7 నయాపైసలు రిజిష్టర్డు నెం A-203

అమ్మకానికి

పూసా జెయింట్ నేపియర్ స్లిప్స్ అమ్మకానికి సిద్ధంగా వున్నాయి వేయి 1 కి పది రూపాయలు

ముక్కామల వెంకట సుబ్బయ్య,
రాయ్‌నగర్, గన్నవరం (పోస్టు)
కృష్ణాజిల్లా

విశాలాంధ్ర

మీకు అందం, ఆనందం ఇవ్వగల అన్నిరకములైన వస్త్రములకు ఖ్యాతిగాంచిన
మాదేటి రామమోహనరావు
మెయిన్‌బజారు: విజయవాడ!
ఫోన్: 322

విజయవాడ] 13-12-1963 * శుక్రవారం [సంపుటి 13 సంచిక 256

ఖమ్మం జిల్లాలో పాలకవర్గ పార్టీతో పోలీసు శాఖ మిలాఖత్

అప్రోప్రియేషన్ బిల్లుపై ప్రసంగిస్తూ శ్రీ నల్లమలగిరి ప్రసాదరావు ఖండన

భద్రాచలం, ఖమ్మం పట్టణాల పోలీస్ ఇన్‌స్పెక్టర్లు కమ్యూనిస్టులపై ప్రత్యేక కసితో వ్యవహరిస్తున్నారని వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్ డిసెంబరు 12

ఖమ్మంజిల్లాలో పోలీసు అధికారులు అధికారపక్షానికి చెందని వారిపట్ల చాలా వివక్షతో ప్రవర్తిస్తున్నారనీ, అధికార పక్షీయులతో షరీకై ప్రతిపక్ష వర్గాల ప్రాణ రక్షణకు హామీలేని దారుణ పరిస్థితిని కల్పిస్తున్నారనీ యీ రోజు శాసనసభలో అప్రోప్రియేషన్ బిల్లుపై ప్రసంగించిన కమ్యూనిస్టు సభ్యులు శ్రీ నల్లమల గిరిప్రసాద్ చెప్పారు

ఖమ్మం భద్రాచలం ప్రాంతాలకు చెందిన సర్కిల్ యిన్‌స్పెక్టర్లు ప్రజలపట్ల తమకు యీషన్మాత్రం కూడా బాధ్యత లేదన్నట్లుగా ప్రవర్తిస్తున్నారనీ స్థానిక భూస్వాములనుండి కాంగ్రెసు పక్షీయులనుండి తమకు రక్షణ బొత్తిగా లేదనే భావం ప్రజలలో ప్రబలుతూ వుందని అన్నారు

అధికార పక్షానికి తదితరులకూ మధ్య పోలీసు అధికారులు చాలా మొరటుగా వివక్ష చూపుతున్నారని అయన విమర్శించారు

ఈ రెండు ప్రాంతాలలోనూ యీలాంటి భీతావహ పరిస్థితి సృష్టించి రానున్న పంచాయతీ ఎన్నికలలో అధికార పక్షానికి మార్గం సుగమం చేయాలని వారు తల ఎత్తుస్నట్లు కన్పిస్తున్నదని అన్నారు

భద్రాచలం గ్రామానికి చెందిన బొడ్డు భిక్షం అనే ఒక బి యల్ డి. కార్మికుణ్ణి అక్కడి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అతి క్రూరంగ హింసించినట్లు అతని పరిస్థితి ప్రమాదకరంగా వున్నదని సమాచారం అందినట్లు శ్రీ ప్రసాద్ తెలియజేశారు. శ్రీ భిక్షాన్ని ఆసుపత్రిలో చేరకుండా కూడా పోలీసు అధికారులు కట్టుదిట్టం చేశారని అయన అన్నారు

ఖమ్మంప్రాంతసర్కిల్ యిన్‌స్పెక్టర్ తానూ కాంగ్రెస్ పక్షంవాడినేననిపించేటంత బహిరంగంగా వ్యవహరిస్తున్నాడని ఆయన అన్నారు

భూస్వాముల దౌర్జన్యాలు

మేడేపల్లి గ్రామంలో పేద హరిజనులు సాగుచేసుకున్న భూములలో పంటను భూస్వాములు యెత్తుకుపోయినట్లు ఫిర్యాదు చేసినా యీయన చర్య తీసుకోలేదని చెప్పారు స్వంతకు పాకి ధరిచి ఈగ్రామభూస్వామి పేదలపై అనేక దాడులు జరుపుతున్నా యీయన పట్టించుకోవడం లేదని ఆయన ఫిర్యాదు చేశారు ఆ భూస్వామిపై పేదలు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఆధారాలులేవు పొమ్మని త్రోసిపుచ్చుతున్నారు ఖమ్మంజిల్లాలో సాధారణ ప్రజలుచేసే ఫిర్యాదులను త్రోసివేయడానికి పోలీసు అధికారులకు ఈ ఒక్క సమాధానమే మెల్లప్పుడూ అందుబాటులో వుంటున్నదని ఆయన అన్నారు

తల్లంపాడు వెంకటాయపాలెం గ్రామాలలోనూ కమ్యూనిస్టుపార్టీని అనుసరించేవారి ధన ప్రాణాలను బొత్తిగా రక్షణలేని స్థితి యేర్పడిందన్నారు

కోర్టునుండి తిరిగి వస్తున్న ఒకరిని దుండగులు దారిలోపట్టుకు కొట్టారు ఫిర్యాదుచేసినా ఖమ్మంప్రాంత పోలీసులు ఎట్టుంచుకో లేదు అనంతసాగరం గ్రామంలో పోలీసులు కాపలా వుంటుండగానేకమ్యూనిస్టుజండాలనులాగివేశారు

ఈ గ్రామ కమ్యూనిస్టు నాయకులు శ్రీ చింతా వెంకటరెడ్డిని దుండగులుబెదిరిస్తున్నారు ఆయన స్వగ్రామం వెళ్లేటందుకైనా వీల్లేని పరిస్థితి కల్పించబడింది యీ విషయాలన్నీ పోలీసుల దృష్టికి రాకుండానే జరిగిపోతున్నవని భావించడానికి ఆస్కారంలేదు

గోపవరంలో

గోపవరం గ్రామంలో శ్రీ కుదురుపాక సీతారామయ్య అనే వ్యవసాయ కార్మికనాయకునిపై దొంగతనం ఆరోపించారు అతణ్ణి విపరీతంగా కొట్టారు. అదేమంటే వీళ్ళను చితకబాదనిదే నేరం ఒప్పుకోరని వాదించారు ఆ తదుపరి కొద్దిరోజులకే అసలు నేరం చేసిన వ్యక్తి దొరికాడు అన్యాయంగా కార్మికసంఘ కార్యకర్తను హింసించినపోలీసుఅధికారులపైప్రభుత్వంచర్య తీసుకోవలసి వుంటుంది లేనట్లయితే కమ్యూనిస్టు వ్యవసాయ కార్మికసంఘ కార్యకర్తలను భీతావహరచేటందు కేయిలాంటి చర్యలుజరుగుతున్నాయని భావించాల్సివుంటుందని శ్రీ గిరిప్రసాద్ హెచ్చరించారు.

భద్రాచలం ఖమ్మం ప్రాంతాలకు చెందిన యీ పోలీసు అధికారులిద్దరూ ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని కల్పించడంలో విఫలమైనారనీ పైగా వారే తమ బాధ్యతలను విస్మరించుతూ ప్రజలలో భద్రతా రాహిత్య భావం కలగడానికి బాధ్యులవుతున్నారని ఆయన అన్నారు

పోలీసు శాఖకు హెచ్చు మొత్తాలను కేటాయించాలని కోరే ముందు మంత్రి యీ రకమైన దారుణ పరిస్థితులను చక్కబరచ పూనుకోవాలని అయన విజ్ఞప్తి చేశారు

అదనపు శిస్తును రద్దు చేయాలని విజ్ఞప్తి

యు డి.యఫ్ సమావేశంలో

హైద్రాబాద్ డిసెంబరు 11

అదనపు భూమిశిస్తును రద్దు చేయవలసినదిగా నేడిక్కడ జరిగిన యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంటు సర్వసభ్య సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది రాష్ట్రంలో భూమిశిస్తును ఒకసక్రమపద్ధతిపైఏర్పర్చాలని ఈసంవత్సరం తీవ్రఅతివృష్టి అనావృష్టివలన దెబ్బతిన్న రైతులకు సహాయపడాలని వారు కోరారు

ఈ విషయంలో ప్రభుత్వంవద్దకు ప్రతినిధి వర్గంగా వెళ్ళడానికి శ్రీ కె వి నారాయణరెడ్డి శ్రీ కుం శేఖరరెడ్డి ప్రభృతులతో ఒక సబ్ కమిటీని నియమించారు

రైతులకు కనీస ధరల హామీ ఇచ్చి ప్రోత్సాహం ఇచ్చిన తరువాతనే రైతుల ఆర్థిక పరిస్థితిబాగుపడుతుంది అప్పుడే దేశంలోఆహార కొరతను తగ్గించడం సాధ్యమవుతుంది అని వారు తీర్మానించారు

శాసనసభలో యు డి యఫ్ నాయకుడు శ్రీ కె వి నారాయణరెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు శాసనసభలోని 30 మంది సభ్యులలో 20 మంది హాజరయ్యారు

సహకార సంఘాల బిల్లు శాసనమండలిచే ఆమోదం

హైద్రాబాద్ డిశంబరు 11

రాష్ట్ర శాసనసభ ఆమోదించిన సహకార సంఘాల బిల్లుకు శాసనమండలి నేడు ఆమోదించింది సవరణలన్నీ తిరస్కరించబడ్డాయి

బిల్లులోని 131 నిబంధనలకు 66 సవరణలు ప్రతిపాదించబడ్డాయి ప్రతిపక్షాలు సూచించిన అనేక సవరణలను సెలక్టుకమిటీ దశలోను రాష్ట్రశాసనసభలోను ఆమోదించామని మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అన్నారు.

వరంగల్ జిల్లాలో భద్రతా రాహిత్యం

హత్యలను, పోలీసు దౌర్జన్యాలను ఆపాలని ముఖ్యమంత్రికి జిల్లాకమ్యూనిస్టుసమితివినతి

హైద్రాబాద్ డిసెంబరు 11

వరంగల్‌జిల్లాలో హత్యలూ పోలీసు దౌర్జన్యాలూ మితిమీరి భద్రతారాహిత్యం ఏర్పడింది కనుక ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసుకొని తిరిగి భద్రతాస్థితిని కల్పించాలని విజ్ఞప్తిచేస్తూ ముఖ్యమంత్రిశ్రీ నీలం సంజీవరెడ్డిగారికి జిల్లా కమ్యూనిస్టుసమితి ఒకమెమోరాండాన్ని సమర్పించింది

(ఈ విషయం లోగడ క్లుప్తంగా ప్రకటించాం ఇప్పుడువివరంగాప్రచురిస్తున్నాం-సం)

మెమోరాండంలో యిలా వుంది

వరంగల్ జిల్లాలో రోజురోజుకు హత్యల సంఖ్య పెరుగుతున్నది. ఒక వారం రోజులలోనే మహబూబాబాద్ తాలూకాలో 22 నవంబరు 1963 నుంచి 30 నవంబరు 1963 తేదీ వరకు 4 హత్యలు జరిగినవి. ఈ మధ్య కాలంలో ఇంకా అధ్వాన్న పరిస్థితులు ఏర్పడి గ్రామాలలో శాంతియుతంగా జీవించాలంటే దుర్లభమవుతున్నది హత్యలు లూటీలు దెబ్బలాటలు వలన ప్రజలలో భయం ఏర్పడి కొంతమంది వలసలు పోయే పరిస్థితి ఆస్తులు ప్రాణాలకు రక్షణ లేనిస్థితి ఏర్పడుతున్నది. ఇంకా అధ్వాన్న పరిస్థితులకు దిగజారకుండా మీరు చూడాలని జరిగిన విషయాలు కొన్ని మీ దృష్టికి తీసుక వస్తున్నాము.

1 కోరుకొండపల్లి గ్రామం (మహబూబాబాద్ తాలూకా) యీ గ్రామ పోలీసు పటేలు మరియు భూస్వామి జనార్ధనరెడ్డిగారి నాయకత్వాన 10 15 మంది 5-3-63 వ తేదీన బ్రాహ్మణపల్లి పుల్లయ్య వగైరా రైతులను దెబ్బలు కొట్టారు 9-3-63 తేదీన ఇరుసన్ని రాంమోహాన్‌రెడ్డి గడ్డి వామి 300 మోపులది కాలబెట్టారు 6-3-63 వ తేదీన గోపాలరెడ్డి మిరపతోట పీకి వేశారు పట్వారీ లక్ష్మిరావు భార్య ఇంటితలుపు తీయనందున తలుపులు పూడదీశారు

పై వారే 13-3-63 తేదీన బండిరాములు ఇల్లు దోచారు. బండి రాములు యొక్క 36

(మిగతా 2 వ పేజీలో)

కంచే చేనుమేస్తే ?

మదురై డిసెంబరు 12

మదురై మున్సిపాలిటీలో 17 సెంట్ల భూమిని మాతా శిశు సంరక్షణాలయాన్ని నిర్మించడాని కివ్వాలని మున్సిపల్‌కౌన్సిల్ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది ఈ తీర్మానం 1956 లో చేశారు కలెక్టరు కూడా ఇందుకు అనుకూలంగా సిఫారసు చేశారు కాని కౌన్సిల్ తీర్మానాన్ని కలెక్టరు సిఫారసునుకూడా త్రోసి రాజని ప్రభుత్వం ఆ భూమిని ముగ్గురు వ్యక్తులకు యిచ్చింది నేడు మున్సిపల్ కౌన్సిల్‌సమావేశమైనప్పుడు కమ్యూనిస్టు సభ్యులు 11 మందీ ఈ ప్రభుత్వచర్యను నిరసిస్తూ వాకౌట్ చేశారు ఇంత మంది కలిసి చేసిన తీర్మానాన్ని కాదని ప్రభుత్వం ఈనిర్ణయం ఎందుకు చేసిందో తమకు విస్మయంగా ఉందని కమ్యూనిస్టు సభ్యులు ప్రకటించారు కమ్యూనిస్టు సభ్యుల వాకౌట్‌తో కోరం లేనందున సమావేశం కూడా వాయిదాపడింది

మద్రాసువద్ద శస్త్ర పరికరాల ఫ్యాక్టరీ

న్యూఢిల్లీ, డిసెంబరు 11

శస్త్రచికిత్స పరికరాల ఉత్పత్తికి మద్రాసు వద్ద నుంగంబాకమ్‌లో సోవియట్ సహాయంతో నిర్మిస్తున్న ఫ్యాక్టరీలో 1965 ఏప్రిల్ నాటికిఉత్పత్తిప్రారంభమవుతుందని పెట్రోలు, రసాయనిక పరిశ్రమలశాఖమంత్రి శ్రీ హుమయూన్ కబీర్ నేడు లోక్‌సభలో తెలిపారు. సోవియట్ సహాయంతో దేశంలో కొన్నిచోట్ల నిర్మిస్తున్న వైద్యపరికరాల పరిశ్రమలలో ఇదొకటి హైద్రాబాద్‌లో నిర్మిస్తున్న మిశ్రమ ఔషధాల ఫ్యాక్టరీ మరొకటి.

'వలస పరిపాలనకు స్వస్తి చెప్పండి'

వలసప్రాంతాల పరిపాలకులకు ఐరాస సర్వసభ్య సమావేశం విజ్ఞప్తి

ఐరాస డిసెంబ[illegible]

వలసల పరిపాలనకు స్వస్తిచెప్పి, వలస పరిపాలనకు లోబడి దేశాలలో వలసల నిర్మూలన కమిటీకి చెందిన సబ్ కమిటీలు ప్రతినిధులు సందర్శించే కృషికితోడ్పడుతూ, వలసల నిర్మూలన క[illegible]టీతో సహకరించాలని వలస పరిపాలకులకు విజ్ఞప్తిచేస్తూ, ఐరాస సర్వ[illegible]భ్య సమావేశం నేడొక తీర్మానం ఆమోదించింది

వలసల నిర్మూలన కమిటీ వచ్చేయేడు కూడా తనకృషి కొనసాగించాలని, తన ఆధీనంలోగల ఏ ప్రాంతంలోనైనా ప్రపంచ శాంతికి భంగంకలిగించే పరిస్థితి ఉన్నట్లయితే ఆ విషయాన్ని భద్రతాసంఘం దృష్టికి తేవలసిందిగా ఈ కమిటీని కోరింది

తీర్మానంపై జరిగిన [illegible] తీర్మానానికి అనుకూలంగా [illegible] చేశాయి ఆరుదేశాలు వోటింగులో పాల్గొనలేదు పోర్చుగల్ ప్రతినిధి [illegible] గైర్‌హాజరయ్యారు.

స్వయం పాలనలేని ప్రాంతాలకు వలస నిర్మూలన కమిటీ తన సందర్శక ప్రతినిధులను పంపడానికి హక్కుపొందటం దీనితో ప్రారంభమయ్యింది.

వలసప్రాంతాలలో స్థానిక ప్రజల అభీష్టానుసారం వయోజన వోటింగు ప్రాతిపదికపై మానవ ప్రాథమిక హక్కులకూ స్వేచ్ఛకూ సంపూర్తి గౌరవమిస్తూ ఎన్నికలుజరిపి, తద్వారా తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు చేయడానికిగాను రాజ్యాంగరీత్యా అ[illegible] మార్పులు చేయాలని ఐరాస సర్వస[illegible]వేశం బ్రిటన్‌కు విజ్ఞప్తి చేసింది.

వ్యయం విషయంలో ప్రభుత్వానికి సరైన పథకం ఏదీ లేదు

శాసనసభలో అప్రోప్రియేషన్ బిల్లుపై చర్చ ప్రారంభిస్తూ, శ్రీ నాగిరెడ్డి నిశిత విమర్శ

హైద్రాబాద్ డిసెంబరు 12

"ప్రభుత్వానికి ఆదాయవ్యయాలను గురించి సక్రమమైన పథకం ఉన్నట్లుగాగాని, వ్యయానికి సంబంధించి సింహావలోకనం జరుపుతున్నట్లుగాని కన్పించడంలేదు అందుకుమారుగా ఎప్పటి కెయ్యది ప్రస్తుతమో అప్పటికి అన్న వైఖరి మాత్రమే అవలంబిస్తూ, తన కవసరమైన నిధులు కోరుతోంది" ని ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి రాష్ట్ర శాసనసభలో నేడు అప్రోప్రియేషన్ బిల్లుపై ప్రతిపక్షం తరపున చర్చ ప్రారంభిస్తూ చెప్పారు

బడ్జెట్‌ను తయారుచేయడంలో గాని సప్లిమెంటరీ బడ్జెట్‌ను రూపొందించడంలో గాని ముందు వెనుకల ప్రాధాన్యతలపై ఏమాత్రం దృష్టి కేంద్రీకరించినట్లు కన్పించడం లేదని ఆయన పేర్కొన్నారు

కేంద్రప్రభుత్వం తలపెట్టిన పథకాల విషయంలో కేంద్రం వైఖరిని ప్రశ్నించలేని

(మిగతా 5 వ పేజీలో)

పుగాకు రైతులకు హెచ్చరిక

1 పేను బంక తెగులును అరికట్టుటకు "పొడుము" రూపములో నున్న క్రిమి సంహారక మందులను వాడవద్దు, "ద్రవరూపము" లో నున్న మందులనే వాడవలయును

2 పొడుము రూపములోనున్న మందులను వాడిన ఆకురంగును చెరుపును అట్టి పొగాకుతో తయారుకాబడిన సిగరెట్టు ఆరోగ్యమునకు హానికరము సిగరెట్టు ఉత్పత్తిదారులు ఆ సరుకును కొనరు రైతులు నష్టపడుదురు

3 విరుపునకు 15 రోజులకు ముందుగనే ద్రవరూపములో నున్న క్రిమి సంహారక మందులను మితముగా వాడవలయును ఎక్కువగా వాడిన ఆకు మాడిపోవును మందులను పాళ్ళు కలుపుటలో మందుల కంపెనీల వారి సలహాలను తప్పక పాటించవలయును

ఇట్లు
రైతు శ్రేయోభిలాషి
ది ఇండియన్ టుబాకో అసోషియేషన్,
గుంటూరు

ఆంధ్రప్రదేశ్ అంతటా అఖిలపక్ష కార్యాచరణ సమితి నాయకుల పర్యటన

అధికశిస్తు రద్దు, బంజర్ల పంపకం సమస్యలపై ఆందోళనోద్యమ సందర్భంలో

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాదు డిసెంబరు 12

అదనపు శిస్తు రద్దు చేయాలనీ, బంజరు భూముల పంపకాన్ని శీఘ్రంగా ముగించాలనీ జరుగుతున్న రాష్ట్ర వ్యాపిత ఆందోళన సందర్భంలో అఖిలపక్ష కార్యాచరణ సమితి తరపున ప్రజా పార్టీ అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథం శాసనసభ ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రదేశ్ రైతుసంఘ కార్యదర్శి శ్రీ వై వి కృష్ణారావుగార్లు రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో పర్యటిస్తున్నారు

వారి పర్యటన కార్యక్రమం ఈవిధంగా ఉంది

డిసెంబరు 16 నల్లగొండ జిల్లా దేవరకొండలో బహిరంగసభ

డిసెంబరు 17 నల్లగొండ జిల్లా మునగాలలో పగలు 12 గంటలకు రైతు వ్యవసాయకార్మిక సదస్సు రాత్రి అక్కడే బహిరంగసభ

డిసెంబరు 18 వరంగల్‌జిల్లా మాదికొండలో రాత్రి బహిరంగసభ

డిసెంబరు 19: పగలు 12 గంటలకు ఖమ్మంలో జిల్లా రైతు వ్యవసాయ కార్మిక సదస్సు రాత్రి జగ్గయ్యపేటలో బహిరంగసభ

డిసెంబరు 20: పగలు 12 గంటలకు గుడివాడలో కృష్ణాజిల్లా రైతు, వ్యవసాయ కార్మిక సదస్సు రాత్రి అక్కడే బహిరంగసభ

డిసెంబరు 21 కృష్ణాజిల్లా గన్నవరంలో బహిరంగసభ

డిసెంబరు 23 తాడేపల్లిగూడెంలో పశ్చిమ గోదావరిజిల్లా రైతు వ్యవసాయ కార్మిక సదస్సు రాత్రి అక్కడే బహిరంగసభ

డిసెంబరు 24 తూర్పు గోదావరిజిల్లాలో పర్యటన

డిసెంబరు 25 అనకాపల్లిలో పగలు రైతు వ్యవసాయ కార్మిక సదస్సు రాత్రి అక్కడే బహిరంగసభ

డిసెంబరు 26 శ్రీకాకుళంజిల్లాలో పర్యటన

కర్నూలుజిల్లాలో 6 రోజులకొక ఖూనీ

శాసనసభలో ముఖ్యమంత్రి వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్ డిసెంబరు 12

ఈసంవత్సరంలో కర్నూలుజిల్లాలోసగటున ఆరురోజులకొకఖూనీజరిగినట్లురిపోర్టులు వచ్చాయనీ వాటిలో 9 మాత్రం రుజువయ్యాయనీ 36 కేసులు పెండింగులో ఉన్నాయనీ 8 కేసులలో దర్యాప్తు జరుగుతున్నదనీ ముఖ్యమంత్రి శాసనసభలో తెలియజేశారు

1962 సంవత్సరములో 105 ఖూనీలు జరిగాయనీ అంటే మూడు రోజులకొక ఖూనీ అన్నమాటనీ చెప్పారు

గ్రామాలలో ముఠా తత్వాలుపోయి వాతావరణం మారినప్పుడే యీ ఖూనీలు తగ్గుతాయనీ పరిస్థితులు మారనప్పుడు ఎంతమంది పోలీసులున్నా ఉపయోగంలేదని కూడా ముఖ్యమంత్రి తెలియజేశారు

(మిగతా 2వ పేజీలో)

'పేపరుమిల్లును ప్రైవేటురంగానికి ఇవ్వడానికి నేనెన్నడూ అంగీకరించలేదు'

శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్యాగారి విస్పష్ట ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్ డిసెంబరు 12

రాజమండ్రిలోని ఆంధ్ర పేపరు మిల్లును ప్రైవేటు రంగానికి అమ్మివేయడానికి కమ్యూనిస్టుపార్టీ భాగస్వామి ఏమాత్రం కాజాలదని తాను అనేకసార్లు స్పష్టంగా చెప్పవున్నానని తెలుపుతూ శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్యగారు నేడొక పత్రికా ప్రకటన చేశారు.

అయితే ప్రయివేటురంగానికి మిల్లును అమ్మివేసే నిర్ణయానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత తీసుకుంటుందని ముఖ్యమంత్రి చెప్పి అమ్మేపక్షంలో ఎంతకు అమ్మవచ్చునసే విషయంలో సలహా కమిటి సభ్యుల అభిప్రాయాలను తెలుపవలసిందిగాకోరారని శ్రీ సుందరయ్యగారు అన్నారు తాను అప్పుడు జాబు వ్రాస్తూ మిల్లును ప్రైవేటు రంగానికి అమ్మివేయాలని ప్రభుత్వం తనస్వంతబాధ్యతపైననే నిర్ణయించిన పక్షంలో యీభైలక్షల రూపాయలకు తక్కువకు అమ్మితే ప్రభుత్వానికి నష్టమని తన అభిప్రాయాలను వెల్లడించినట్లు శ్రీ సుందరయ్యగారు తెలియజేశారు

శ్రీ సుందరయ్యగారు చేసిన పత్రికా ప్రకటన పూర్తిపాఠం ఇలా వుంది.

రాజమండ్రి పేపరుమిల్లు ప్రయివేటు రంగానికి ప్రభుత్వం అమ్మివేయడానికి భారీ పరిశ్రమల సలహా కమిటీ సమావేశంలో నేను కూడా అంగీకరించినట్లు శాసనసభ కాంగ్రెసు పార్టీ సమావేశంలోముఖ్యమంత్రిచెప్పినట్లుకొన్ని పత్రికలు ప్రకటించాయి ఈ సందర్భంలో ముఖ్యమంత్రికి నేనొక జాబు వ్రాశానని కూడా ప్రచురించాయి కాని ఈ వార్తలు యదార్థాలకు విరుద్ధంగా వున్నాయి జరిగిన విషయమిది

సలహా కమిటీ సమావేశంలో ఈ సమస్యను ప్రభుత్వం తీసుకొని వచ్చింది ఈపేపరు మిల్లుమీద యిప్పటికే ఖర్చుపెట్టిన రెండుకోట్ల రూపాయలుగాక మరో నాలుగైదు కోట్ల రూపాయలను ఖర్చుపెట్టవలసి వస్తుందని చెప్పారు అంటే మూడో ప్రణాళికా కాలానికి భారీ మధ్య తరగతి పరిశ్రమల అభివృద్ధికి కేటాయించబడిన మొత్తం మంతా ఇందుకే ఖర్చుపెట్టవలసి వుంటుందని చెప్పారు ఇతర రంగాలకు చెందవలసిన మొత్తాలను ఇర్రిగేషన్ విద్యుత్ శాఖలకు మరలించినప్పటికీ మద్రాసు మహారాష్ట్రలలో వున్నరేట్లకు పారిశ్రామికవేత్తలకు తగినంత విద్యుచ్ఛక్తి సరఫరా చేయలేకపోతున్నామనికూడా చెప్పారు

(మిగతా 2 వ

వలసలపై ప్రత్యేక కమిటీ కృషికి ఐరాస ఆమోదం

ఐరాస డిసెంబర్ 11

ఐరాస సర్వసభ్య సమావేశం గతరాత్రి వలస పరిపాలనకు సంబంధించి ప్రత్యేక కమిటీ తయారుచేసిన పద్ధతులు కార్యక్రమ విధానాలను ఆమోదిస్తూ వలస దేశాలన్నింటికి స్వాతంత్ర్యం సిద్ధింప జేయడంకోసం ఈకమిటీ తన కృషి కొనసాగించాలని తీర్మానించింది.

ఇరువైనలుగురు సభ్యులతో కూడిన ఈ ప్రత్యేక కమిటీలో బ్రిటన్ సభ్యురాలైనా ఈ కమిటీ చర్యలను కొన్నింటిని విమర్శిస్తూ తీర్మానంపై జరిగిన వోటింగులో పాల్గొనలేదు అమెరికా దక్షిణాఫ్రికా స్పెయిన్ ఫ్రాన్స్ బెల్జియమ్ పోర్చుగల్ దేశాలుకూడా వోటింగులో పాల్గొనలేదు

కాంగో (బ్రజ్‌విల్లీ) ఎల్ సాల్వెడార్ గౌతమాలా హైతి హాండురాస్ సౌదీఅరేబియా టోగోలు గైర్‌హాజరయ్యాయి

తీర్మానానికి అనుకూలంగా వోటు చేసిన 95 దేశాలలో జమైకా, ట్రినిడాడ్‌లు కూడా ఉన్నాయి



ధూమపాన ఆచారం

వనితలను గమనించండి !

జీవితంలో వున్నప్పుడు మీకు ముఖ్యావసరమైతేనే ధూమపానం చేయండి కాని వారికి అసహ్యకరంగా కోపము కలిగించకుండా చూచుకోండి మీరు ధూమపానము చేయుచుండగా వనితలు కలిసికొనుట తటస్థించేయెడల వారిని అభివందించే ముందు సిగరెట్ తీసివేయండి వారివద్దనుండి వెడలిన తరువాత మరల ధూమపానం చేయుట తగిన మర్యాద.

ధూమపానమునకు, [illegible] మంచి ఆహ్లాదకరమైనది

పనామా

ప్రత్యేక తయారీదారులు ?
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
[illegible]

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

విశాలాంధ్ర

లారీ ప్రమాదాలు

లారీ ప్రమాదాలలో ప్రయాణికులు మరణించారనే వార్తలు దాదాపు ప్రతిరోజూ రాష్ట్రంలో ఏదో ఒక మూల నుండి వినవస్తూనే ఉన్నాయి

అమ్మనబ్రోలు లెవెల్ క్రాసింగ్ వద్ద రైలుతో లారీ ఢీకొన్న ఫలితంగా 5 గురు ప్రయాణీకులు మరణించిన ఉదంతం జరిగి వారం రోజులుకూడా కాలేదు

ఒక-టాక్సీతో లారీ ఢీకొన్న ఫలితంగా రాజమండ్రిలో ఒక విద్యార్థి మరణించిన ఉదంతం నేడే వెల్లడైంది

విజయవాడలో ముఖ్యంగా, ఏలూరు, బందరు రోడ్లపైనదాదాపు ప్రతిరోజూ ఒక ప్రమాదం జరుగుతున్నదంటే అతిశయోక్తిలేదు

రోడ్డుమీద నడిచే వ్యక్తి, రిక్షాలో ప్రయాణించేసే పౌరుడు, క్షేమంగా తిరిగి ఇంటికి వచ్చేదాకా నమ్మకం లేని స్థితి ఏర్పడుతున్నది

ఇది చాలా తీవ్రమయిన విషయం

లారీ ప్రమాదాలపై గత సంవత్సరం శాసనసభలో చర్చకు రాగా, కొన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది

ఏ చర్యలు తీసుకున్నారో? వాటి ఫలితం ఏమిటో తెలియదు

లారీలు విపరీతమైన వేగంతో జనసమ్మర్దం హెచ్చుగా ఉండే రోడ్లవెంబడి పోవటం, ఈ ప్రమాదాలకు ప్రధాన కారణం

లారీల వేగంపై పరిమితి ఉన్నదన్న పేరేకాని ఆచరణలో అది కనపడదు పూర్తి తర్ఫీదు లైసెన్సు పొందిన డ్రైవర్లే నడపాలనే సూత్రమైతే ఉన్నా, అది ఆచరణలో ఉల్లంఘించబడుతూనేఉన్నది ప్రతి సందర్భంలోనూ 'లారీ డ్రైవర్లను అరెస్టుచేసి విచారణ' అంటూ ప్రభుత్వం ఏదో జరుపుతున్నదేకాని ఎక్కువ సందర్భాలలో ప్రమాదానికి కారణం మరేదో అనట్లు తేల్చి కేసులను ఉపసంహరించుకోవటమే మామూలైంది

రోడ్ల కూడలి ప్రాంతాలలో ట్రాఫిక్ నిబంధనలు అమలు జరపటానికి తగినంతమంది కానిస్టేబిల్స్ లేకపోవటం ఉన్నవారు లారీల వేగాన్ని అదుపులో పెట్టే బాధ్యత సక్రమంగా నిర్వహించక పోవటం ప్రమాదాలకు ఒక కారణంగావుంది

రాత్రివేళల్లో కానిస్టేబుల్సు ఎవరూ వుండని సందర్భాల్లో లారీల స్వేచ్ఛా విహారాన్ని అడ్డుకునేశక్తి లేనేలేదు

ఈ మొత్తం సమస్యను ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించాలి

డ్రైవర్లు పరిమితిని మించిన వేగంతో నడిపినట్లు రుజువైన సందర్భాల్లో కఠినశిక్షలు విధించటం, డ్రైవర్లందరికి లైసెన్సు ఉన్నదీ లేనిదీ తనిఖీచేయటం అవసరం

మరో జాగ్రత్తకూడా ప్రభుత్వం తీసుకోవాలి

మోయగల బరువుకంటె హెచ్చు సామానుతో ఒక పెద్ద రథంవలె నడిచే లారీలు నిత్యమూ ప్రయాణం చేస్తూనే ఉన్నాయి అంతటి బరువుగల లారీలను అవసరమైనప్పుడు ఆపటం ఎట్టి డ్రైవరుకైనా అసాధ్యమైన పని బ్రేకులు, మొదలైనవి సరియైన స్థితిలో లేకపోవటమూ జరుగుతున్నది

కనుక లారీలపై కెత్తే బరువుకు పరిమితి విధించి, ఆ పరిమితిని ఖచ్చితంగా అమలుజరపటం అవసరం

జనసమ్మర్దం హెచ్చుగా వున్న, ఏలూరు బందరు రోడ్లు మొదలైన రోడ్లపై లారీ ప్రయాణాలను పూర్తిగా నిషేధించి ప్రత్యామ్నాయ మార్గాన్ని నిర్ణయించే ప్రయత్నాలు చాలా కాలంగా జరుగుతున్నాయి కాని ఇంతవరకు ఆ ప్రత్యామ్నాయ మార్గం పూర్తికాలేదు ఒక చోట బ్రిడ్జిలేక మరొకచోట కంకరలేక, మరొకచోట రోడ్డు వేయటమే పూర్తిగాక, ఏవో కారణాలతో పని నిలిచిపోయింది

లారీలు కొన్నిరోడ్లలోనే నడవాలని మరికొన్ని రోడ్లపై నడవరాదని విజయవాడ పట్టణంలో కూడా నిషేధం ఐతే ఉంది కాని ఆ నియమాన్ని పాటించేలారీ గాని వాటిని అమలుజరిపే అధికారులుగానిలేరు

లారీ రవాణాకు సంబంధించిన నియమ నిబంధనలను అన్ని దశలలోను ఖచ్చితంగా అమలుజరపటం కొత్త నిబంధనలను ఏర్పరచటం జరిగితేగాని లారీ ప్రమాదాలనుండి ప్రజలకు ప్రాణరక్షణ కలగదు

లారీ యజమానుల ప్రాబల్యానికి లొంగి ప్రభుత్వమూ అధికారులు నియమాలను అమలు జరపడంలో తాత్సారం చేస్తున్నారని ప్రజలు భావిస్తున్నారంటే ఆశ్చర్యం లేదు

ఇకనైనా ఈ విషయమై ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము

పారిశ్రామిక అభివృద్ధిలో కొరత

హైద్రాబాద్ డిసెంబరు 11

మద్రాసు-మహారాష్ట్రలతో పోల్చుకుంటే ఆంధ్రరాష్ట్రంలో పరిశ్రమల పరిస్థితి వెనుకబడే వున్నదని పరిశ్రమలశాఖామంత్రి డాక్టర్ లక్ష్మీ నరసయ్య శాసన మండలిలో ప్రకటించారు

అయితే పరిస్థితి ఇంతకు పూర్వంకన్నా ఇపుడు మెరుగయిందట

చిన్నతరహా పరిశ్రమలకు ముడిపదార్థాల సరఫరా లోటు గురించి సభలో రెండు గంటలు చర్చ జరిగింది ఆ చర్చకు సమాధానంగా కొరత వున్నమాట నిజమేనని దీనికి కారణం కేంద్రం నుండి సరఫరా లేకపోవడమని మంత్రి అన్నారు

ప్రస్తుత వినిమయం ఆధారంగా ముడిపదార్థం సరఫరాను పెంచవలసిందిగాకేంద్రాన్ని కోరడమయినదని ఆయనఅన్నారు ముడి పదార్థాల పంపిణీలో లోపాలను ఆయన నిరాకరించారు

లైసెన్సుల దుర్వినియోగం

కొంతమందిపారిశ్రామిక వేత్తలు తమలైసెన్సులను దుర్వినియోగం చేస్తున్న విషయాన్ని మంత్రి అంగీకరించారు నంద్యాలకు చెందిన ఒకతను పండ్లపొడుం తయారీకి లైసెన్సు తీసుకొని స్టెయిన్‌లెస్ స్టీల్‌వస్తువుల ఉత్పత్తి ప్రారంభించాడు అందుకు ముడిపదార్థాలు కావాలని అంటున్నారని మంత్రి అన్నారు

చౌకగా కూలీలను తెచ్చిపెడతామని రాష్ట్రం వెలుపలి పారిశ్రామికవేత్త ఒకనికి పరిశ్రమశాఖ హామీఇచ్చిన విషయం ఆలోచిస్తామని ఆయన వాగ్దానం చేశారు

పారిశ్రామికఎస్టేటులకు కావలసిన విద్యుచ్ఛక్తి సరఫరా సబ్సిడీని గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నదట

చర్చను ప్రారంభిస్తూ శ్రీ డి వి. సుబ్బారావు రాయలసీమ ఆంధ్ర తెలంగాణాల అభివృద్ధి వ్యత్యాసాలను తొలగించాలనికోరారు

ప్రతిపక్ష నాయకుడు శ్రీ మగ్దుం మొహియుద్దీన్ మాట్లాడుతూ మద్రాసు మహారాష్ట్రలతో పోల్చి చూసుకుంటే మనరాష్ట్రం పారిశ్రామికంగా వెనకబడిపోతున్నదని విమర్శించారు ఇతర రాష్ట్రాలవారికి చౌకగా కార్మికులను ఏర్పాటుచేసిపెడతామని పరిశ్రమలశాఖ హామీ యిచ్చినట్లు ఆయన వెల్లడించారు

విశాఖపట్నంవద్ద మెరైన్ డీజిల్ కర్మాగారాన్ని నెలకొల్పేందుకు ప్రయత్నాలు తిరిగి ప్రారంభించవలసినదిగా శ్రీ యస్ సోమయాజులు కోరారు

ప్రాజెక్టు క్రింది భూములకు పట్టాలివ్వబోరటు!

హైద్రాబాద్ డిసెంబరు 11

ప్రాజెక్టుక్రింద ఉన్న భూములను అక్రమించుకొన్న వ్యవసాయదారులకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వదని రాష్ట్ర శాసనసభలో రెవిన్యూ మంత్రి శ్రీ యస్ రామచంద్రారెడ్డి అన్నారు

మామూలుగా ప్రాజెక్టులక్రింద భూములకు పట్టాలు ఇవ్వరాదన్న నిషేధంతోపాటు అత్యవసర పరిస్థితిలో భూమి లివ్వరాదనే మరొక నిషేధంకూడా ఉన్నదని ఆయన అన్నారు

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ రాజధానిలో ఉన్న చౌకదుకాణాలను 82నుండి41కి తగ్గించవలసినదిగాహైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను ప్రభుత్వం ఆదేశించినట్లు వ్యవసాయశాఖమంత్రి తెలియజేశారు ఆహారధాన్యాల పెరుగుదలవలన జంట నగరాలలో మరికొన్ని చౌక దుకాణాలను తెంచవలెనని ఇప్పుడు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఆయన చెప్పారు

శృంగవరపుకోట తాలూకా గోపాలపల్లి వద్ద గోస్తనీ నదిపై వంతెన నిర్మాణానికి రు 8 లక్షలు ఖర్చవుతాయి డబ్బు లభిస్తే దానిని నిర్మిస్తామన్నారు

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ మండే ఎర్రయ్య ప్రశ్నకు సమాధానంగా రేపల్లె పంచాయతీ సమితిలో 1961 పూర్వం తాలూకు రు 52 000 మేరకుపైబడి ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించవలసివున్నదని డబ్బు లేక వాటిని చెల్లించలేదని మంత్రి తెలియజేశారు

దానిపై సభలో అనేక అనుబంధ ప్రశ్నలు వచ్చాయి జీతాల చెల్లింపులో జాప్యం జరిగితే ఉపాధ్యాయులు చాల ఇబ్బంది పడిపోతారన్న విషయం ప్రభుత్వానికి తెలుసునని సాధారణంగా ఉపాధ్యాయుల జీతాలు బకాయీలు వుండవని మంత్రి అన్నారు

విద్యా సంవత్సరం మధ్యలో పరిపాలనా కారణాలతో తప్పితే బదిలీలు చేయరాదని ప్రభుత్వం ఆదేశించినట్లు శ్రీ స్వర్ణ వేమయ్య శ్రీ తెన్నేటి విశ్వనాథంగార్లకు మంత్రి సమాధాన మిచ్చారు సమితిలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న భార్యాభర్తలను బదిలీలుచేసి వేరు చేయడంలేదని ఆయన చెప్పారు

నేడు ప్రశ్నోత్తరాల సమయంలో ఈక్రింది విషయాలను మంత్రులు తమ సమాధానాలలో వెల్లడించారు

1963 ఫిజికల్ ఎడ్యుకేషను ఆర్గనైజర్లకై దరఖాస్తులు తీసుకున్నారు అభ్యర్థుల యింటర్వ్యూలు కూడా జరిగాయి ఈ ఉద్యోగాలను రద్దుచేయడంవలనఎవరికిఉద్యోగాలుయివ్వలేదు

1961-62 లో విద్యుచ్ఛక్తిశాఖలో మొత్తం 247 దొంగతనాలు జరిగాయి వీటిలో 44 పట్టుబడ్డాయి మరొక 115 కేసులనుగురించి ఇంకా విచారణ జరుగుతున్నది

తృతీయ ప్రణాళికలో గ్రామీణ విద్యుచ్ఛక్తికై కేటాయించిన రు 920 లక్షలలో చాలభాగం ప్రణాళిక మొదటి రెండుసంవత్సరాలలోనే వ్యయపరచబడింది దీనికై ఇంకా ఎక్కువ మొత్తాను కేటాయించడం సాధ్యం కాదు

ఆంధ్ర తెలంగాణా ప్రాంతపు జైళ్ళలో పనిచేస్తున్న వార్డర్ల హెడ్‌వార్డర్ల జీతాలలో వున్న వ్యత్యాసాలను గురించి ఒక ప్రత్యేక కమిటీ పరిశీలించింది ఆర్థికశాఖ కూడా పరిశీలించింది

విశాఖపట్నంలోను రాజేంద్రనగర్‌లోను పశువైద్య ఇన్‌స్పెక్టర్లకు కోర్సును1955-56లో ప్రారంభించారు. దానిని గత జూలై 31 వ తేదీన తాత్కాలికంగా మూసివేశారు మొత్తం 906మందికి శిక్షణ ఇచ్చారు వారిలో756మందికి ఉద్యోగాలు ఇచ్చారు

కెన్నడీ హంతకులతో అమెరికా నేర పరిశోధక శాఖ మిలాఖత్

నేరాన్నే మాఫీ చేయడానికి జరుగుతున్న తతంగం

మాస్కో డిసెంబరు 12

అమెరికా అధ్యక్షులు కెన్నెడీ హత్య వెనువెంటనే ఆ హత్యానేరం ఆరోపించబడిన ఆస్వాల్డు అనే వ్యక్తి నడివీధిలో పోలీసుల సమక్షంలోనే మరో వ్యక్తిచేత కాల్చివేయబడటం యీ దారుణ ఉదంతాన్నంతటినీ కప్పిపుచ్చడానికి వాస్తవంగా యీ నేరానికంతటికీ మూలమైన పచ్చి అభివృద్ధి నిరోధకశక్తులను కాపాడటానికి జరుగుతున్న దుష్టమైన కుట్రలూ - యివన్నీ ప్రపంచ దృష్టిలో అమెరికా ప్రతిష్ఠను బాగా దెబ్బతీశాయి

అమెరికన్ న్యాయ పరిపాలనలోని దొంకతిరుగుడు వ్యవహారాలనుగురించి నేరపరిశోధక యంత్రాంగంలోనిఅవకతవకలను గురించి వీరికి దక్షిణాది రాష్ట్రాలలోని పరమ కిరాతకమైన జాత్యహంకార పర వర్గాలు కల్పిస్తున్న అవరోధాలు చేస్తున్న బెదిరింపుల గురించి పత్రికలు అనేకంగా వ్రాస్తున్నవి

ఆస్వాల్డు మునుపెప్పుడో కమ్యూనిస్టు అనీ లేదా కమ్యూనిస్టు సానుభూతిపరుడని డల్లాస్ పోలీసులు అల్లిన కాకమ్మ కథలు శుద్ధ కల్పితమని అతనికి స్టెనోగా పనిచేసిన పాలీన్ బేట్స్ అనే ఆవిడ యిటీవల బట్టబయలు చేసింది ఆవిడ యీమధ్య 'ప్రెస్ అనే ఒక పత్రికకు యిచ్చిన యింటర్వ్యూలో ఆస్వాల్డు ఈ ఉదంతానికి ముందు సోవియట్ వ్యతిరేక గ్రంథం ఒకటి వ్రాస్తుండినట్లు చెప్పింది

ఆస్వాల్డు తన వ్రాతప్రతులను తెచ్చియిచ్చి యీమెతో టైప్ చేయించుకుంటూవుండేవాడు అత నీ గ్రంథంలో సోవియట్ యూనియన్‌ను దుయ్యబడుతూ కావలసినంత వ్రాశాడు అంతేకాదు తాను సోవియట్ యూనియన్‌లో అమెరికా గూఢచారి ఏజంటుగా పనిచేశానని ఆస్వాల్డు తనతో చెప్పినట్లుకూడా పాలీన్ ఈ యింటర్వ్యూలో పేర్కొన్నది.

అమెరికన్ గూఢచారి ఆస్వాల్డు

చివరసారి ఆస్వాల్డు తనవద్దకు వచ్చినప్పుడు చాలా కలతచెందినట్లు కన్పించాడనీ ప్రతిసారి అతను తన రచన వ్రాతప్రతులనూ కార్బన్లతోసహా తీసుకొని వెళ్లిపోతుండేవాడన్నది

ఆస్వాల్డ్ అనే యీ వ్యక్తి అమెరికన్ రహస్యశాఖకు సుపరిచితుడే నంటూ గతంలో వెలువడిన సమాచారం పాలీన్ కథనంతో ధృవపడుతోంది ఆస్వాల్డ్ గతంలో సోవియట్ వెళ్ళాడనే విషయమే తమకు తెలియదనే వారి వాదన వట్టి బుకాయింపు మాత్రమేనని బోధపడుతుంది

1959లో మాస్కోలో వుండగా అమెరికన్ పాత్రికేయు డొకాయన ఆస్వాల్డును 7 గంటలపాటు యింటర్వ్యూ చేశాడు ఆస్వాల్డుకు మార్క్సిజమ్ గురించిన పరిజ్ఞానం బొత్తిగా లేదనీ తాను యింటర్వ్యూచేసిన అంత సుదీర్ఘ కాలంలోనూ ఒక్కసారి గూడా అతను క్యూబా గురించి ప్రస్తావించనే లేదని యీ పాత్రికేయుడే యిటీవల క్రిస్టియన్ సైన్స్‌మానిటర్ అనే పత్రికలో వ్రాశాడు

ఆరోజుల్లోనే ఆస్వాల్డు సోవియట్ పౌరసత్వంకోసం దరఖాస్తు పెట్టుకున్నాడు గూడా ఇతని దరఖాస్తును మన్నించడానికి తగిన కారణాలేవీ కన్పించడం లేదనిచెప్పి సోవియట్ అధికారులు ఆ అభ్యర్థనను త్రోసివేశారు అతనికి మాస్కోలోని అమెరికన్ రాయబార కార్యాలయంతో సంబంధాలుండేవి మిన్స్కు నగరంలో వుండగా అక్కడే పెళ్ళాడాడు 1962 లో తన భార్యనూ బిడ్డనూ వెంటబెట్టుకొని అమెరికా వెళ్ళిపోయాడు అమెరికా రాయబార కార్యాలయం వారే అతని ప్రయాణ పత్రాలు ఏర్పాటంతా చేసిపెట్టారు

ఆస్వాల్డుపై ఆరోపించిన హత్యా నేరం రుజువు కాకపోగా అతను యిందుకు సంబంధించిన విలువైన కొంత సమాచారం యివ్వడానికి సిద్ధపడుతున్న తరుణంలోనే డల్లాస్ పోలీసుల మద్దతుతోనే అతను హత్య చేయబడ్డాడంటూ అమెరికన్ పత్రికలు బాహాటంగానే వేలెత్తి చూపుతున్నవి

గైమోలె వ్యాఖ్య

ఫ్రెంచి సోషలిస్టుపార్టీనాయకుడు గైమోలె తన విలేకరికియిచ్చిన ఒక యింటర్వ్యూను ప్రావ్దా పత్రిక యీ మధ్య ప్రచురించింది

మార్క్సిస్టు కమ్యూనిస్టు అంతకు మిన్నగా కాస్ట్రో అనుకూలుడూ అయిన ఒక హంతకుణ్ణి అమెరికను సంపాదించారు ఇది నమ్మశక్యంకానంతటి మంచి విషయం వీళ్ళకల్పనాశక్తి అమోఘం హిట్లర్ యిదే చేశాడు రీచ్‌స్టాగ్ దహనం గుర్తొస్తున్నది అని ఆయన అన్నారు

కెన్నడీ హత్య జరిగిన సంగతి సందర్భాల గురించి అనేక దేశాల పత్రికలు వ్రాసిన విషయాలను సోవియట్ పత్రికలు విస్తారంగా ప్రకటిస్తున్నవి కెన్నెడీపై కాల్పులు జరిపిన వ్యక్తి ఒక్కడు మాత్రమే అయివుండదని యీ పత్రికలన్నీ వూహిస్తున్నవి. కెన్నెడీ హత్య సందర్భంలో 5 సెకండ్ల వ్యవధిలో మూడు గుండ్లు దూసుకుపోయినట్లు ఆ సంఘటన సందర్భంలో తీసిన సినిమా చిత్రాలవల్ల వెల్లడౌతుంది కెన్నెడీపైన పేల్చిన రైఫిల్ ముందు జర్మన్ తయారీ అన్నారు ఇప్పుడేమో ఇటలీలో తయారైనదంటున్నారు

ఒలెంపిక్ తుపాకి క్రీడల్లో పాల్గొన్న నిపుణులుసైతం అంత స్వల్పవ్యవధిలో ఒకే తుపాకి నుండి మూడు గుళ్ల ప్రేల్చడం అసాధ్యమని చెబుతున్నారు

ఆస్వాల్డుపై హత్యానేరం ఆరోపించడంలో చాలా చురుకుగా వ్యవహరించిన డల్లాస్ పోలీసుశాఖ అతణ్ణి హత్యచేసిన జాక్‌రూబీపై అదేనేరం ఆరోపించడానికి చాలా తాత్సారం చేస్తున్నారు దీనికి వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినవారిని కాల్చివేస్తామని అజ్ఞాత బెదిరింపులు తరచు వినవస్తున్నవి

అమెరికా అధ్యక్షుడు స్వయంగా హత్యకు గురైన సందర్భంలో సైతం ఆదేశంలో ప్రజాస్వామ్యం న్యాయ వ్యవస్థ చట్టబద్ధ పరిపాలనా యెంత చక్కగా తమ విధులను నిర్వహిస్తున్నవో కండ్లారా చూస్తున్నసోవియట్ పౌరులకు జుగుప్స కలుగుతోంది

రాయిటర్ కథనం

ఈ దారుణ ఉదంతం గురించి అమెరికన్ తీవ్రవాదులు ఇంకా 'కమ్యూనిస్టు బూచి'ని సృష్టించకముందు తొలిదశలో రాయిటర్ వార్తాసంస్థ ఈ హత్యకు జాన్‌బర్చ్ సొసైటీ అనే జాత్యహంకార సంస్థదే బాధ్యత అని వాషింగ్టన్ వర్గాలు భావిస్తున్నా యంటూ వ్రాసింది

డెమాక్రటిక్‌పార్టీ విప్ బాగ్స్ అనే అతను బర్చ్ సొసైటీసభ్యులు సంతోషిస్తున్నారు వాళ్ళే యీ పనిచేశారు అన్నాడు

అధ్యక్షులు వీరమరణం పొందారు మూర్ఖులు మన జాతిలో ప్రకోపింపజేసిన విద్వేషానికి ఆయన బలైనారు అని అమెరికా ప్రధాన న్యాయమూర్తి ఎర్ల్ వారెన్ వ్యాఖ్యానించారు

సామ్రాజ్యవాద శిబిరంలోని కరుడుగట్టిన వర్గాల పథకమేమో యిప్పుడు లోకానికి వెల్లడౌతూవుంది

ప్రాక్పశ్చిమ సంబంధాలను మెరుగుపర్చడానికి అధ్యక్షులు కెన్నెడీ తలపెట్టిన ప్రయత్నాల్ని వీరు తారుమారు చేయాలని కోరుకుంటున్నారు అమెరికన్లు ఇది సహించరాదు అంటూ మితవాదులకు చెందిన యార్క్‌షైర్ పోస్టు పత్రిక వ్రాసింది

తన హత్యను కమ్యూనిస్టు వ్యతిరేక ఉన్మాదం రేపెట్టడానికి వినియోగించడాన్ని స్వర్గీయ అధ్యక్షుడు సమ్మతించి ఉండేవారు కాదని డైలీ మిర్రర్ అనే మరో పత్రిక సంపాదకీయ వ్యాఖ్య చేసింది

1865 లో బానిసలకు విముక్తి ప్రసాదించినందుకు అధ్యక్షులు అబ్రహాం లింకన్‌ను ఈ తీవ్రవాదులే హత్యచేశారు తిరిగి యించుమించుగా ఒక శతాబ్దం అనంతరం జరిగిన ఈ దారుణ హత్యోదంతంతో ఆదేశంలో నీగ్రోల విముక్తి ఉద్యమం పూర్తికాగలదని ప్రపంచ ప్రజానీకం ఆశాభావంతో ఎదురుచూస్తోంది

మాస్కో ఒప్పందం ఫలితంగా అంతర్జాతీయ రంగంలో ఏర్పడిన మంచి వాతావరణాన్ని అమెరికన్ మితవాద వర్గాలు తిరిగి కలుషితం చేయకుండా నిరోధించాలని ప్రపంచ ప్రజాభిప్రాయం ఆదుర్దా చెందుతోంది

లిండన్ జాన్సన్ భవిష్యత్తులో యేవిధంగా వ్యవహరించ నున్నారోనని యూరోపియన్ దేశాలు ఆందోళన చెందుతున్నవి కమ్యూనిస్టు వ్యతిరేక ఉన్మాదాన్ని పారద్రోలి కెన్నెడీ ప్రారంభించిన విధానాలను ఆయన ముందుకు గొనిపోవాలని యీ దేశాల ప్రజలు వాంఛిస్తున్నారు

అధ్యక్షునికి హంతకుల బహిరంగ సవాల్!

కెన్నడీ డల్లాస్ నగరానికి వచ్చిన నవంబర్ 22 వ తేదీనే ఆయన తన కార్యకలాపాలకు సంజాయిషీ చెప్పుకోవాలంటూ తీవ్రవాదులు ఒక బహిరంగ ప్రకటన చేశారు డబ్బు చెల్లించిన ఒక పత్రికా ప్రకటన రూపంలో యిది డల్లాస్ మార్నింగ్‌న్యూస్ అనే పత్రికలోవెలువడింది నిందితుణ్ణి కాల్చిచంపేయాలనేనిర్ణయానికివచ్చి నీవేమైనా చెప్పుకోదలచావా? అంటూ అడిగే సైనిక కోర్టుధోరణి యీ బహిరంగ ప్రకటనలో కన్పించింది ప్రపంచ శాంతికి అత్యంత ప్రమాదకరంగా తయారైన అమెరికన్ పచ్చి మితవాద శక్తుల కార్యక్రమ ప్రణాళిక యిది

ద్వ్యాప్త సంఘం అనే ఒక అజ్ఞాత సంస్థ తరపున యీ ప్రకటన వెలువడింది బెర్నార్డ్ వీస్‌మన్ అనే ఒక వ్యక్తిని పోలీసులు అనుమానంతో గుచ్చి గుచ్చి ప్రశ్నలు వేశారు అతనేమీ 'చెప్పనుపొమ్మ'ని భీష్మించాడు పోలీసులు అతణ్ణి విడిచిపెట్టారు ఆ మరుక్షణమే ఆ వ్యక్తి అదృశ్యమయ్యాడు

ఈ సంఘటన చూస్తే, అసలు హంతకుల్ని పట్టుకోవాలని అమెరికన్ అధికారులకు యే కోశానైనా కించిత్తయినా పూనిక వుందా అనే అనుమానం కలుగుతూ వుంది

అధ్యక్షుడు కెన్నడీ హంతకుల్ని పట్టుకొని బైటపెట్టి శిక్షిస్తారా లేదా అంటూ అమెరికా అధ్యక్ష భవనానికి వేలాది పౌరులు రోజూ లేఖలు వ్రాస్తున్నారు

కెన్నడీ హత్యకు నిజమైన బాధ్యులెవరో ప్రపంచాని కంతటికీ తెలుసు ఈ హత్యవెనుక కుట్ర అంటూ యేదీ లేదని ప్రపంచం నమ్మచేసేందుకు వుందని న్యూయార్క్‌టైమ్స్ గత వారం వ్రాసింది

ఈ ఉదంతంపై జరుగుతున్న విచారణ గురించి ప్రభుత్వ ప్రకటన లేవీ వెలువడటం లేదని టాస్ విలేకరి వ్రాశాడు

అమెరికన్ పత్రికలన్నీ పదే పదే ఈక్రింది ప్రశ్నలడుగుతున్నవి

ఆస్వాల్డు నోరు కట్టివేయడానికే రూబీ అతణ్ణి చంపాడా?

రూబీకి అధ్యక్షునిపట్ల అంతటి అపారమైన అభిమానమే వుందనుకుంటే ఆయనను ఆహ్వానించడానికి ఆరోజు (కెన్నెడీ హత్య జరిగిన రోజు) డల్లాస్ వీధుల్లో మూగిన జనసందోహం మధ్య అతనెక్కడా కనుపించక పోవడంలోని అంతరార్థం యేమిటి?

ఉద్యోగంలేక కుటుంబ పోషణకే కటకటపడుతూ నిరుద్యోగ భృతి పొందుతున్న ఆస్వాల్డు గదిని పోలీసులు సోదా చేయగా దొరికిన డబ్బు ఎక్కడిది?

ఆస్వాల్డు తల్లి అనుమానాలు

అధ్యక్షుని హత్య జరిగేటందుకు 17 గంటలు ముందు నేరపరిశోధక శాఖ యేజంటు ఒకతను తన కుమారుణ్ణి తన యింటివద్ద చూడవచ్చాడనీ అతనివెంట మరోవ్యక్తికూడా వున్నాడనీ ఆస్వాల్డు తల్లి యిటీవల బైటపెట్టింది

ఆ రెండవ వ్యక్తికూడా ఆ శాఖకుచెందినవాడే అయివుండాలని ఆమె అనుమానిస్తూంది ఆ వ్యక్తి తనకొక ఫోటోచూపి ఆ చిత్రంలోని మనిషిని గుర్తుపట్టగలవా అని ప్రశ్నించాడట

ఇటీవలపత్రికలలోవెలువడినఫోటోలనుబట్టి ఆనాడు తానుచూచిన ఛాయాచిత్రం తనకుమారుణ్ణి కాల్చిచంపిన రూబీ అనేవానిదేనని ఆమె నమ్మకంగా చెబుతూవుంది

ఈ వృద్ధురాలు చెప్పేదేదీ నిజం కాదనడానికి నేరపరిశోధనశాఖ సిద్ధంకావడంలేదు

ఆస్వాల్డును కడతేర్చిన పద్ధతిలోనే తనను గూడా తన సహచరులు తుదముట్టించుతారనే అనుమానం రూబీనిసైతం వెంటాడుతూవుందని అతణ్ణి నిర్బంధంలో వుంచిన జైలర్ అంటున్నట్లు న్యూయార్క్‌నుంచి ప్రావ్దా విలేకరి వ్రాశాడు రూబీకి విషప్రయోగం జరగవచ్చుని అనుమానిస్తున్నారు

పంచదార ధర కిలో రు 1 24

బందరు డిసెంబరు 11

నిజాం పంచదారమిల్లు నుండి తెప్పించి విజయవాడలో విక్రయించుచున్న పంచదార ధర రు 1 24 న పై ఉండాలని నిర్ణయించినట్లు కృష్ణాజిల్లా కలెక్టరు నేడు ప్రకటించారు

వరంగల్ జిల్లాలో భద్రతా రాహిత్యం

(1 వ పేజీ తరువాయి)

గొర్లను జనార్ధనరెడ్డి తోలుక పోయారు రాములు చెయ్యి విరగ గొట్టారు

5—3—63 వ తేదీకి ముందు ఎవరో దాసరి రాజయ్యను హత్య చేశారు

2 తిమ్మంపేటగ్రామం (మహబూబాబాద్ తాలూకా) పై కాలంలోనే మర్రిపలి రాజమల్లు అనే కమ్యూనిస్టు కార్యకర్త ఇంటిపై రామలచ్చులు వగైరాలు మూడుసార్లు దాడిచేశారు ఒకసారి తల్లి తల పగిలింది రెండవసారి భార్యను దెబ్బలు కొట్టారు మూడవసారి రాజమల్లును చంపాలని గాలించారు తప్పుకున్నాడు ఇప్పుడు ఆ గ్రామంలో లేకుండా వలస పోయాడు అతని 30 గుంటల పెరడును రామలచ్చులు ఆక్రమించుకున్నారు అతని ఇంటి వాసాలు పీక్కువెళ్ళారు

3 చెట్లముప్పారం గ్రామం (మహబూబాబాద్ తాలూకా). 27-10-63 వ తేదీన రావుల నర్సింహారెడ్డి స్థానిక కాంగ్రెసు నాయకుని నాయకత్వాన సర్పంచ్ శ్రీనివాసరావుపై దాడిచేసి తలపగులకొట్టారు రాయిం లచ్చయ్య చేతులు విరగ గొట్టారు

4 కల్వల గ్రామం (మహబూబాబాద్ తాలూకా) 23-5-63 వ తేదీ పూజారి వీరయ్యను దెబ్బలు కొట్టాలని కల్వలగ్రామ సర్పంచ్ (బ్లాకు కాంగ్రెసు నాయకుడు) ప్లాన్ వేస్తుండగా యీ విషయం వీరయ్య తెలుసుకొని కేసముద్రం యస్ ఐ కి తెల్పగా సహాయం కొరకు ఒక కానిస్టేబుల్‌ను ఇచ్చాడు కానిస్టేబుల్‌ను తీసుకొని గ్రామం వెళ్ళగానే పూజారి వీరయ్యను గంట సత్తిరెడ్డి మనుషులు పోలీసుల ముందరనే దెబ్బలుకొట్టారు తదుపరి ఇదే కానిస్టేబుల్ కోర్టులో దెబ్బలు కొట్టగా చూడలేదని యస్ ఐ భయపెట్టి కోర్టులో సాక్ష్యమిప్పించాడు

పై నాలుగు గ్రామాలలో జరిగిన విషయాలను గురించి ఎప్పటికప్పుడు శ్రీ రామచంద్రారెడ్డి యస్ ఐ కేసముద్రముకు రిపోర్టు ఇచ్చారు కాని స్థానిక కాంగ్రెస్ నాయకత్వం బ్లాకు కాంగ్రెస్ నాయకుడైన సత్తిరెడ్డి మాట విని యస్ ఐ కేసులు పెట్టకనే పోయేది ఒకవేళ పెట్టినా సాక్షులను నిజముచెప్పితే కొడతానని బలవంతాన బెదిరించి దిగజార్చి దెబ్బలు కొట్టిన వారికే యస్ ఐ సహాయపడుతున్నాడు

5 కంచాయపాలెం (మహబూబాబాద్ తాలూకా) సోల వీరాస్వామి కమ్యూనిస్టు కార్యకర్తను చంపుతామని గ్రామంలో చందాలు వసూలుచేయటం జరుగుచున్నది ప్రాణభయం వున్నదని నెల్లికుదురు పోలీసు స్టేషన్‌కు దరఖాస్తు పెట్టాడు జనా 27-10-63 తేదీన కిష్టస్వామి (స్థానిక కాంగ్రెసు నాయకుడు) వేదాచారి (సంతులు) వగైరా దాడిచేసి కత్తితో పొడిచారు ప్రమాదం తప్పింది కాని ఇప్పటికే చంపే ప్రమాదం వున్నది

6 తిర్మలాపురం (మహబూబాబాద్ తాలూకా) కల్లెపు వీరయ్య అనే రైతు ఖమ్మంపోయి బండిమీదవస్తుండగా దారికాచి నర్సింహారెడ్డి భూస్వామి కొడుకు సురేంద్రరెడ్డి మరియు ప్రభాకరరెడ్డి వగైరా దాడిచేసి చేతులు విరగకొట్టారు

రెండునెలలక్రితం నరసింహారెడ్డి 50 మంది అనుయాయులతో తిర్మలాపురం చుట్టేసి దాడిచేశారు రాళ్లు విసిరారు తదుపరి ఆళ్ల సీతయ్య ఇంట్లోకి తుపాకిపట్టుకొని అతనిని చంపాలని ఇంట్లో జొరబడ్డారు కాని అతడు తప్పుకున్నాడు కాని వాళ్ల రాళ్లదెబ్బవలన ఒక హరిజనపల్లె దెబ్బతిన్నది

పై విషయాల గురించి పోలీసులకు తెల్పితే కేసులు పెట్టలేదు కాని ఇంకొక అబద్ధపు కేసులో నరసింహారెడ్డిది రు. 15 వేలు ఆస్తి లూటీ అయినదని కల్లెపు గురవయ్య, చంద్రయ్య కత్తి నారాయణ వగైరా రైతులపై కేసు పెట్టి అరెస్టుచేసి బేడీలువేసి అవమానపరిచారు వరంగల్ తాలూకాకు తీసుకువెళ్ళి హింసించారు

7 గొల్లగూడెం (మహబూబాబాద్ తాలూకా) 1963 మార్చి నెలలో 500 గడ్డివాములను మొత్తం రైతాంగానివి సున్న వెంకయ్య చల్లగుండ్ల నారాయణ నాయకత్వాన తగులబెట్టించారు పడవ పసులగొట్టారని ఒక అబద్ధపు కేసు సృష్టించి ఏలూరి వీరయ్య వగైరాలను అరెస్టు చేశారు బెయిలుపై విడుదలయి ఇంటికి రాగానే సున్న వెంకయ్య ఇల్లు కూలగొట్టాడని ఇంకొక అబద్ధపు కేసు సృష్టించి అరెస్టుచేసి ఏలూరు వీరయ్య అను ధనిక రైతును చిత్రహింసలు పెట్టారు

8 అమ్మపాలెం బంజర (మహబూబాబాద్ తాలూకా) యీ గ్రామంలో ఒక చిన్న దొంగతనం జరిగితే దానిని సాకుగా తీసుకొని నవంబరు నెలలో రాంరెడ్డి అనే ఒక ధనిక రైతును మరియు సున్న పుల్లయ్య కమ్యూనిస్టు కార్యకర్తను ఇంకా 20 మందిని అరెస్టుచేయాలనే ఉద్దేశ్యంతో పెద్ద దొంగతనం జరిగిందని అబద్ధపు కేసు పెట్టారు.

9 రాజోలు (మహబూబాబాద్ తాలూకా)లో 17-10-63 తేదీ రాత్రి రామనాథం అనే ఒక వ్యాపారి మానుకోటనుంచి సామాను తెస్తుండగా అమీరా తాండనుంచి 5 గురు దుండగులు వచ్చి బండిని లూటీ చేశారు రామనాథాన్ని దెబ్బలు కొట్టారు అదేగ్రామంలో 18-10-63 పాపారావు అనే రాజోలు హెడ్‌మాస్టరు కళ్ళంలో వుండగా అర్ధరాత్రి 50 మంది దుండగులు ధాన్యాన్ని లూటీ చేయాలనే వుద్దేశ్యంతో దాడిచేశారు రాళ్ల విసిరారు పాపారావు తల పగిలింది జీతగాండ్లు కేకలువేస్తే ప్రతిఘటించిన ఫలితంగా ఇతర ప్రజలు వచ్చేసరికి పారిపోయారు

పై రెండు ఘటనలుకూడా స్థానిక కాంగ్రెస్ వారి సైగలతో నడిచినవని బలమైన ఆధారాలున్నవి

గొల్లగూడెం అమ్మపాలెం బంజరు రాజోలులో జరుగుతున్న ఘటనలు గురించి ఎప్పటి కప్పుడు బలపాల పోలీసు ఎస్ ఐ కేశవన్‌కు రిపోర్టు యివ్వగా పట్టించుకోవడంలేదు డోర్నకల్ బ్లాకు కాంగ్రెసు నాయకులైన శేషయ్య గండి సత్యనారాయణగారలు చెప్పినట్లు కేశవన్ నడపటం వలన అరాజకం పెరుగుతున్నది వారికి వ్యతిరేకముగా వున్నవారిపై కక్షలు సాధించుకుంటున్నారు వీరికి ఎస్ ఐ కేశవన్ వుపయోగపడుతున్నాడు

10 యల్లంపేటలో ఒక భూమి కొట్లాట సందర్భంలో ఒక పోలీసు క్యాంపు పెట్టారు తీవ్రమైన ప్రమాద పరిస్థితులున్నవి పోలీసులుండగానే తగాదా భూమిలోనివరికోత కోశారు క్యాంపు ఎందుకు ఎత్తివేశారో అర్థంకావటం లేదు క్యాంపు ఆ గ్రామం పొలిమేర అయినా చంపిందో లేదో కొట్లాట జరిగింది ఇద్దరు చనిపోయారు 10 మంది గాయపడ్డారు

గొల్లగూడెంలోవున్న క్యాంపు జమేదారు ఒక సైడు తీసుకొని పనిచేస్తున్నాడు చాకలి మంగలి వగైరాలతో వెట్టిపని చేయించుకుంటున్నాడు కొంతమందిని తీవ్రంగా నిర్బంధించి పనిచేయించుకుంటున్నాడు

11 పర్కాలతాలూకాలో చాలాకాలంనుంచి ఒక దొంగల గుంపు వుండి దొంగతనాలు హత్యలు చేస్తున్న విషయం పోలీసులకు బాగా తెలుసు ఇదే గుంపు ఈమధ్యన చెన్నాపురం కమ్యూనిస్టు కార్యకర్త రామయ్య ఇతర గ్రామానికిపోయి బండిపై వస్తుండగా దారికాచి 20 మంది దాడిచేశారు, కాళ్ళుచేతులు విరగగొట్టారు ఇక్కడికార్యకర్తలకు ప్రజలకు ప్రాణ రక్షణలేదు ఎన్నో కేసులుపెట్టినా అవి రుజువు కాకుండా సాక్షులను బెదిరించడం పోలీసులు కొంత చెడగొట్టడం జరుగుతున్నది

12 నెక్కొండ యస్ ఐ బారిదామోదరరెడ్డి గ్యాంగుతో కలిసి నిందితుల అరెస్టు పేరుతో [illegible] గ్రామంపై దాడిచేసి ఒక గవర్నమెంటు ఉద్యోగిని అన్యాయంగా మీసాలు గొరిగించి అవమాన పరచారు

13 మొరిపిరాలగ్రామంలోసీతయ్యఅనేపెద్ద షావుకారుఅన్యాయంగా ఒకరైతుభూమిని ఆక్రమించుకుంటే అక్కడి కమ్యూనిస్టు కార్యకర్త గింజల నరసింహారెడ్డి రైతు తరపున నిలబడ్డాడు ఈభూమినుంచి రైతునుబేదఖలు చేయాలని వర్ధన్నపేట యస్ ఐ ని షావుకారుతీసుక వచ్చాడు ధైర్యంగా న్యాయంపై నిలబడి భూమిని రైతును నిలబెట్టినందుకు అక్కడి యస్ ఐ ప్రోత్సాహంతో షావుకారు సీతయ్య కుట్రచేసి నరసింహారెడ్డిని పట్టపగలు 20రోజుల క్రితం హత్య చేయించాడు

కావున క్రింది చర్యలు తీసుకోవాలని మీతో విజ్ఞాపన చేస్తున్నాం

1 శ్రీ రామచంద్రారెడ్డి యస్ ఐ (పోలీసు స్టేషన్ కేసముద్రం మహబూబాబాద్ తాలూకా)ను అప్పటిమండిట్రాన్స్‌ఫర్‌చేయాలి

2 కేశవన్ యస్ ఐ బలపాల్‌ను ట్రాన్స్‌ఫర్ చేయాలి

3 యీ మధ్యకాలంలో జరిగిన ఘటనలన్నింటిని విచారించి కేసులు పెట్టి న్యాయం కలిగించాలి

అవినీతి నిర్మూలన చర్యలకు రాష్ట్రమంత్రుల సమావేశం

జరుపదలచినట్లు రాజ్యసభలో హోమ్ శాఖామంత్రి శ్రీ నందా వివరణ

న్యూఢిల్లీ డిసెంబరు 12

కేంద్ర రాష్ట్రస్థాయిలలో అవినీతి లంచగొండితనాల నిర్మూలనకు ఒకే విధానాన్ని అవలంబించేటందుకై రాష్ట్రాల హోమ్ శాఖ మంత్రుల సమావేశాన్ని జరుప నుద్దేశ్యించు తున్నట్లు కేంద్ర హోమ్ శాఖామంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా రాజ్యసభలో నేడు తెలియజేశారు

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ నందా సమాధానం యిస్తూ కేంద్ర ఉద్యోగుల అవినీతి నిరోధక కమిషన్ నియామకంతోపాటు మంత్రులతో సహా ప్రజాజీవితంలో ఉండే వ్యక్తులపై వచ్చే అవినీతి ఆరోపణలగురించి విచారణ జరపడానికి ఎటువంటి యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలో అని ప్రభుత్వం ఆలోచిస్తూందని అన్నారు

శ్రీ శ్రీరామరెడ్డి ఒక ప్రశ్నవేస్తూ ప్రజల యిబ్బందులు తీర్చడానికి అవినీతి నిర్మూలించడానికి అంబడ్స్‌మన్ వంటి సంస్థను నెలకొల్పే విషయం ప్రభుత్వం ఆలోచిస్తుందా? అని అడిగారు ఈ ప్రశ్నకు హోమ్‌శాఖ సహాయ మంత్రి శ్రీ హజార్‌నవీస్ సమాధానంయిస్తూ దీని విషయం ప్రభుత్వం ఆలోచిస్తూందనీ ఇంత వరకు ఒక నిర్ణయానికి రాలేదని అన్నారు

శ్రీ వాజపేయి అనుబంధ ప్రశ్న వేస్తూ అంబడ్స్‌మన్ కు ఈ అవినీతి నిరోధక సంఘానికి తేడా ఏమిటి? అని అడిగారు

శ్రీ నందా: వివరాలు ఇప్పుడుచెప్పదలచు కోలేదు కొద్దిరోజులలో అన్ని వివరాలు తెలియజేస్తాను

కీన్యా ఆవతరణ

(1 వ పేజీ తరువాయి)

ఎరుపు నలుపు తెలుపు రంగులు కలిగిన కీన్యా జాతీయ పతాకాన్ని ఉహురూ' నినాదాల మధ్య ఎగురవేశారు

ఈ వేళ రాత్రి జరిగిన స్వాతంత్ర్య ఉత్సవం చిహ్నప్రాయం మాత్రమే రేపు ఉదయము బ్రిటిష్‌రాజీ తరపున ఎడింబరో ప్రభువు రాజ్యాంగరీత్యా కీన్యా సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని ప్రధాని జోమో కెన్యాట్టాకు దఖలుపరుస్తారు

బ్రిటిషు కామన్‌వెల్తులో ఆఫ్రికాలో స్వతంత్రం పొందిన ఏడవ దేశం కీన్యా

ఆఫ్రికాలో 34 వ స్వతంత్రరాజ్యం కీన్యా

కీన్యా స్వతంత్ర పతాకం ఎగురవేయబడిన తరువాత బాణాసంచా కాల్చారు రెండుగంటలపాటు కొండజాతులవారు తమ నాట్యంతో సభికులను ఆనందపరిచారు

నైరోబిలోని ఆసియాకు చెందిన 15 మంది భారతీయ జానపదనృత్యాలతో పాటలుపాడారు

అంతకు ముందు రోజు ఉదయం కీన్యా ప్రధాని కెన్యాట్టాతో ఎడింబరో ప్రభువు సంప్రదింపులు జరిపారు

ఆ తరువాత మధ్యాహ్నం జరిగిన విందుకు వివిధ దేశాలనుండి వచ్చిన అతిథులు దాదాపు ఒక వెయ్యిమంది హాజరయ్యారు

ఇది యిలా వుండగా కీన్యాలోని భారతీయులంతా తామూ నూతన రాజ్యానికి విధేయులమై వుంటామని ప్రధానమంత్రికి తెలియజేశారు

భారత ప్రతినిధిగా వచ్చిన శ్రీమతి ఇందిరా గాంధీ ఇక్కడ స్వాతంత్ర్య ఉత్సవాల సందర్భంలో ఏర్పాటుచేయబడిన భారతీయుల వస్తువు ప్రదర్శనశాలకు ప్రారంభోత్సవం జరిపారు ఆమె జాంజిబార్ స్వాతంత్ర్య ఉత్సవాలకు హాజరై యిక్కడికి వచ్చారు

రాజమండ్రి పేపరు మిల్లు

(1 వ పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం మన పరిశ్రమల కేటాయింపులను పెంచడానికి యిష్టపడటం లేదు మన రాష్ట్రంలోవున్న ప్రభుత్వం నిర్వహించుతున్న పరిశ్రమల అభివృద్ధికి జీవితభీమా కార్పొరేషన్‌గాని, ఫైనాన్షియల్ కార్పొరేషన్‌గాని ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్‌గాని అప్పులు పెట్టడానికి కేంద్రప్రభుత్వం అంగీకరించడం లేదు ఈ పరిస్థితులన్నింటిదృష్ట్యా రాజమండ్రి పేపరుమిల్లు ప్రయివేటుకంపెనీకి సహేతుకమైన ధరకు అమ్మివేసి, ఆ విధంగా ఆదా అయ్యే అయిదారుకోట్ల రూపాయలను పారిశ్రామిక ప్రయోజనాల కోసం విద్యుచ్ఛక్తి పరిశ్రమను అభివృద్ధి చేయడానికి భారీ మధ్యతరగతి పరిశ్రమలను నెలకొల్పడానికి ముందుకొచ్చే పారిశ్రామిక వేత్తలకు సహాయపడటానికి వినియోగించవచ్చు మంచిదికాదా అన్న సమస్యను ప్రభుత్వం తెచ్చింది

ఇటువంటి విధానంవలన ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల అభివృద్ధిపేరుతో ప్రభుత్వరంగంలో పరిశ్రమల అభివృద్ధిని విడిచిపెట్టివేయడం, ఇప్పుడు ప్రభుత్వ అజమాయిషీక్రింద వున్న వాటిని ప్రయివేటురంగానికి ఇవ్వడం జరుగుతుందని నేను కమిటీలో చెప్పాను దా వలన ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి ప్రయివేటు రంగం ద్వారానేకాని ప్రభుత్వరంగంద్వారా కాదనే దానికి దారితీస్తుందన్నాను

ఈ విధానం భారత ప్రభుత్వ విధానానికి అనుగుణంగానే వున్నదని ప్రభుత్వం వాదించవచ్చు కాని నేనుగాని మా పార్టీగాని అటువంటి నిర్ణయాలలో భాగస్వాములం కాబోము ఇప్పుడున్న ప్రభుత్వ పరిశ్రమలను ప్రైవేటు రంగానికి వప్పగించడాన్ని వ్యతిరేకించడమేగాక ప్రయివేటు రంగంలోని పరిశ్రమలను ఇంకా ఎక్కువగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వాధీనపరచుకోవాలని మా పార్టీ కోరుతున్నది

చర్చలు జరుగుతున్నప్పుడు మా పార్టీ విధానాన్ని చాలసార్లు స్పష్టపరిచాను ఆ సందర్భంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలో వుంచాలా ప్రయివేటు రంగానికి ఇవ్వాలా అనే విషయాన్ని నిర్ణయించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందంటూ ఆంధ్ర పేపరుమిల్లు ఇంత డబ్బుకు కొంటామని వివిధ కంపెనీల వ్యక్తులనుండి వచ్చిన దరఖాస్తులపై మా అభిప్రాయాలను తెలియచేయమని కోరారు

కొత్త మిల్లునుకొనేవారికి ఇప్పుడున్న పాత మిల్లులను అమ్మవలెనా అయితే ఎంత ధరకు అన్న సమస్య ఇక్కడ తలెత్తింది 20 లక్షల నుండి 50 లక్షలమధ్య ఏదో ఒక మొత్తానికి వీటిని అమ్మవచ్చుననే ప్రతిపాదనవచ్చింది ఈ సందర్భంగా నేను ఆర్థికమంత్రికి ఒక లేఖ వ్రాశాను పాత మిల్లును రు 50 లక్షల తక్కువధరకు అమ్మే ప్రతిపాదన ప్రభుత్వానికి నష్టదాయకంగా వుంటుందనీ అనేక విధాలుగా పరిశీలించి చూసినట్లయితే ఇప్పుడే లాభాలు సంపాదించుతున్న ఈ మిల్లు లాభాలు పెంచుకోగలదని ఆ లేఖలో తెలియచేశాను

ఆ లేఖలోకూడా ఇప్పుడు ప్రభుత్వం నడుపుతున్న సంస్థలకు ప్రయివేటురంగానికి వప్పగించడాన్ని మేముఒక సూత్రంగా ఆమోదించం అని మరొకసారిస్పష్టపరిచాను అటువంటినిర్ణయానికి బాధ్యత పూర్తిగా ప్రభుత్వానిదేనని తెలిపాను

ఈ వైఖరికి అనుగుణంగానే నేను శాసనసభలో మాట్లాడాను గవర్నరు ప్రసంగానికి అభినందన తీర్మానానికి ఒక సవరణను కూడా ప్రవేశపెట్టాము ఈ నా ప్రకటన ప్రజలు వాస్తవాన్ని తెలుసుకొనడానికి తోడ్పడగలదని భావిస్తున్నాను

కర్నూలు జిల్లాలో

(1వ పేజీ తరువాయి)

కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ ఎస్ మోహనరావు గారు వరంగల్లు జిల్లాలో కూడా అదే పరిస్థితి ఉందనీ ప్రాణానికి ఆస్తికి భద్రత లేదని చెప్పగా ముఠా తగాదాలలోనూ ఖూనీలు చేసుకోవటంలోనూ వరంగల్లు జిల్లా ప్రముఖస్థానానికి వస్తున్నట్లున్నదనీ ముఖ్యమంత్రిఅన్నారు రాజకీయ వివక్షత లేకుండా కేసులనుదర్యాప్తు చేయమని పోలీసు అధికారులకు హెచ్చరిక చేశామనీ అంతకంటే వాటిని ఆపటానికి చేయగలిగింది ఏమీ లేదనీ చెప్పారు

జపాన్‌లోని అమెరికా సైన్యాల ఉపసంహారణ

టోక్యో డిసెంబరు

జపానులో వున్న అమెరికన్ సైనిక బలగాలలో కొంతభాగాన్ని ఉపసంహరించేటందుకు ఆ రెండుదేశాల మధ్య ఇప్పుడు ఒక ఒప్పందం కుదిరింది

ఈ విషయం అధికార రీత్యా త్వరలో ప్రకటన జరుగుతుంది

ఈ ఉపసంహరణ కార్యక్రమం వచ్చే సంవత్సరం మధ్యలో పూర్తి అవుతుందని భావిస్తున్నారు

రేడియో

శనివారం, డిసెంబరు 14
శక 1885 మార్గశిర 23

విజయవాడ

357 1 మీ (840 కిలో సై)

ఉదయం: 6–30 శుభోదయం: 6–35 ప్రసార విశేషాలు: 6–40 ఆం వా 6–45 భక్తిరంజని: శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం 6–55 సూక్తిముక్తావళి 7–00 తె వా 7–15 సంగీత శిక్షణ 7–30 వాద్యబృందం: 8–00 ఆం వా: 8–30 వి వి శిశుకదుర్గ 9–00 సమాప్తి

మధ్యాహ్నం: 12 30 హై రిలే: 1–00 హై రిలే: 1–30 భారతదేశం – చైనాభూతం 1–40 హిం వా 1–50 తె వా: 2–00 బొమ్మరిల్లు 3–00 సమాప్తి

సాయంత్రం: 6–00 స్థానిక ప్రకటనలు 6–05 గ్రాం వా 6–15 నేటి విశేషం: 6–20 గ్రామస్థులకు 7–00 తె వా. 7–15 గ్రామస్థులకు: 7 30 పవే ఇ-మిరాత్ ప్రాముఖ్యత (ప్రసంగం) 7–40 గానసుధ: 7–45 ఆంగ్ల ప్రసంగం 7–55 విరామసంగీతం 8–00 కల్పలత–శ్రోతలు కోరిన పాటలు 8–30 ఢి రిలే 8 40 లలితసంగీతం 8–55 ప్రస్తుతాంశం, 9 00 ఆం వా 9–15 ఇండియా అండ్ ది డ్రాగన్: 9–25 పల్లెపాట 9–30 ఢి రిలే 11–00 ఆం వా: 11–05 సమాప్తి – జనగణమన.

హైద్రాబాద్ - బి

405 4 మీ (740 కిలో సై)

ఉదయం: 6–30 సుప్రభాతం కార్యక్రమ వివరణ: 6–40 ఆం వా: 6–45 వి రిలే 6 55 సూక్తిముక్తావళి 7–00 తె వా 7–15 వి రిలే 7–30 బృందగానం: 7–45 దేశభక్తి పాటలు (హిందీ) 8 00 ఆం వా: 8–15 వి రిలే: 8–30 వి రిలే: 9–00 సమాప్తి

మధ్యాహ్నం: 12–30 కార్మికులకు 1–00 రేడియో కళాశాల: 1–30 లలిత సంగీతం 1–40 [illegible] 1–50 తె వా: 2 00 హై బి వలె: 2–10 ఉ వా: 2–20 హై బి వలె 2–30 సమాప్తి.

3–30 బాలానందం 4–00 సమాప్తి

సాయంత్రం: 6 00 స్థానిక ప్రకటనలు 6 05 గ్రాం వా 6 15 ప్రస్తుతాంశం: 6–20 నవరస (ఉర్దూ): 7 00 తె వా: 7 15 పంజాబ్ 7 25 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7–30 హై బి వలె: 7 40 చిత్ర[illegible] 8–00 ప్రసంగం (ఉర్దూ): 8–10 హై బి వలె: 8–30 ఢి రిలే: 8–40 విరామసంగీతం: 8–45 పరిచయపత్రం: 8–55 [illegible] 9 00 ఆం వా: 9 15 ఉ వా [illegible] రిలే 11–00 ఆం వా: 11 05 సమాప్తి జనగణమన

హైదరాబాద్ - బి

కడప

352 1 మీ (1190 కిలో సై)

విశాఖపట్నం

322 6 మీ (930 కిలో సై)
సాయంత్రం 6–00 గంటల నుండి
రాత్రి 9–30 గంటల వరకు
(హైదరాబాద్ మాత్రమే)

89 42 మీ (3355 కిలో సై)

ఉదయం: 6 30 హై. ఎ. వలె: 7.45 సమాప్తి

60 12 మీ (4990 కిలో సై)

8–00 హై ఎ వలె 9–00 సమాప్తి.

42 02 మీ (7140 కిలో సై)

మధ్యాహ్నం: 12–30 హై ఎ వలె [illegible]00 కదంబం 2–30 సమాప్తి

3–30 హై ఎ వలె 4–00 సమాప్తి

60 12 మీ (4990 కిలో సై)

సాయంత్రం: 6 00 హై ఎ వలె 6 20 [illegible]స్థులకు 7–00 తె వా 7–15 గ్రామస్థు[illegible] 7–30 వి రిలే: 7–40 హై ఎ వలె [illegible] లయవిన్యాసం: 8–30 హై. ఎ వలె [illegible] ఇండియా అండ్ ది డ్రాగన్: 9–30 [illegible] ఎ వలె 11 05 సమాప్తి జనగణమన

మద్రాస్ - బి

211 3 మీ (1420 కిలో సై)
60 98 మీ (4920 కిలో సై)

ఉదయం: 6–40 ఆం వా 6 45 మంగళ[illegible] 7 00 తె వా 7–15 సుప్రభాతం [illegible]స్కృత కార్యక్రమం) 7–30 మ ఎ [illegible] 8–00 ఆం వా 8 15 సమాప్తి

211 3 మీ (1420 కిలో సై)
41 90 మీ (7160 కిలో సై)

మధ్యాహ్నం: 1–00 మ ఎ వలె: 1–30 [illegible] వా: 1 40 గీతమంజరి: 1.50 తె వా సమాప్తి

[illegible]30 పిల్లలకు (తమిళం): 4–20 పిల్లలకు [illegible] 5–00 సమాప్తి

211 3 మీ (1420 కిలో సై)
60 98 మీ (4920 కిలో సై)

[illegible]త్రం 5–30 పాశ్చాత్యసంగీతం 6–00 [illegible]: 6–05 ప్రాంతీయ [illegible] 6–20 [illegible]ణ సూచన స్థానికప్రకటనలు, వాణిజ్య (ఆంగ్లం) 6–30 కార్యక్రమ వివరణ [illegible] 6 35 క్లారినెట్ 7–00 తె వా సంగీతమాల 7–30 వాచిక (తమిళం) నాటకప్రాతల్ గో: 8–30 మదురై టి[illegible]న్: 8–55 ప్రస్తుతాంశం: 9–00 ఆం [illegible] 15 ఇండియా అండ్ ది డ్రాగన్ 9–30 [illegible]సంగీతం: 9 40 విరామసంగీతం పాశ్చాత్య సంగీతం: 11–00 ఆం వా: సమాప్తి – జనగణమన.

ఎరువుల ఉత్పత్తిలో ప్రైవేటురంగ వైఫల్యం

లైసెన్సు పొందినా ఇంతవరకు ఒక్క ఫ్యాక్టరీ కూడా నిర్మాణం కాని స్థితి

న్యూఢిల్లీ డిసెంబరు 11

తృతీయ ప్రణాళికాంతానికి రసాయనిక ఎరువుల ఉత్పత్తి విషయంలో ప్రయివేటురంగం సాధించగలిగినది అత్యల్పంగా వుండగలదని, పెట్రోలియం, రసాయనిక శాఖల కేంద్రమంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ ఈ రోజు లోక్ సభలో వ్యాఖ్యానించారు

ప్రయివేటు రంగంలో ఎరువుల ఉత్పత్తి లైసెన్సులు పొందిన ఒక్క ఫ్యాక్టరీకూడా యింతవరకు యేర్పాటు కాలేదని ఆయన అన్నారు

ప్రభుత్వ రంగంలోని సింద్రీ ఫ్యాక్టరీ పని విధానం అభివృద్ధి చెందిందనీ త్వరలోనే ఆ ఫ్యాక్టరీ తనపూర్తి ఉత్పత్తి ప్రమాణాన్ని అందుకోగలదని ఆయన అన్నారు ఈ ఫ్యాక్టరీ పూర్తి ఉత్పత్తి ప్రమాణాన్ని చేరుకోవడంతో ఉత్పత్తిఖర్చుగూడా తగ్గుతుందని ఆయన అన్నారు

ఈ ఫ్యాక్టరీలో ప్రస్తుతం జిప్సం కోక్ వాడుతున్నందువలనే ఉత్పత్తిఖర్చు హెచ్చుగా వుందనీ యితరదేశాలలో సహజవాయువును దమురును యిందుకు వాడుతున్నారని ఆయన వివరించారు

విదేశాలలో మన అరటిపండ్లకు గిరాకీ

అంతర్జాతీయ వాణిజ్యమంత్రి మనూభాయ్ షా వివరణ

న్యూఢిల్లీ డిసెంబరు 11

ఈ మధ్యనే విదేశాలలో పర్యటించిన అరటిపండ్ల వ్యాపార ప్రతినిధివర్గం అక్కడి కక్కడికే అరటిపండ్ల ఎగుమతికి ఆర్డర్లు సంపాదించారని ఇందులో 13 వేల టన్నులు ఇటలీ 3 వేలటన్నులు ఇరాక్ 5 వేల టన్నులు ఇరాన్ దేశాలు ఎగుమతి చేసుకుంటాయని అంతర్జాతీయ వ్యాపార మంత్రి మనూభాయ్ షా నేడు రాజ్యసభలో తెలియజేశారు

భారతదేశ అరటిపండ్లపై విదేశాల్లో ఎక్కువ మోజువుందని వాటిని సక్రమంగా అభివృద్ధి చేసినట్లయితే విశాలమైన మార్కెట్లు వుందని ఈ ప్రతినిధివర్గం అందజేసిన సమాచారాన్నిబట్టి తెలుస్తూవుందని ఆయన అన్నాడు

దేవకీనందన్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ సోవియట్ యూనియన్ కు ఎగుమతి చేసిన వెయ్యి టన్నుల అరటిపండ్లు సరియైన స్థితిలోనే అక్కడికి చేరాయని చెప్పారు

సోవియట్ విదేశ వ్యాపార మంత్రి తనకు వ్రాసిన ఉత్తరాన్ని బట్టి అక్కడికి ఈ పండ్లు చేరిన ఒక్క గంటలోనే 7 వందల టన్నుల అరటిపండ్ల అమ్మకం జరిగిందన్నాడు మిగిలిన 3 వందల టన్నులు కొద్దిగా దెబ్బతిన్నాయి అయినా అవి కూడ అమ్మకం జరిగాయని అన్నారు

ప్రస్తుతం సోవియట్ 6 వేల టన్నుల నుండి 7 వేల టన్నులవరకు అరటిపండ్లు కొనుగోలుకు ఆర్డరు యిచ్చిందన్నారు.

అరటిపండ్లు, తదితరపండ్ల అభివృద్ధికి దేశాన్ని మూడు జోన్లుగా విభజించామని చెప్పారు 240 కోట్ల రూపాయల మేరకు విదేశాలలో అరటిపండ్ల వ్యాపారం సాగిందన్నారు.

బ్రిటిష్ గయానాకు తక్షణమే స్వాతంత్ర్యం

ఐ రా స లో ఆఫ్రో ఆసియా రాజ్యాల తీర్మానం

ఐ రా స డిసెంబరు 11

బ్రిటిష్ గయానాకు స్వాతంత్ర్యం యివ్వడానికి ఎలాంటి ఆలస్యంలేకుండా బ్రిటన్ తేదీని నిర్ణయించాలని భారతదేశం ఈజిప్టు మరో ఎది ఆఫ్రికాదేశాలు నేడు ఐ రా స లో తీర్మానాన్ని ప్రతిపాదించాయి

ఐ రా స అసెంబ్లీ వలస విధానంపై చర్చిస్తున్న సందర్భంలో ఈ తీర్మానాన్ని ప్రతిపాదించడం జరిగింది

ఈ మధ్యనే లండన్ లో జరిగిన బ్రిటిష్ గయానా రాజ్యాంగ మహాసభ [illegible] స్వాతంత్ర్యం యిచ్చేందుకు తేదీని నిర్ణయించనందుకు ఈతీర్మానంలో [illegible] తెలియజేశారు.

బ్రిటిష్ గయానా ప్రజలు స్వాతంత్ర్యం పొందడానికి హక్కు గలిగి ఉన్నారు వారు పరాధీనులుగా ఉండరాదని ఈ తీర్మానంలో ఉద్ఘాటించారు

ఈ తీర్మానాన్ని రూపొందించిన దేశాల్లో ఆఫ్ఘనిస్థాన్ సింహళం గినియా భారతదేశం ఇండొనేసియా ఇరాక్, మాలి మారిటేనియా నైజీరియా రువాండ సిరియా ఐక్యఅరబ్ రిపబ్లిక్ లు ఉన్నాయి

లైబ్రరీ సహాయార్థం డిసెంబరు 14 వ తేదీన బందరులో నాటిక ప్రదర్శన

బందరు డిసెంబరు 12

బందరులో శ్రీ బోగాదుల రామారావు మెమోరియల్ లైబ్రరీ సహాయార్థం పినిశెట్టి రచన "కులం లేని పిల్ల" అనే నాటకం 14 వ తేదీ రాత్రి ప్రదర్శించబడుతుంది. ప్రజానాట్య మండలివారిచే ఈనాటకం ప్రదర్శించబడుతుంది 15 రోజులుగా టిక్కెట్ల అమ్మకం జరిగింది.

నాగులవంచ పట్వారీ సస్పెండ్

ఖమ్మం డిసెంబరు 9

ఖమ్మం తాలూకా నాగులవంచ పట్వారీ శ్రీ అమనగంటి జనార్దనరావుపైన గ్రామ ప్రజలు పెట్టుకున్న మహజరును విచారించిన తరువాత ఖమ్మం తహసీల్ ఆఫీసు నుంచి అతన్ని సస్పెండ్ చేసినట్టుగా ఉత్తర్వు జారీ అయినట్టుగా తెలుస్తున్నది దానితో పాటుగా ఆ గ్రామ పట్వారీకి రికార్డుసంతా ప్రక్క గ్రామమైన చినమండవ పట్వారీకి అప్పగించమని కూడా దానిలో వున్నట్లు చెపుతున్నారు

ఈ పట్వారీ మొదటినుంచి కూడా రైతులను అనేక విధాల పీడిస్తూ ఇటు రైతులను అటు ప్రభుత్వాన్ని కూడా మోసగిస్తున్నట్లుగా గ్రామస్తులు జిల్లా కలెక్టరుకు ఒక మహజరును పెట్టుకున్నారు. దానిలో యిలావుంది:

ఈ ప్రాంతంలో యీ గ్రామం చాలా పెద్దది 12 వేల రూపాయల రెవిన్యూ ఆదాయం కలిగివుంది ఇతను రైతుల నుంచి వసూలు చేసిన రెవిన్యూ శిస్తుకు రసీదులు యివ్వడు కట్టవలసిన దానికన్నా అదనంగా వసూలు చేస్తూవుంటాడు గ్రామంలో ఎవరైనా పట్టాదారు చనిపోతే అతని కుమారులపేర విరాసత్ నామా రిజిష్టర్ లో పేరు మార్పు చేయకుండా 20 ఏండ్లనుంచికూడా పెండింగ్ లోపెట్టిన కేసులు వున్నవి దీని ద్వారా యీ భూమికి వారసులైనవారు ప్రభుత్వంనుంచి ఏవిధమైన అప్పులు పొందడానికి ఆటంకము ఏర్పడింది అంతేగాక జాయింటు పట్టేదార్లు ఎవరైనా వుంటే తనకు యిష్టమొచ్చిన ఒక్క వ్యక్తి పేరనే వ్రాయడంవల్ల అన్నదమ్ములలోనే తగాయిదాలు ఏర్పడటానికి అవకాశంచిక్కింది

20 సంవత్సరాలనుంచి పేద ప్రజలు బంజరు రాయి,శికంతాలాబ్ (చెరువులోతట్టు) మొదలగు ప్రభుత్వ భూములను నాలుగు వందల యకరాలదాకా సేద్యం చేస్తూవున్నారు ఈభూములు సేద్యంచేస్తున్న వారందరినీ కాస్తు చేసినంత వరకు పహాణీ రికార్డులో నమోదు చేయకుండానే సాగుదార్లనుంచి ప్రభుత్వం నియమించిన శిస్తులు తావాను యావత్తూ మొత్తం సేద్యం చేసినంతవరకు వసూలు చేసుకొని వారికి కనీసం రశీదులయినా యివ్వకుండా కొద్ది భూమిమాత్రమే సేద్యం చేసినట్టుగా రికార్డులో నమోదుచేసి వసూలుచేసిన డబ్బంతా తాను దిగమ్రింగి కొద్దిగా మాత్రమే తహసీలు ఆఫీసులో జమ చేస్తూవున్నాడు దీనిద్వారా 20 సంవత్సరాలుగా బంజరు భూములను సేద్యం చేస్తున్న పేదలకు రికార్డు పూర్వకంగా ఎలాంటి ఆధారం లేకపోవడంవల్ల అనేక చిక్కులు ఏర్పడినవి నాలుగుయకరాలు సేద్యంచేసే రైతుపేర యకరమో అరయకరమో నమోదు చేస్తూ వుంటాడు ఇలా బంజరు సాగుదార్ల హక్కులను హరించడమే గాక ప్రభుత్వాన్ని కూడా మోసంచేసి వసూలు చేసిన శిస్తులు కాజేస్తున్నాడు

ఈ గ్రామంలో 5 చెరువులు ఉన్నవి ఇవి [illegible] పడినప్పుడు మరమ్మత్తు కోసమై ప్రభుత్వం మంజూరీ చేసిన డబ్బు ఇతను కాజేస్తూ వుంటాడు అంతేగాక యీ చెరువులు గండు పడక పోయినా గండ్లు పడినట్టుగా రిపోర్టుచేసి మరమ్మతు డబ్బు మంజూరీ మామూలు"

మైసయాలంతో కూడుకున్న మెమోరాండాన్ని జిల్లా కలెక్టరుకు గ్రామప్రజలు సమర్పించగా వాటిని విచారించుటకు తహసీల్ దారు గ్రామానికి వచ్చినప్పుడు గ్రామ ప్రజలంతా అనేకమంది తగిన ఆధారాలతో సాక్ష్యాలు ఇచ్చి రుజువు పర్చారు

ఇతను సస్పెండ్ అయిన విషయం తెలిసిన తరువాత యింకా అనేక విషయాలు బయట పడుతున్నాయని గతసంవత్సరంరక్షణనిధికోసం గ్రామరైతులవద్ద రూపాయి 1 కి పావలా చొప్పున శిస్తుపైన వసూలు చేశాడు అంతేగాక రెండు చెరువులకు పాటపెట్టి రాబడిన 11 వందల రూపాయలను యింకా గ్రామంలో వసూలు చేసిన రక్షణనిధిని మొత్తంగా రక్షణనిధికి జమచేయకుండా దానిలో చాలాభాగం కాజేసినట్లుగా ప్రజలు చెప్పుకుంటూ వున్నారు (వి వి)

వైరా బ్లాక్ పంచాయతీ గుమాస్తాల అసోసియేషన్

వైరా డిసెంబరు 8

ఖమ్మంజిల్లా వైరాబ్లాకులోని గ్రామ పంచాయితీ గుమాస్తాలు నిన్న ఇక్కడ వైరా పంచాయతీ అధ్యక్షులు శ్రీ కాటమూరి సీతారామయ్యగారి అధ్యక్షతన సమావేశమై పంచాయితీ గుమాస్తాల బాధ్యతలు వారి కష్ట నిష్ఠూరాలను గురించి చర్చలు జరుపుకొన్నారు జనవరిలో జనరల్ బాడీ సమావేశం జరిపి అసోసియేషన్ కార్యనిర్వాహక కమిటీ ఎన్నికలు జరపాలని నిర్ణయించి [illegible] కమిటీకి శ్రీ ఇల్లెందుల లక్ష్మణరావుగారిని అధ్యక్షులుగాను శ్రీ గురజాల శ్రీనివాసులు గారిని కార్యదర్శిగాను మరి ముగ్గురితో కమిటీని ఎన్నుకున్నారు (వి వి)

గుంటూరుజిల్లా మాజీ సైనికసంఘం గుంటూరు రెడ్ క్రాస్ హాలులో 7 12_63 సాయంత్రం గం 5 లకు జండా దినోత్సవం సందర్భంలో ప్రత్యేక సమావేశము జరిపి గుంటూరు పరిసర గ్రామములలోని మాజీ సైనికులకు అల్పాహారము లిచ్చారు

300 మంది [illegible] హాజరయిన మహాసభలో శ్రీ రాజగోపాలరావుగారు 120 నిముషాలు సేపు ప్రసంగించారు అధ్యక్షుల వందనసమర్పణతో సభ ముగిసింది.

దరిశి తాలూకాలో ఫ్లోరిన్ కలిపిన మంచినీళ్ళ సప్లయి

అవసరమని

మంత్రికి శాసనసభ్యుని వినతి

దరిశి డిసెంబరు 8

నెల్లూరు జిల్లా దరిశి తాలూకా పులిపాడు బృందావనము, పెదఉల్లగల్లు బస్వాపురం తెల్లంపల్లి గ్రామములలో ఫ్లోరిన్ కంటెంటు గల నీరుదప్ప వేరు మంచినీటి వసతిలేక ఆ నీరే త్రాగుట చేత మనుష్యులకు ఎముకలకు కీళ్ళు పట్టుకొనిపోయి క్రమేణా ఆ వ్యాధి ఎముకలకు ప్రాకింది ఏమీ చేయజాలక మనుష్యులు 30 40 సంవత్సరములున్నూ పశువులు 7 8 సంవత్సరములకంటే యెక్కువ కాలము జీవించుటలేదు ఈ విషయంలో ప్రభుత్వదృష్టికి రాబడింది ఆ గ్రామాల సర్వే చేయించి మంచినీటి సదుపాయం కలిగించు స్కీము నొకదానిని చాలకాలము క్రిందట తయారు చేయించారు కాని అమలుజరుపలేదు

ఈ విషయమై దరిశి శాసనసభ్యులు శ్రీ డి వి రమణారెడ్డి పెద ఉల్లిగల్లు గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ వి వెంకటసుబ్బారెడ్డి గార్లు ప్రణాళికా మంత్రిని కలుసుకొని వారికి విన్నవించారు. త్వరలో చర్యతీసుకుంటామని ఆయన తెలిపినారు

నూజివీడు సమితిలో విస్తృత ఆహార పథకం

హనుమాన్ జంక్షన్ డిసెంబరు 10

యూనిసెఫ్ వారి సహకారంతో నూజివీడు పంచాయతీ సమితిలో ఏర్పాటు చేయబడిన విస్తృత ఆహార పథకానికి 7 వ తేదీన ఇవట బి డి వో శ్రీ టి డి ప్రభాకరరావు ప్రారంభోత్సవం చేశారు గ్రామంలో 15 గురు గర్భిణీస్త్రీలకు 30 మంది బాలబాలికలకు గ్రుడ్లు మొదలగు పోషక ఆహార పదార్థములను పంపకం గావించారు

ఈ సందర్భంలో జరిగిన సభలో సమితి ప్రోగ్రెస్ అసిస్టెంటు శ్రీ పి వి యస్ నాగేశ్వరరావు వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీ కె వై యల్ నాగేశ్వరరావు ముఖ్య సేవిక శ్రీమతి సత్యవతి గ్రామ సేవకుడు శ్రీ గోగినేని [illegible]గార్లు ఈ పథక లక్ష్యములను గూర్చి మాట్లాడారు (వి. వి)

తెనాలిలో గురజాడ, వివేకానంద శత జయంతులు

తెనాలి డిసెంబరు 10

తెనాలి పురపాలక సంఘ ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘము వారి ఆధ్వర్యాన 6 7 తేదీలలో గురజాడ వివేకానంద శతజయంత్యుత్సవాలు జరిగినవి 6 వ తేదీన గురజాడ జయంత్యుత్సవానికి డాక్టరు చంద్రమౌళి సత్యనారాయణరావుగారు అధ్యక్షత వహించారు

పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ యల్ ముక్తేశ్వరరావుగారు గురజాడ చిత్రపటాన్ని ఆవిష్కరించారు విద్యార్థి సంఘ అధ్యక్షులు శ్రీ జి జవహర్ స్వాగతం చెప్పారు సభలో శ్రీ మన్నవ ఉపేంద్రరావు మున్నగువిద్యార్థులు మాట్లాడారు కన్యాశుల్కములోని కొన్ని దృశ్యాలు ప్రదర్శించారు

7 వ తేదీన వివేకానందుని జయంత్యుత్సవం తెనాలి ఆర్ డి ఓ శ్రీ పి సత్యనారాయణమూర్తిగారి అధ్యక్షతన జరిగినది విజయవాడ ప్రభుత్వ కళాశాల వాణిజ్యశాఖాధిపతి శ్రీ పి లక్ష్మీనారాయణ గారు వివేకానందుని చిత్రపటాన్ని ఆవిష్కరించారు అవుటుపల్లి వెంకటలక్ష్మీనరసింహారావుగారు మాట్లాడారు ఉత్సవాల సందర్భంగా వ్యాసరచన వక్తృత్వ చిత్రలేఖనములలో పోటీలు జరిగినవి పోటీలలో గెలుపొందిన వారికి ఆర్ డి ఓ బహుమతులు పంచారు విద్యార్థిసంఘ కార్యదర్శి శ్రీ జి జి కృష్ణమూర్తి వందనసమర్పణ చేశారు (వి వి)

సభలు - సమావేశాలు

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం డిసెంబరు 16 17 తేదీలలో విజయవాడలోని జిల్లాసమితి కార్యాలయంలో జరుగుతుంది సమావేశం 16 సాయంత్రం 3 గంటలకు ప్రారంభమౌతుంది అదనపు శిస్తు రద్దు బంజరుపోరాటానికి జిల్లాలో సాగించవలసిన సత్యాగ్రహ సన్నాహాలు, జిల్లా అఖిలపక్ష సదస్సును జయప్రదం చేయడం చర్చనీయాంశాలు

* * *

ఖమ్మంజిల్లా కమ్యూనిస్టుసమితి సమావేశం యీ నెల 18 19 తేదీలలో ఖమ్మంలో జరుగుతుంది సమావేశం 18 మధ్యాహ్నం 1 గంట నుంచి ప్రారంభమవుతుంది సభ్యులు సకాలములో హాజరు కావాలని కార్యదర్శి శ్రీ నల్లమల గిరి ప్రసాదరావు కోరుతున్నారు కేంద్ర రాష్ట్ర సమితి నిర్ణయాల వివరణ అదనపు శిస్తు రద్దు బంజరుభూముల ఎంపకంపై సత్యాగ్రహ సన్నాహం పార్టీ సభ్యత్వం – నిధి వసూలు చర్చనీయాంశాలు

జిల్లా సమితి కార్యవర్గ సమావేశం యీ నెలలో 16 17 తేదీలలో ఖమ్మంలో జరుగుతుంది కార్యవర్గ సభ్యులంతా 16–12–63 ఉదయం 9 గంటలకు ఖమ్మం చేరాలి

* * *

వరంగల్ జిల్లా మానుకోటతాలూకా కమ్యూనిస్టు పార్టీ సభ్యుల సానుభూతిపరుల జనరల్ బాడీ సమావేశం డిసెంబరు 15 న మానుకోటలో జరుగుతుంది. సమావేశం ఉదయం 8 గంటల నుండి ప్రారంభమై ఆ రోజు సాయంత్రానికి పూర్తి కాగలదు శ్రీయుతులు యస్ రామనాథం తీగల సత్యనారాయణ రావు, కొండపల్లి గోపాలరావుగార్లు హాజరవుతారు

* * *

గుంటూరు జిల్లా చిలకలూరిపేట ప్రాంతీయ కమ్యూనిస్టు కమిటీ సమావేశం 12–12–63 న మధ్యాహ్నం 3 గంటలకు చిలకలూరి పేటలో జరుగుతుంది.



లేఖలు

ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘిస్తున్న రైస్ మిల్లర్లు

ఆర్యా,

ఆంధ్రరాష్ట్ర రైస్ మిల్లర్లు అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి శ్రీ కె రోశయ్యగారు ధాన్యం తూకంలో రైతులు–మిల్లర్లమధ్య సంబంధములగూర్చి చేసిన ప్రకటనను చదివినాను

అందులో వారు ఉభయ గోదావరి జిల్లాలలో రైతాంగం – మిల్లర్లు ఒక అంగీకారానికి వచ్చి బస్తా అనగా గోతము గాక 75 కిలో గ్రాములుగా పరిగణిస్తున్నారు అని వ్రాశారు

బస్తా అనగా గోతం గాక 75 కిలో గ్రాములుగా పరిగణిస్తున్నారని వారు ప్రకటించారు కాని అలాగనే 75 కిలో గ్రాములు ఉభయ గోదావరి జిల్లాలలోను తూస్తున్నారని మాత్రం వారు ఖచ్చితంగా ఎందుకు ప్రకటించలేదో?

వాస్తవంగా ఉభయగోదావరి జిల్లాలలోను ఈనాడు బస్తా గోతంగాక 77 కిలోగ్రాములుగానే మిల్లర్లు నిర్ణయించుకొని రైతులవద్ద తీసుకుంటున్నారు

ప్రభుత్వం బస్తా 75 కిలోగ్రాములుగా నిర్ణయించి ఆవిధంగానే తూకము తూయాలని మిల్లర్లకు అంతకంటే ఎక్కువ యివ్వవద్దని రైతులకు విజ్ఞప్తిచేస్తూ గత సంవత్సరమే ప్రకటించి వున్నది

ప్రభుత్వ ప్రకటనను ఖాతరు చేయకుండా యీనాడుకూడా బస్తాకు 77 కిలోగ్రాములు మిల్లర్లు తూచుకుంటున్నారంటే ప్రభుత్వ నిర్ణయాన్ని ఎంత ధైర్యంగా ధిక్కరిస్తున్నారో అర్థమగుచున్నది

77 కిలోలకు పావుకిలో తక్కువైనా మిల్లర్లు బస్తాలను వాపస్ చేస్తున్నారుగాని తీసుకొనుటలేదు వారు అమ్మే బియ్యం మాత్రం 74 కిలోగ్రాములకంటే ఎక్కువ తూచుటలేదు

ప్రభుత్వ నిర్ణయాన్ని ధిక్కరిస్తూ మిల్లర్లు రైతాంగాన్ని యీ విధంగా బహిరంగంగా పీడిస్తూవే ప్రభుత్వం చేతులు ముడుచుకొని కూర్చునుటే చాల ఆశ్చర్యం!

మిల్లర్లపై కఠినచర్యలు తీసుకొని బస్తా 75 కిలోగ్రాములు తూచేటట్లు చేయుటద్వారా రైతులకు జరుగుచున్న అన్యాయాన్ని అరికట్టవలసినదిగా ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను

రోశయ్యగారు నిజముగా రైతాంగానికి మిల్లర్లకు మధ్య సత్సంబంధాలను కోరే వారైతే వెంటనే మిల్లర్లు బస్తాకు 75 కిలో గ్రాముల కంటే ఎక్కువ తీసుకోకుండా వుండేటట్లు కృషి చేయగలరనీ రైతాంగాన్ని దోపిడీ నుండి కాపాడ వలసినదని విజ్ఞప్తి చేస్తున్నాను

కె వి ఎ సత్యనారాయణ
(ఆచంటబ్లాకు యువజన సంఘ కార్యదర్శి)

2

ఆర్యా,

4–12–63 వ తేదీ విశాలాంధ్రలో ధాన్యం తూకాల్లో జరుగుతున్న అక్రమాలపై వచ్చిన విమర్శకు జవాబుగా ఆంధ్రరాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి శ్రీ రోశయ్యగారు ఒక ప్రకటనచేసియున్నారు అది వాస్తవానికి విరుద్ధంగాను, మిల్లర్ల అక్రమచర్యలను కప్పిపుచ్చేదిగాను వున్నది బస్తా ఒకటికి 75 కిలోగ్రాముల చొప్పున ఉభయ గోదావరులలోను తూచుకుంటున్నట్లు చెప్పారు అలా జరిగితే సంతోషమే కాని కృష్ణాజిల్లాలో మాత్రం అలా జరుగుటలేదు మొన్న మొన్నటి వరకూ పాత ధాన్యం చొప్పున తూచుకున్నారు ఇప్పుడు బస్తా ఒకటికి 76 కిలోగ్రాముల కొత్త ధాన్యం రావడం ప్రారంభించింది నెమ్ము అనే సాకుతో 77 కిలోల చొప్పున తూచుకుంటున్నారు, ఇంకా ఆ ప్రకటనలో మానుకాయ మష్టే రాళ్ళు వున్నట్టయితే సరస్వరాంగీకారంతో ఎక్కువ వేసుకుంటున్నట్టు ప్రకటించారు ఇది పూర్తిగా వాస్తవ విరుద్ధం అలాటిదేమైనా వున్నట్లయితే 3 బస్తాల తమ స్వంత కూలీలచేత బాగుచేయించి బస్తాకు ఒక కిలోగ్రాము మాత్రం తీసివేసి మిగతా వచ్చిన ప్రకారం తూలిన ధాన్యం మొత్తానికి తెగకోసి ఇస్తున్నారు కనుక యీ తరుగుకూ తాము తూచుకునే పెచ్చుకు ఏమీ సంబంధం లేదు పెచ్చుతూకం కేవలం మిల్లర్ల దోపిడీ విధానం మాత్రమే అయివున్నది ఇంక నెమ్ము విషయం వుంటే అందుకుఫరవాలేదా వుండనేవున్నది

అక్రమంగా వసూలుచేసే ధర్మాన్ని గురించి చెబుతూ ఇది రైతుల సమ్మతితో ప్రజాహిత కార్యములకొరకు చేస్తున్నట్లున్నూ ఇందుకు రెండు పుదాహరణలు ఇచ్చియున్నారు అలాంటిది ఏ కొద్దిచోట్లలో జరుగవచ్చు కాని కృష్ణాజిల్లా అంతా లోగడ ధర్మంపేరుతో పుట్టికి 0–2–0 వసూలు చేసేవారు ఇప్పుడలాకాక మిల్లర్ల అసోసియేషన్ ఎందు పేరుతో బస్తాకు 0–03 నయాపైసలు నిర్బంధంగా వసూలు చేస్తున్నారు ఈవాస్తవాన్ని కప్పిపుచ్చటానికి ఏవిధంగా ప్రయత్నించితే ప్రయోజనముండదనిన్నీ రైతుల ప్రతిఘటన ఒకనాటికైనా ఏదుర్కొనక తప్పదనీ కనుక న్యాయమైన పద్ధతుల్లో మిల్లర్లు నడవటం మంచిదనీ హెచ్చరిస్తున్నాను

రైతులంతా ఈ అక్రమవిధానమునకు వ్యతిరేకంగా ప్రతిఘటనకు తయారుకావాలనీ రైతుసంఘాలు ప్రజాప్రతినిధులూ ఈ అక్రమవిధానాన్ని ప్రభుత్వదృష్టికి తీసుకవచ్చి బస్తా ఒకటికి 75 కిలోగ్రాములు చొప్పునగాని లేక క్వింటాల్ ప్రాతిపదికపైగాని (తరుగుతో సహా) తూకాలు అమలు జరిగేలాగా అందుకు విరుద్ధముగా నడచుటకు శిక్షార్హంగాను ప్రకటించేలాగా చేయాలని కోరుచున్నాను

ఇట్లు
నెక్కంటి వెంకట్రావు
పంచాయతి సభ్యులు పెదపాలపర్రు

కుర్మపల్లి పోలీసు రైటర్ దౌర్జన్య అక్రమాలు

ఆర్యా,

నల్లగొండజిల్లా చింతపల్లి బ్లాకులోని కుర్మపల్లి పోలీసుస్టేషన్ రైటర్ బషీరొద్దీను ఇంకా కొందరు కానిస్టేబిల్సుకలిసి 17–9–63న ఆ గ్రామ వాసి తెంగళపల్లి గురవయ్యను తనఇంటిలోవుండగాపోలీసుస్టేషనుకుపట్టుకవెళ్ళి సబిఇన్ స్పెక్టర్ లేని సమయములో వారి యిష్టం వచ్చినట్లుగా దెబ్బలు కొట్టి చిత్రహింసలు పెట్టినారు మరుసటి రోజున గురవయ్య కుర్మపల్లి గ్రామరైతు సంఘకార్యకర్త శ్రీ నారాయణ నేను సర్కిల్ ఇన్ స్పెక్టర్ తో కలిసి కొట్టిన వ్యక్తులపై చర్య తీసుకొనవలసిందిగా అర్జీపెట్టియుంటిమి కాని సర్కిల్ఇన్ స్పెక్టర్ పై ఎలాంటి చర్యతీసుకోలేదు గురవయ్య వారంరోజులు చూసి పోలీసు ఆఫీసర్లు చర్య తీసుకుంటారన్న నమ్మకం లేక దేవరకొండ మున్సబుకోర్టులో బషీరొద్దీను రైటరు మున్నగు పోలీసు కానిస్టేబిల్సుపై యిస్తేఫాసా కేసు పెట్టుకున్నాడు కోర్టులో కేసు నడుచుచున్నది సర్కిల్ ఇన్ స్పెక్టరు నిష్పక్షపాతంతోవుండి దెబ్బలు కొట్టిన కానిస్టేబిల్సుపైన చర్య తీసుకోనేబదులు గురవయ్యను బండబూతులు తిట్టారు

అదె గ్రామంలో మంగలివారి భూమి తగాదాను పురస్కరించుకొని ఉభయులు మంగలివారివద్ద రు 100 లు లంచం తీసుకొన్నారు వారంరోజుల క్రితం చిట్యంపాడు గ్రామంలో స్థానికరైతులు తగాదా పడిన సందర్భాన్ని పురస్కరించుకొని జామీను ఇచ్చే కేసైనప్పటికీ కొంత లంచమిచ్చువరకు జమానతునామా పూర్తి చేసుకోక సాయంకాలమువరకు స్టేషనుముందు వడేసి బిక్షంరెడ్డి వద్దిరాలవద్ద రు 15 లు లంచం తీసుకొని వదలిపెట్టినారు

గురవయ్యను అయన తమ్ముడు శంకరయ్య బొగ్గులు తెచ్చుకొనుచుండగా బషీరొద్దీను నాయకత్వాన ఊరు ముందల బొగ్గులు గుంజుకొని స్టేషనులో పెట్టుకొన్నారు గురవయ్య పేద కార్మికుడు పోలీసువాళ్ళకు అడిగినట్లుగా లంచం యివ్వకపోవడం చాకిరీ చెయ్యకపోవటంపై పోలీసువారికిగురవయ్యంటే గిట్టదు

మొత్తంపైన బషీరొద్దీన్ నాయకత్వాన కొందరు కానిస్టేబిల్సు, క్రమశిక్షణ తప్పి, లంచాలకు మరిగి దౌర్జన్యంతో ఎదురులేని అధికారం చెలాయించుచున్నారు.

కాబట్టి ప్రభుత్వం ఈలాంటి లంచగొండి ఉద్యోగులపై సరియైన చర్య సకాలములో తీసుకోవాలి మొదలు కుర్మపల్లి స్టేషను నుంచి శ్రీ బషీరొద్దీన్ను సస్పెండు చేయాలి హెడ్ కానిస్టేబిల్ వగైరా కొందరు జవానులను వెంటనే వేరే చోటికి బదిలీ చేయాలి అపుడు వీరిపై ఒక స్పెషల్ బ్రాంచి పోలీసు ఆఫీసరును పంపించి విచారణ జరిపినచో దళసరి కొలది లంచగొండి నేరములు ఋజువు పర్చడానికి సిద్ధంగా వున్నాము ప్రభుత్వమూ తక్షణ చర్య తీసుకోవాలని విజ్ఞప్తి

ఇట్లు
ఎ నారాయణరావు (నల్లగొండ జిల్లా)
కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గ సభ్యులు
చింతపల్లి బ్లాకు కమ్యూనిస్టు సమితి కార్యదర్శి

భట్టిప్రోలు విద్యుద్దీపాల దురవస్థ

ఆర్యా,

రేపల్లెతాలూకా భట్టిప్రోలు పట్టణంలో విద్యుద్దీపాలు ప్రతిరోజు విధిగా ఆరిపోవుట ఒక సాంప్రదాయంగా తయారయింది చుట్టు పట్ల గ్రామాలకు కూడలిగావున్న ఈ పట్టణంలో రెండు సినిమాహాళ్ళున్నాయి వ్యాపార కేంద్రంకూడాను విద్యుత్ ప్రసారం ఆగిపోవుటలో సినిమాకువచ్చిన జనం హాలు యజమానులతోమరణపడటం వారు వారిని ఓదార్చి పంపటం నిత్యకృత్యంగావుంది ఇకవీధులసంగతి వేరే చెప్పనవసరంలేదు కాంతి వంతమైన వీధులు క్షణంలో కటికచీకటి అలుముకొని ప్రయాణీకులు నానా అవస్థలు పడుతున్నారు విద్యుద్దీపాలు ఆరిపోవుటతో పట్టణంలోని వ్యాపారవర్గం పడే బాధలు చెప్పనలవికాదు వాతావరణం బాగున్నా యిలా ఎందుకు జరుగుచున్నదో పూహించ శక్యంకాకున్నది ఇందుకు గల కారణాలను ప్రభుత్వం వెంటనే విచారించి నివారించాలని కోరుచున్నాము ఇట్లు

యం రియాజుద్దీన్
పట్టణ కమ్యూనిస్టు శాఖ కార్యదర్శి
భట్టిప్రోలు 7–12–63

కౌలుదారీ చట్టానికి సవరణలు – నిబంధనలు

ఆర్యా,

హైదరాబాద్ కౌలుదారీ చట్టం అమలు తేదీ 10–6–1950 నుండి సీలింగు చట్టం అమలు తేదీ 21–2–1961 వరకు గల మధ్యకాలంలో ప్రయివేటుగా జరిగిన వ్యవసాయ భూముల శాశ్వత మార్పిడీలను క్రమబద్ధంచేయ సుద్దేశించిన బిల్లు 14–11–1963 ప్రభుత్వ గెజిట్ లో ప్రకటించబడింది

ఇదే గెజిటులో ఇనాం గ్రామములకు చెందిన ఎక్కీ రైతుల యాజమాన్య హక్కులను పొందుటలోగల ఆటంకములనుతొలగించుటకై లాండ్ రెవెన్యూ ఆక్ట సెక్షన్ 87 ఎ. ను సవరించి ఇనాందార్లకు ఎక్కా హక్కులను నేరుగా డబ్బు ఇచ్చి కొన్న ఎక్కీ రైతులకు యాజమాన్యపు హక్కునిచ్చే బిల్లుకూడా ప్రకటింపబడింది.

పై రెండు శాసనాలు కావాలని రైతాంగం చాలా కాలంగా ఎదురుచూస్తూంది. పై రెండు విషయాలకు సంబంధించిన విచారణాధికారుల ముందు రైతులు తమ హక్కులను రుజువు పరచుకొనుటకై తమ వద్ద నున్న సాదాదస్తావేజులను సాక్ష్యాధారాలుగా సమర్పించినపుడు అలాంటి దస్తావేజులపై ఎలాంటి స్టాంపు డ్యూటీగాని పెనాల్టీగాని విధించకుండా చట్టములో రూల్సులో మినహాయింపు పొందుపర్చడం ఎంతేని అవసరం లేనిచో రైతులకు తమ హక్కులను రుజువు చేసుకొనుటలో ఇబ్బంది ఏర్పడగలదు ఖర్చులు భరించలేని కారణాన శాసనం ద్వారా ఆశించిన ఫలితం చేకూరజాలదు

కావున ప్రభుత్వము శాసనసభ్యులు ఈ విషయాన్ని గుర్తించి అనువుగా చట్టానికి సవరణలు తేవాలి ఈ చట్టాల తక్షణ అమలుకై రూల్సుకూడా అలస్యం చేయక ప్రకటించాలి.

ఇట్లు
టి లక్ష్మారెడ్డి
అడ్వకేటు హన్మకొండ

ప్రభుత్వోద్యోగుల ఉద్యోగ విరమణ వయస్సు

ఆర్యా,

కేంద్ర ప్రభుత్వమువారు 1–12–1962 నుండి సాంకేతిక పుద్యోగులు పుద్యోగము నుండి విరమించు వయస్సు 55 సంవత్సరముల నుండి 60 సంవత్సరములవరకు ఇతర పుద్యోగులకు 55 నుండి 58 సం॥వరకు పొడిగించినారు న్యాయాధిపతుల ఉద్యోగ విరమణకాలము 62 ఏళ్ళకుపెంచినారు అలాగుననే రాష్ట్రములన్నింటిని పై విధముగా ఉద్యోగవిరమణ వయస్సును సాంకేతిక పుద్యోగులకు 55 నుండి 60 ఏళ్ళ వరకు యితర ఉద్యోగులకు 55 నుండి 58 సం॥ వరకు పెంచమని కేంద్రప్రభుత్వంవారు సలహానిచ్చారు

పై సలహా ననుసరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తప్ప యితర రాష్ట్రములన్నీ ఆ సలహా ప్రకారం ఉద్యోగవిరమణ కాలమును అదేరీతిగా పెంచి ప్రభుత్వోద్యోగులకు తగు సదుపాయము చేసినారు

కనుక 6–11–1963 వ తేదీని ఆంధ్ర దేశ ప్రధాన న్యాయమూర్తి శ్రీ గో బి పి ఎన్నాగారు కూడ హైదరాబాదు పట్టణ సివిలు కోర్టు శంకుస్థాపన చేయుటకువచ్చి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారికి జాతీయత జ్ఞానమును వృథాచేయకుండా, వెంటనే ఆంధ్రప్రదేశ ప్రభుత్వమువారు తమ పుద్యోగుల పుద్యోగ విరమణ కాలమును న్యాయశాఖ పుద్యోగులతోసహా అందరు పుద్యోగుల వుద్యోగ విరమణకాలమును 55 నుండి 58 సం॥ కు పెంచవలెనని నొక్కివక్కాణించి చెప్పారు

ముఖ్యమంత్రి శ్రీ యన్ సంజీవరెడ్డిగారు దీనికి జవాబిస్తూ యీ అంతలో కొత్తగా ప్రతి సంవత్సరం కళాశాలలనుండి యితర సంస్థల నుండి ఉత్తీర్ణులై వచ్చువారికి పుద్యోగముల నిచ్చు విషయం దృష్టిలోనుంచుకొని అంచలవారీగా ఉద్యోగులు పుద్యోగ విరమణ పరిమితి కాలమును పెంచుట సమంజసమని చెప్పారు

ఈ సమాధానము ఆంధ్రప్రదేశములో ఎని చేయుచూ కొలది కాలములో విరమించు ప్రభుత్వ పుద్యోగులకూ యితరులకు కూడా చాలా నిరుత్సాహము కలిగించింది ఈ సమస్య ప్రతి పుద్యోగికి ప్రధానమైన సర్వీసు హక్కులకు సంబంధించినది ఇతర రాష్ట్రములూ కేంద్ర ప్రభుత్వమూ శ్రీ సంజీవరెడ్డిగారి వలెనే క్రొత్తగా పుద్యోగము లివ్వవలసిన బాధ్యత కూడ గుర్తించిన మీదటనే పైవిధముగా ప్రభుత్వ పుద్యోగులు విరమణ కాలమును సాంకేతిక పుద్యోగులకు 55 నుండి 60 ॥ వరకు యితరులకు 55 నుండి 58 సం॥ వరకు పెంచినారు కనుక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు సాంకేతిక పుద్యోగుల పుద్యోగ విరమణ పరిమితికాలము 1–12–63 నుండి 60 సం॥ కూ యితరులకు 58 సం॥ వరకు పెంచమని కోర్తాను

ఇట్లు
కె రామిరెడ్డి
విజయవాడ

జాయింటు పట్టాలు– పట్టా ట్రాన్స్ ఫర్లు

ఆర్యా,

ఈ నవంబరు 27 వ తేదీన రాష్ట్ర శాసనసభలో శ్రీ స్వర్ణ వేమయ్య శ్రీ ఎ ది నాయుడు గార్ల ప్రశ్నకు జవాబిస్తూ రెవిన్యూ మంత్రి జాయింటు పట్టాలు 11 లక్షలున్నవనీ వానిని 33 లక్షలుగా విడదీయవలెనని అందుకు ఒక కోటి రూపాయలగును గాన అందుకు అయ్యే వ్యయం ఖర్చులు భరించనిచో వీలుపడదన్నారు భూమిట్రాన్స్ ఫర్లు జరుగునపుడు సబ్ రిజిస్ట్రారు ఆఫీసులలో పట్టా ట్రాన్స్ ఫరు దరఖాస్తులను ఆయావ్యక్తుల నుండి తీసికొని తహసీల్దారుకు పంపుట వాని ప్రకారం కొంత విచారణజరిపి తహసీలు దారులు పట్టా ట్రాన్స్ ఫరులు అమలు జరిపించుట బ్రిటిషు ప్రభుత్వ కాలమునుండి వచ్చుచున్న పద్ధతి ఇట్లు జరిగినచో లక్షలాది జాయింటు పట్టాలుండెడివి కావు ప్రభుత్వోద్యోగుల అశ్రద్ధచే ట్రాన్స్ ఫర్లు జరుగలేదు అందుకు రైతులు బాధ్యులుగారు ప్రతి రైతుకు అతనికిగల భూమినంతను పొందుపరచుచూ ప్రత్యేక పట్టానిచ్చుట ప్రభుత్వంది కనుక జాయింటుపట్టాలు విడదీయుటకు రుసుము వసూలుచేయుట ధర్మంకాదు గ్రామకరణాలచే ఆయా గ్రామాలలో రైతులకు విడివిడి పట్టాలు వ్రాయించి ఎట్టి ఖర్చులేకయే ప్రభుత్వము తలచుకొన్నచో కొలది కాలములో యిప్పించవీలున్నది. ప్రభుత్వ సంకల్పమే కావలసియున్నది ప్రభుత్వము దీనికి పూనుకొనునట్లు చేయు బాధ్యత ప్రజాప్రతినిధులగు శాసన సభ్యులపై నున్నది

ఇట్లు
యంకర సూర్యనారాయణ (బి ఏ బి యిడి)
ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ మాజీసభ్యుడు
కృష్ణాజిల్లా రైతుసంఘ మాజీ అధ్యక్షుడు
భట్లపెనుమర్రు.

ప్రముఖ సాంఘిక సేవకురాలు శ్రీ సాధు పద్మ సేవాసదనం వ్యవస్థాపకురాలు శ్రీపురనేని పాపమ్మ గారి షష్టిపూర్తికి చిహ్నంగా సత్తెనపల్లిలో నిర్మించబడనున్న సేవాసదనం నూతన భవనానికి శ్రీ కాయమంచి వెంకటసుబ్బయ్య చౌదరిగారు శంకుస్థాపనచేశారు.

ప్రయివేటు కంపెనీలకు ప్రభుత్వం అప్పులు

న్యూఢిల్లీ డిసెంబరు 11

ప్రయివేటురంగంలో ఉన్న కంపెనీలకు ప్రభుత్వం పెట్టిన అప్పులను ఇతర విధాలుగా యిచ్చిన మొత్తాలను పెట్టుబడుల క్రింద మామూలుగా మార్చరాదన్న కంపెనీల సవరణబిల్లు సెలక్టు కమిటీ నిర్ణయాన్ని ప్రభుత్వం ఆమోదించాలని పార్లమెంటరీపార్టీ కార్యవర్గం సలహా యిచ్చింది

పార్టీలో ఈ విషయమై అభిప్రాయ భేదాలు వున్న కారణంగా ఓటు తీసుకొని సలహా యివ్వడమైంది

సెలక్టు కమిటీలోని మెజారిటీ అభిప్రాయానికే హెచ్చు వోట్లు పడినాయి సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రధాని నెహ్రూ వోటు చేయలేదు

సభలు - సమావేశాలు

తూర్పు గోదావరి జిల్లా అమలాపురం తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం యీ నెల 14 15 తేదీలలో కొత్తలంకలో శ్రీ రెడ్డికొండలరావుగారి ఇంటివద్ద జరుగుతుంది కార్యదర్శివర్గ సమావేశం 13 రాత్రికి అదేచోట జరుగుతుంది

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, డిసెంబరు 12

విజయవాడ రీజనల్ అసిస్టెంట్ మార్కెటింగ్ ఆఫీసర్ నేడు అందజేసిన ఉత్పత్తిదారులనుండి కొనుగోలు చేయు టోకుధరలు. (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు. సేర 220½ పౌనులు)

ధాన్యం

			(75 కి)
నంబర్లు: విజయవాడ		రు 48 66	36–50
,, కాకినాడ		—	
,, చిత్తూరు		50 33	37 75
కొత్తవి అక్కుళ్లు	విజయవాడ	34 66	26 00
,,	తాడేపల్లిగూడెం	35 33	26 50
,,	కాకినాడ	34 88	26 16
	అముదాలవలస	33 33	25 00
కొత్తవి సన్నకృష్ణకాటుకలు:	తాడేపల్లిగూడెం	37 33	28 00
సన్నాలు	అముదాలవలస	34 66	26 26
మొలకొలుకులు	నెల్లూరు	—	

మిల్లు బియ్యం

నంబర్లు	విజయవాడ	రు 76 00
	కాకినాడ	76 36
2వ రకం అక్కుళ్లు	విజయవాడ	54 37
,,	తాడేపల్లిగూడెం	54 05
,,	కాకినాడ	55 08
,,	అముదాలవలస	69 25
సన్నకృష్ణ కాటుకలు:	తాడేపల్లిగూడెం	66 82
నంబర్లు	చిత్తూరు	58 89
సన్నాలు	అముదాలవలస	70 43
మొలకొలుకులు:	నెల్లూరు	—

వేరుశనగ

కాయలు	విజయవాడ	రు. 58 60
,,	నంద్యాల	65 00
,,	ఆదోని	65 00
,,	విజయనగరం	—
పప్పు	విజయవాడ	87 50
,,	నంద్యాల	87 50
,,	ఆదోని	88 00
,,	విజయనగరం	—
నూనె	విజయవాడ	170 00
,,	నంద్యాల	162 00
,,	ఆదోని	162 00
,,	విజయనగరం	—

అపరాలు

కందులు:	విజయవాడ	రు. 72 00
,,	గుంటూరు	65 00
	అముదాలవలస	58 06
మినుములు:	విజయవాడ	65 00
	గుంటూరు	72 00
,,	అముదాలవలస	60 21
పెసలు:	విజయవాడ	54 00
,,	గుంటూరు	54 00
,,	అముదాలవలస	53 77
శనగలు:	విజయవాడ	56 88

జొన్నలు

అనంతపురం:	తెల్లవి	38 00
నంద్యాల:	పచ్చవి	35 43

బెల్లం

అనకాపల్లి	మొదటిరకం	70 00
	మూడవరకం	62 80
చిత్తూరు	మొదటిరకం	—
,,	మూడవరకం	74 80

జీడిపప్పు

వేటపాలెం:	అమెరికన్ రకం	రు 485 00
,,	దేశవాళీ	—
,,	బద్దలు	419 00
,,	ముక్కలు	326 00

మిర్చి

జి2 ఒకటవ రకం	గుంటూరు	రు. 185 00
జి2 రెండవ రకం	,,	170 00
జి2 చల్ల రకం	,,	—

నెయ్యి

	ఎల్లూరు	దేశవాళీ
గుంటూరులో	500 00	510 00

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధరలు)	కొత్తవి:	పాతవి:
విజయవాడ:	రు 200 00	250 00
రాజమండ్రి	180 00	220 00
పాలకొల్లు:	170 00	210 00

పసుపు

దుగ్గిరాలలో:	కొమ్ములు	రు 148 00
,,	కాప్పుడు	152 00
,,	దుంపలు	133 50
కడపలో	కొమ్ములు	155 00
,,	దుంపలు	143 07

జనపనార

విజయనగరం:	మొదటిరకం	61 62
	రెండవరకం	54 92
	మూడవరకం	48 39
అముదాలవలస:	మొదటిరకం	60 00
	రెండవరకం	54 66
	మూడవరకం	46 66

అదనపు శిస్తు సత్యాగ్రహానికి ప్రజలు సంసిద్ధులు కావాలి

చిలకలూరిపేట సభలో శ్రీ సుందరయ్యగారి విజ్ఞప్తి

చిలకలూరిపేట డిసెంబరు 10

అదనపు భూమిశిస్తుకు వ్యతిరేకంగాను, బంజరు భూముల పంపకం కొరకూ సత్యాగ్రహానికి ప్రజలు సంసిద్ధమవ్వాలని శాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్యగారు చిలకలూరిపేట బహిరంగ సభలో విజ్ఞప్తిచేశారు

రాత్రి 8 గం॥కు చిలకలూరిపేట స్వతంత్ర మైదానంలో బహిరంగసభ జరిగింది సభకు శ్రీ మేకపోతుల పిచ్చయ్యగారు అధ్యక్షత వహించారు. ఈ సభలోకూడా శ్రీ సుందరయ్యగారు మాట్లాడారు. కాంగ్రెసు ప్రభుత్వ హయాంలో దేశంలో కోటీశ్వరులు మరింత కోటీశ్వరులౌతున్నారని పేదలు మరింత పేదలౌతున్నారని ఆయన విమర్శించారు కాంగ్రెసు అధికారం రాకముందు 25 కోట్ల రూపాయలకు గొప్ప పెట్టుబడిదారులైన టాటా, బిర్లాలు నేడు 800 కోట్ల రూపాయలకు అధినేతలయ్యారన్నారు

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విదేశాలలోవున్న మన దేశపునిల్వధనం రు 2000 కోట్లు హరించుకుపోగా, యిప్పుడు 1800 కోట్లు సామ్రాజ్యవాదదేశాలకు బాకీపడివున్నామనీ యిది సామ్రాజ్యవాదులమీద మన ఆర్థిక వ్యవస్థ ఆధారపడేట్లు చేయడమేననీ దానివలన మన దేశం అనేక దుష్ఫలితాలను అనుభవించవలసి వస్తుందని అన్నారు విదేశీ సహాయంలో సోషలిస్టు దేశాలసహాయం చాలా తక్కువ తెచ్చుకుంటున్నామన్నారు.

తర్వాత అదనపు భూమిశిస్తుచట్టం బంజరు భూముల పంపకం కొరకు సత్యాగ్రహానికి సిద్ధం కావాలని ప్రజలనుకోరుతూ ఉపన్యాసం ముగించారు.

సత్తెనపల్లి తా॥లో సత్యాగ్రహ సన్నాహం

సత్తెనపల్లి డిసెంబరు 9

గుంటూరు జిల్లా సత్తెనపల్లి తాలూకా కమ్యూనిస్టు కార్యకర్తల సమావేశం డిసెంబరు 6 7 తేదీలలో రెంటపాళ్ళలో తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ మక్కెనపాటి మస్తాన్‌రావుగారి అధ్యక్షతను జరిగినది తాలూకా సమితి సభ్యులూ గ్రామ శాఖల కార్యదర్శులూ కార్యకర్తలూ మొత్తం 80 మంది ఈ సమావేశంలో పాల్గొన్నారు

ఈ సమావేశ సందర్భాన్ని విశదీకరించుతూ తాలూకా సమితి కార్యదర్శి శ్రీ పుతుంబాక వెంకటపతి చర్చనీయాంశాలను విశదీకరించారు

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు నాయకులు తరువాత రానున్న సత్యాగ్రహపోరాటానికి తాలూకాలో సన్నాహాలు చేయాలని తీర్మానించారు, ఈ తీర్మానాన్ని తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ అమంచి నరసింహారావుగారు ప్రతిపాదించారు

అదనపుశిస్తు చట్టాన్ని రద్దుచేయటానికి మొండిగా తిరస్కరిస్తున్న నేటి పరిస్థితుల్లో తిరిగి సత్యాగ్రహపోరాటం నడపాలన్న నిర్ణయానికి సంతోషంతెలుపుచూ యీ పరిస్థితుల విశదీకరించి ప్రజలను సమీకరించడానికి తాలూకా వ్యాపితంగా సభలు, సమావేశాలు జరిపి తగు సన్నాహాలు జేయాలనీ మొదటి దశలో కనీసం 25 మందిని తాలూకాలో సత్యాగ్రహానికి పంపాలనీ తీర్మానించారు

ఇదివరకే ఏర్పాటు చేయబడివున్న తాలూకా అఖిలపక్ష కార్యాచరణ సమితిని పునరుద్ధరించడమూ మొదలగు యిందుకు సంబంధించిన సమస్యలపై వివిధ రాజకీయ పక్షాలతో సంప్రదించుట మొదలగు బాధ్యతలను నిర్వహించుటకు శ్రీ మక్కెనపాటి మస్తాన్‌రావుగారు కన్వీనరుగా శ్రీయుతులు రావిపాటి సుబ్బయ్య, గజేంద్ర వెంకటప్పయ్యగారలు సభ్యులుగా ఒక ఉపసంఘాన్ని నియమించుచూ తీర్మానించారు

దేశం మొత్తంమీద యిప్పటికే వందలాది కమ్యూనిస్టు డిటెన్యూలు అక్రమంగా నిర్బంధించబడి జైళ్లలో మ్రగ్గుచున్నారు వీరిని వెంటనే విడుదలజేసి పౌరసత్వ హక్కులు నిలబెట్టవలసనదిగా ప్రభుత్వాన్ని కోరుచూ యిందుకై తీవ్రమైన ఆందోళన జేయవలసినదిగా, ప్రజాస్వామికవాదులకు, ప్రజలందరకూ విజ్ఞప్తి జేయుచూ తీర్మానించారు

నర్మెట బ్లాకులో సత్యాగ్రహ సన్నాహాలు

నర్మెట డిసెంబరు 10

నర్మెట బ్లాక్ కమ్యూనిస్టు కమిటీ సమావేశం శ్రీ పి చంద్రారెడ్డిగారి అధ్యక్షతన ఇటీవల తిమ్మాపురంలో జరిగింది

శ్రీ జి గోపాల్‌రెడ్డిగారు జిల్లాకమిటీ నిర్ణయాలను నివేదించారు

అదనపు భూమిశిస్తు వ్యతిరేక సత్యాగ్రహంలో ఈ బ్లాకు నుండి 100 మందిని పంపాలని నిర్ణయించారు గ్రామగ్రామాన డిసెంబరు 15 వ తేదీ నుండి బహిరంగసభలు, గ్రూపు మీటింగులు పెట్టాలని నిర్ణయించి కార్యక్రమ నిర్వహణకు శ్రీయుతులు ఎ సర్వారెడ్డి ఎ నరసింహారెడ్డి కె మల్లారెడ్డిగారలతో కమిటీని నియమించారు

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం

డిసెంబరు 29 న

న్యూఢిల్లీ డిసెంబరు 11

డిసెంబరు 29 వ తేదీ నుండి ప్రధాని నెహ్రూ యింటివద్ద కాంగ్రెసు కమిటీ మూడు రోజులపాటు సమావేశమై భువనేశ్వర కాంగ్రెసు మహాసభను గురించి చర్చించుతుంది

అదనపు శిస్తును ఉపసంహరించాలి

పశ్చిమ గోదావరిజిల్లా రైతుసంఘ తీర్మానం

తాడేపల్లిగూడెం, డిసెంబరు 11

అదనపు శిస్తు చట్టాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ పశ్చిమగోదావరి జిల్లా రైతుసంఘ కార్యవర్గం తీర్మానించింది

ఈ కార్యవర్గ సమావేశం భీమవరం వర్తక సంఘ భవనములో ఇటీవల జరిగింది

స్వాతంత్ర్య సమరములో జిల్లాకో ప్రధాన పాత్ర వహించి వివిధరంగాలలో ప్రజా శ్రేయస్సుకై పాటుబడి రైతు ఉద్యమమునకు, పట్టుకొమ్మగా నిలచిన శ్రీ భూపతిరాజు సుబ్బతాతరాజుగారి మరణమునకు తమ గాఢ సంతాపం వెల్లడిస్తూకార్యవర్గంవారు తీర్మానించారు

మాజీమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు, అధ్యక్షుడు కెన్నెడీల మరణమునకు కూడ గాఢసంతాపమును వెల్లడిచేస్తూ తీర్మానించారు.

పశ్చిమగోదావరిజిల్లా రైతుసంఘ మహాజనసభను త్వరలో తాడేపల్లిగూడెంలో జరుపుటకు అధ్యక్షులకు అధికారమిస్తూ తీర్మానించారు

మానుకోట తా॥లో తక్కావీ వసూళ్లను వాయిదా వేయాలి

బ్లాక్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి విజ్ఞప్తి

మానుకోట డిసెంబరు 10

వరంగల్‌జిల్లా మానుకోట బ్లాక్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎం వెంకటమల్లుగారు క్రింది విధంగా ప్రకటిస్తున్నారు.

వరంగల్ జిల్లా మహబూబాబాద్ బ్లాకులో యీ సంవత్సరం వరిపంటకు దుంప రోగాలు గొట్టపు రోగాలు తగిలి పంట చాలాభాగం దెబ్బతిన్నది, దీనికితోడు అనావృష్టివలన కొన్ని ప్రాంతాలలో పైర్లు యెండిపోయినవి.

ఈ పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం మానుకోట తాలూకాను కరువు ప్రాంతంగా దృష్టికి తీసుకుంది ఒకప్రక్క కరువు పరిస్థితులను గమనించుతూనే, రెండవప్రక్క ప్రభుత్వ అప్పులను రైతులనుండి వసూలుచేయమని ఉత్తర్వులు పంపటం శోచనీయం అధికార్లు అప్పుడే వసూళ్ళకొరకు పూనుకొంటున్నారు ఈ కరువులో కష్టకాలంలోవున్న రైతాంగాన్ని గమనించి తక్కావి వసూళ్లు వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాను

తెలంగాణా ప్రాంత స్వర్ణకార సంఘం ఏర్పాటుకుప్రయత్నాలు

ఖమ్మం డిసెంబరు 11

ఆంధ్రప్రదేశ్ బంగారు వెండి పనివారల మహాసభ సర్వసభ్య సమావేశం గత నవంబరులో విజయవాడలో జరిగినప్పుడు తెలంగాణా ప్రాంత స్వర్ణకారులకు ఇంతవరకు సరియైన కార్యక్రమము అందించలేదని మహాసభ గుర్తించింది 1964 జనవరి 10 వ తేదీ లోపుగా తెలంగాణా తొమ్మిది జిల్లాలలో మహాసభ కార్యక్రమాలు విస్తృతముగా ప్రచారములోకి తెచ్చుటకు వృత్తిపోయిన స్వర్ణకారులకు ప్రత్యామ్నాయవృత్తులు కల్పించుటకు తాలూకాజిల్లా స్థాయిలోస్వర్ణకారులకు నిజంగా ప్రాతినిధ్యం వహించేవారితో తాలూకా జిల్లా కమిటీ లేర్పరచుటకు నిర్ణయించారు ఇట్టి సమావేశములలో రాష్ట్రసంఘ అధ్యక్ష కార్యదర్శులగు శ్రీ నందిపాటి వీరాచార్యులు శ్రీ గానాల రాధాకృష్ణయ్యగారలు పాల్గొంటారు. ఈ పని నిర్వహించుటకు ఆర్గనైజరుగా శ్రీ అనుమూరి గోపయ్యగారిని నియమిస్తూ వారికి తమ సహాయకులను కో-అప్టు చేసుకొనుటకు అధికారముల నిచ్చారు గాన బాధితులయిన తెలంగాణా స్వర్ణకారులు ఇందులో తోడ్పడాలని ఆర్గనైజరు శ్రీ అనుమూరి గోపయ్య (కార్యాలయం రిక్కాబజారు ఖమ్మం), కన్వీనర్లు శ్రీ తాడూరి వెంకటాచారి శ్రీ ఉరిమళ్ళ రామాచారిగార్లు ఒక ప్రకటన చేశారు

రాజమండ్రి కౌన్సిల్ ఉప ఎన్నికలలో నామినేషన్‌లు

రాజమండ్రి డిసెంబరు 9

రాజమండ్రి 27 వ వార్డు కౌన్సిలర్ మాజీ చైర్మన్ శ్రీ బచ్చు సత్యానందం మరణంవల్ల ఖాళీ అయిన జనరల్ స్థానానికి బైఎలక్షన్ సందర్భంలో - ఎలక్షన్ ఆఫీసరు శ్రీ ఠాకూర్ లాల్ నామినేషన్లను స్వీకరించారు దాఖలైన నామినేషన్లను పరిశీలించి అన్ని నామినేషన్లు క్రమంగా వున్నాయని ఆయన ప్రకటించారు

నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు శ్రీయుతులు ఎడాలరామారావు కొవ్విడి సత్యనారాయణ ఎం. సీతారామయ్య బుద్దవరపు సూర్యనారాయణమూర్తి, కొత్త సూర్యనారాయణమూర్తి

(వి వి)

శ్రీ కొన్నిపాటి కోటిలింగంగారి మృతి

పెడన డిసెంబరు 10

బందరు తాలూకా పోలవరం కాపురస్తులు కమ్యూనిస్టుపార్టీ సభ్యులు శ్రీ కొన్నిపాటి కోటిలింగంగారు కొంతకాలంగాజబ్బుతోవుంటూ 7 వ తేదీన చనిపోయారు

వీరు 1940 ప్రాంతం నుండి కమ్యూనిస్టు పార్టీ సానుభూతిపరులు పోలవరం వీవర్సు కో-ఆపరేటివ్ సొసైటీకి ప్రప్రథమఅధ్యక్షులు వీరికి ఇద్దరుకుమార్తెలు ముగ్గురుకుమారులున్నారు వీరి కుటుంబానికి కమ్యూనిస్టుపార్టీ తనగాఢమైన సానుభూతిని తెలిపింది

విద్యార్థి మృతికి సంతాప సూచకంగా కళాశాల మూత

రాజమండ్రి, డిసెంబరు 9

నిన్న అన్నవరం సమీపంలో టాక్సీని లారీ గుద్దుకొన్న ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మరణించిన రాజమండ్రి ప్రభుత్వ కళాశాల పి యు సి విద్యార్థి వెత్సా సుబ్రహ్మణ్యం దుర్మరణానికి తమగాఢసంతాపాన్ని తెలుపుతూ ఈ రోజు ఉదయం కళాశాల విద్యార్థులు ప్రిన్సిపాల్ శ్రీ సంపత్ రాఘవాచారి అధ్యక్షతను సభ జరిపారు. మధ్యాహ్నం సంతాప సూచకంగా కళాశాలను మూసివేశారు,

కాకినాడ జనరల్ ఆసుపత్రిలో టాక్సీ డ్రైవరు సుబ్బారావుకూడా మరణించినట్లు ఈ రోజు మధ్యాహ్నం వార్త అందింది. (వి వి)

ఎటపాక పంచాయతీ అధ్యక్షుని దౌర్జన్యం

భద్రాచలం డిసెంబరు 10

తనకు ఓటుచేయలేదని ఎటపాక పంచాయతీ అధ్యక్షుడు పాటి చినవెంకటేశ్వరరావు నలజాల బుచ్చయ్య మరికొంతమంది కాంగ్రెసువారు భద్రాచలం తాలూకాలో డిసెంబరు 5 వ తేదీన మర్కం రాజులు అనే గంగవరం గ్రామస్థునిపై దౌర్జన్యం జరిపారు అర్థరాత్రి గంగవరం గ్రామం వెళ్లి నిద్రించుచున్న అతనిని బలవంతముగా లాక్కొనివచ్చి చినవెంకయ్య ఇంట్లోకట్టివేసి విపరీతముగా కొట్టి రెండు నెలల క్రితం జరిగిన దొంగతనం అతనిమీద మోపి అతన్ని అరెస్టు చేయించారు అతను నిర్బంధంలో వుండగా అతని తండ్రి పోలీసులకు రిపోర్టు యిచ్చుకున్నారు విడుదల అయిన తరువాత గాయపడిన రాజులుకూడా పోలీసులకు రిపోర్టుయిచ్చుకున్నాడు ఇంతవరకూ ముద్దాయిలను ఎవరినీ పోలీసులు అరెస్టు చేయలేదు పైగా గాయపడిన రాజులుకు పోలీసులు వైద్యసహాయం కూడా చేయించలేదు అధ్యక్షునికి మిగతా నేరస్థులకు వత్తాసుగా చౌదరి రామిరెడ్డి, సుందర్రావు, కాపు పోలీసు అధికారుల వద్దకు వెళ్ళి కేసు రికార్డుచేయకుండా చేస్తున్నారు అధ్యక్షుడు, వీళ్ళ రౌడీ ముఠా పోలీసుల అండతోను పై కాంగ్రెసు అండతోను ప్రజలవయిన, ప్రత్యక్షంగాను పరోక్షంగాను విచ్చలవిడిగా దౌర్జన్యములు జరుపుచున్నారు. ఇప్పటికి యీ ఎటపాక ఏరియాలో యిదే విధంగా ముగ్గురు వ్యక్తులను కట్టివేసి దౌర్జన్యములు చేసినారు దౌర్జన్యము జరిపిన వారిలో కొందరు పాత దొంగతనం నేరస్తులు కూడావున్నారు ప్రజల భద్రత కొరకు ప్రభుత్వంతగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు (వి వి)



మద్రాసులో డిసెంబరు 22 న కుస్తీ పోటీలలోపాల్గొననున్న శ్రీ అజిత్ సింగ్

మంగళగిరిలో వైజ్ఞానిక ఆటల పోటీల నిర్వహణ

మంగళగిరి డిసెంబరు 12

గుంటూరుజిల్లా మంగళగిరి శ్రీ యువజన విజ్ఞాన అభ్యుదయ సమితి, శ్రీ అభ్యుదయ నాట్యమండలుల ఆధ్వర్యమున శ్రీ సంగాపు రామకోటేశ్వరరావు స్మారక వైజ్ఞానిక ఆటలపోటీలు మంగళగిరిలో జనవరి 10, 11, 12 13 తేదీలలో జరుగుతాయి ఆంధ్రప్రదేశ్‌కు చెదుగుడు పోటీలు జరుగుతాయి కృష్ణా గుంటూరుజిల్లాలకుమాత్రమే నాటికలు ఏకపాత్రాభినయ పోటీలు పరిమితం

ప్రవేశరుసుములు: చెదుగుడు రు 6 నాటిక రు 5 ఏకపాత్రాభినయము రు 3 లు.

పోటీలలో పాల్గొనువారు జనవరి 1 వ తేదీలోగా దరఖాస్తులు ప్రవేశరుసుముతోసహా కార్యదర్శి యువజన విజ్ఞానాభ్యుదయసమితి, మంగళగిరికి పంపవలెను

వైరా నాటకపోటీలు వాయిదా

వైరా డిసెంబరు 11

ఖమ్మం జిల్లా వైరాలో జనవరిలో జరుగనున్న 5 జిల్లాల నాటక, నాటిక పోటీలు అనివార్య కారణాలవల్ల వాయిదా పడినవని స్థానిక నటరాజ నాట్యమండలి కార్యదర్శి ప్రకటిస్తున్నాడు.

మద్దికెరలో మరొక కాంగ్రెసువాది రాజీనామా

మద్దికెర డిసెంబరు 10

కర్నూలు జిల్లా మద్దికెరగ్రామంలో కాంగ్రెసు ప్రాథమిక సభ్యుడు శ్రీ వై లక్ష్మినరసయ్యగారు రాజీనామాచేస్నారు ఈ మధ్య ముమ్ముందు కమ్యూనిస్టుపార్టీతో సహకరించ దలచినట్లు ఆయన తన రాజీనామాలో ప్రకటించారు

లారీప్రమాదంలో మృతి

హనుమాన్‌జంక్షన్ డిసెంబరు 10

నిన్న ఉదయం 10 గంటలకు జి యన్ టి రోడ్డుపై బొమ్ములూరు గ్రామ పరిసరంలో బొమ్ములూరు వాస్తవ్యుడు బ్యాంకు గుమస్తా శ్రీ రావర్ల సత్యనారాయణ లారీ ప్రమాదం వలన వెంటనే మరణించాడు లారీ ఆగకుండా పారి పోయింది. (వి వి)

కమ్యూనిస్టులపై, వారిఓటర్లపై భద్రాచలం తాలూకా పోలీసుల, కాంగ్రెస్ వాదుల దౌర్జన్యాలు

భద్రాచలం డిసెంబరు 8

ఖమ్మంజిల్లా భద్రాచలం తాలూకాలో పంచాయతీ ఎన్నికలు జరిగినప్పుడు దొడ్డిదారిన బ్లాకులను గెలిచి అధికారములోనికి వచ్చిన కాంగ్రెసువారు ఇప్పుడు భద్రాచలం బ్లాకులో తమ ఇష్టం వచ్చినట్లు అధికారం చలాయిస్తున్నారు పంచాయతీ సమితులలో అధికారము సంపాదించామనే ధీమాతో తమకు ఓట్లువేయని ప్రజలపైన, కమ్యూనిస్టు కార్యకర్తలపైన తప్పుడు కేసులు బనాయించుచున్నారు

ఈ దౌర్జన్యాలపై అధికారులకు తెలియజేస్తే అధికారపార్టీకి లొంగక తప్పదనీ మీది న్యాయమయినా మేము మీకు చేసే సహాయం లేదని పోలీసు అధికారులు తమ నిస్సహాయతను వెల్లడించుచున్నారు.

ఈ సెప్టెంబరు 31 వ తేదీన గుండాల గ్రామ సహకార సంఘ ఎన్నికల దగ్గర నుండి వీరి చర్యలు పరాకాష్ఠనందు కొన్నవి ఆరోజు సొసైటీ ఎన్నికల్లో భద్రాచలం యువజన కాంగ్రెసుముఠా ఎం ఆర్ కె చౌదరి పై వి శివశాస్త్రి నాయకత్వాన కొంతమంది పంచాయతీ అధ్యక్షులు, సుమారు 30 మంది యువజన కాంగ్రెసు ముఠా వారు వీరుగాక మరికొంతమంది గ్రామ కాంగ్రెసువారు ప్లానుప్రకారం భద్రాచలం తిరిగి వచ్చుచున్న డివిజన్ కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీయుతులు టి వి ఆర్ చంద్రం బి చంద్రరావు బి భూపతిరావు కర్నిపేట గార్లను గుండాలకు ఒకవద్ద [illegible] జరిపారు అప్పుడు శ్రీ చంద్రంగారికి కొద్దిలో ప్రమాదం తప్పింది సమీపంలోనున్న సొసైటీ ఎన్నికలు పై దౌర్జన్యమును ఆనాడు ఆ రోజు సబిన్‌స్పెక్టర్ అప్పలాచారి కాంగ్రెసు కొమ్ముకాచి లంచము కాజేసి కమ్యూనిస్టులను, వీరికి సాక్ష్యము వచ్చినవారిని మొత్తం 13 మందిని అక్రమంగా అరెస్టుచేసి కేసు పెట్టారు

డిసెంబరు 8 వ తేదీన ఎర్రబోరు గ్రామ కమ్యూనిస్టు కార్యకర్త అయిన పుల్లా కన్నయ్యను భద్రాచలం తాతగుడి సమీపంలో అన్నెం వెంకట్రామయ్య అనవసరంగా కర్రతో కన్నయ్య తలపైన బాయిగుపాటు కొట్టినాడు బూతులు తిట్టాడు మరల ఎప్పటికైనా చంపుతానని హెచ్చరించినాడు ఈవిషయంపై రిపోర్టు యివ్వగా మీరు చెప్పేది న్యాయమే అయినా అధికారపార్టీ మాట వినక తప్పదని మీకు సహాయం చేయలేమని పోలీసు అధికారులు తెలియజేశారు

(కాంగ్రెసు కార్యకర్త అయిన ఇదే వెంకట్రామయ్య డిసెంబరు 7 వ తేదీ ఉదయం పురుషోత్తపట్నం గ్రామస్థుడు రాయిపాటి వెంకటేశ్వర్లు అనే అతనిని బిసిక తీసుకొని తలపయిన కొట్టినాడు ఇతను వెంకట్రామయ్యకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినాడనే కోపంతో ఎదుర్కొనరావు ఎట్టుకొనగా వెంకట్రామయ్య కొట్టినాడు ఈ విషయం భద్రాచలం పోలీసువారికి రిపోర్టు యిచ్చుకున్నారు

ఈ విధంగా రాబోయే పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఒక ప్లాను ప్రకారం యీ కాంగ్రెసు గూండాలు కమ్యూనిస్టులకు ఓట్లువేసిన ప్రజలపైన కమ్యూనిస్టు కార్యకర్తలపైన దాడులు జరుపుచున్నారు

ప్రజలకు రక్షణ లేకుండా పోతున్నది ఇదే పరిస్థితి జరిగితే రాబోయే పంచాయతీ ఎన్నికల్లో తమకు విజయము తథ్యమని వీరు బహిరంగంగా ప్రచారం చేయుచున్నారు

ఎం ఆర్ కె చౌదరి వకీలు. ఈయన గత నెల 14 వ తేదీన యువజన కాంగ్రెస్ సభలో వుపన్యసించుతూ కమ్యూనిస్టులను కొట్టండి చంపండి ఎక్కడకనపడితే అక్కడ కాల్చివేయండి ప్రభుత్వం మనది ఎవరికీ భయంలేదు నేనున్నాను కోర్టు వ్యవహారం చూస్తాను అంటూ తన యిష్టం వచ్చినట్లు ఉపన్యసించాడు. ఇదే చౌదరి గత అక్టోబరు 20 వ తేదీన జాతీయసమైక్యతాదినం జరిపే రోజున ప్రభుత్వ హైస్కూలు బహిరంగ సభలో యిలాగే కమ్యూనిస్టులను చంపండి కాల్చండి అంటూ వేదుపుడుగులు అని అంటూ అసభ్య ప్రసంగం చేయుచుండగా సభకధ్యక్షత వహించిన ఖమ్మంజిల్లా సెషన్సు జడ్జి శ్రీ గోవిందరాజులుగారు మందలించి సభలో యీ లాంటి ప్రసంగం చేయకూడదన్నారు ఈ విధంగా చౌదరి, కాపు వి గ్రామములకోసయి రెచ్చగొట్టే ఉపన్యాసాలు చేయుచూ ప్రజలను రెచ్చగొట్టుచున్నారు

ఈ యువజన కాంగ్రెసు ఈ ప్రాంతములో సాధాయిబట్టి పెట్టిన వారు నెలకు యింత అని వంతుల కొలది ముట్ట చెపుతూ వున్నారు ఈ విధంగా పోలీసులు, యువజన కాంగ్రెసువారు ఏకమయి వ్యవహారం చేస్తున్నారు. (వి వి)

యువజన సంఘ నిధికి యువజన సంఘ సభ్యుల శ్రమదానం

కణితూరు, డిసెంబరు 10

శ్రీకాకుళం జిల్లా కణితూరు యువజన సంఘం నుండి 20 మంది యువకులు బయలుదేరి 2 ఎకరాలు వరికోత కోశారు అందువల్ల వచ్చిన కూలి 60 కుంచాలు ధాన్యం రాగా అవి తాలూకా యువజన సంఘానికి నిధిగా చెల్లించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంఘ సభ్యులు శ్రీ పైల వాసుదేవరావుగారు పాల్గొన్నారు

విశ్వనాధపురంలో

శ్రీకాకుళం జిల్లా ప్రతాప విశ్వనాధపురం యువజన సంఘ సభ్యులు 20 మంది సంఘ నిధికి వరికోతకోశారు వచ్చిన 20 కుంచాల ధాన్యం యువజన సంఘానికి యిచ్చారు.

కణితూరు యువజన సంఘ సమావేశం

కాశీబుగ్గ డిసెంబరు 10

శ్రీకాకుళంజిల్లా టెక్కలి తాలూకా కణితూరు యువజనసంఘం సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది రాష్ట్ర సంఘ కార్యదర్శి శ్రీ చౌదరి తేజేశ్వరరావు జిల్లా సంఘ నాయకులు శ్రీ పైల వాసుదేవరావుగారలు హాజరయ్యారు అఖిలపక్ష కమిటీ పిలుపు నందుకొని సత్యాగ్రహంలో పాల్గొనుటకు సమావేశంలో ఆమోదించారు. తరువాత శ్రీ పాలకలస కామరాజు (అధ్యక్షులు) గా కార్యవర్గం ఎన్నికయింది

విశ్వనాధపురం

శ్రీకాకుళంజిల్లా టెక్కలి తాలూకా ప్రతాప విశ్వనాధపురం గ్రామంలో యువజన సంఘ సమావేశం జరిగింది సమావేశమునకు శ్రీ కవిటి శంకరరావుగారు అధ్యక్షత వహించారు అదనపుశిస్తుల బిల్లుకు వ్యతిరేకంగానూ బంజర్లు పేదలకు పంచాలనీ కోరుతూ రాష్ట్ర వ్యాపితంగా జరుగనున్న సత్యాగ్రహంలో పాల్గొనడానికి యువకులంతా తమ సంసిద్ధతను తెలియజేశారు తరువాత శ్రీ మజ్జి జానకిరామయ్య అధ్యక్షులుగా కార్యవర్గంఎన్నికైంది

ఏలూరు హిందీప్రేమీమండలి సమావేశం

ఏలూరు డిసెంబరు 10

ఏలూరు హిందీ ప్రేమీమండలి సర్వసభ్య సమావేశం హిందీ మహా విద్యాలయంలో 10 వ తేదీన జరిగింది సభకు శ్రీ శీర్ల బ్రహ్మయ్యగారు అధ్యక్షత వహించారు కార్యదర్శి శ్రీ విన్నకోట వెంకటేశ్వరరావు వార్షిక నివేదికను చదివారు 1963 జమా ఖర్చులు 1964 బడ్జెట్టు ఆమోదించబడినవి.

1964 వ సంవత్సరానికి ఈ దిగువవారు ఏకగ్రీవంగా ఎన్నుకొనబడ్డారు శ్రీ శీర్ల బ్రహ్మయ్య అధ్యక్షులు; డా॥ దుగ్గిరాల రాజశేఖరరావు శ్రీ పాముదుల వెంకటేశ్వరరావు గార్లు ఉపాధ్యక్షులు; శ్రీ విన్నకోట వెంకటేశ్వరరావు ప్రధానకార్యదర్శి శ్రీ వందకర్ల వెంకటేశ్వరరావు సహాయ కార్యదర్శి; మరికొందరు సభ్యులు

దక్షిణభారత్ హిందీ ప్రచారసభ (ఆంధ్ర) కు ప్రతినిధులను ఎన్నుకొన్నారు.

జనగామ హిందీ ప్రేమీమండలి సమావేశం

జనగామ, డిసెంబరు 10

వరంగల్ జిల్లా జనగామ హిందీ ప్రేమీ మండలి సర్వసభ్య సమావేశం 8 న శ్రీ పెద్ది నారాయణగారి అధ్యక్షన జరిగింది, మండలి కార్యదర్శి గౌరిపెద్ది రామకృష్ణారావు 13 వ వార్షిక నివేదికను సమర్పించారు 1963 ఆదాయ - వ్యయములు 1964 ఆదాయ - వ్యయ అంచనాలు ఆమోదింపబడినవి ఈ దిగువ నుదహరించిన వారి 1964 సంవత్సర కార్యనిర్వాహక వర్గముగా ఎన్నికయ్యారు

శ్రీ చందా యాదగిరి అధ్యక్షులుగా కార్యవర్గం ఎన్నికయింది కోశాధిపతి ఎల నర్సింహులు కార్యదర్శి గౌరి పెద్దిరామకృష్ణారావు సహాయ కార్యదర్శులు సయ్యద్ అన్వరులా శ్రీ పై పెరుమాళ్లయ్యగార్లు, సభ్యులు శ్రీ వి నరహరిస్వామి శ్రీ బి మత్స్యగిరి శ్రీ జి రామకృష్ణారెడ్డి, శ్రీ కె కుమారస్వామి శ్రీ కాచం శివయ్య శ్రీ మారం లక్ష్మినారాయణ శ్రీ ని హనుమంతరావు శ్రీ బి యస్ యస్ శాస్త్రిగార్లు దక్షిణ భారత హిందీ ప్రచారసభ (ఆంధ్ర)కు ప్రతినిధులకుకూడా ఎన్నికయ్యారు

ఏజెన్సీ ప్రాంతంలో మూడింతలు పెరిగిన శిస్తు:

పాతశిస్తుకు సెస్సులులేకపోగా కొత్తశిస్తుకు సెస్సుచేర్పుదల

పాలకొండ డిసెంబరు 11

శ్రీకాకుళం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో అదనపు భూమిశిస్తు చట్టంవలన మూడింతలు శిస్తుపెరిగింది పైగా ఈశిస్తుకు సెస్సుకూడా కలిసింది అతితక్కువ జీవనప్రమాణాలుగల ఈ వెనుకబడినప్రాంతాల రైతులు ఇంతింత మొత్తాలనుచెల్లించలేనిఫలితంగాప్రస్తుతం ఏజెన్సీలో దౌర్జన్యంగా అధికారులవల్ల పంటపొలాలే జప్తు కాబడుతున్నాయి

ప్రభుత్వం గిరిజనులకు ప్రత్యేకించి సహాయం చేయుటకు బదులు అదనపుభూమిశిస్తు శాసనం ప్రకారము 100 కి 100 పాళ్ళుగాక 100 కి 400 పాళ్ళు యేజెన్సీ ప్రాంతంలోని గిరిజనులపై భారంపడినది ప్రభుత్వం యే శాసనమువేసినను యేజెన్సీకి ప్రత్యేకించి ఒక జి ఓ ద్వారా అమలు జరపవలసియున్నది అయినప్పటికి అదనపు భూమిశిస్తు శాసనము ప్రత్యేకమైన జి ఓ లేకుండానే అమలు జరపుట వలన 1972 వసలీకి గిరిజనులపై విపరీతమైన శిస్తు భారము పడింది.

వల్లపు ప్రాంతమునకు ఏ శాసనము వర్తించినప్పటికీ యేజెన్సీలో వర్తించుటలేదని అనుభవములో ఎన్నియో ఋజువు లున్నవి తాలూకా తహశీలుదారు రెండవ తరగతి మేజిస్ట్రేటుగాను జిల్లా మున్సబుగాను సబ్‌రిజిష్ట్రారుగాను యేజెన్సీకి వ్యవహరించుచున్నారు ఆ విధముగానే మద్యపాన నిషేధము కూడ యేజెన్సీలో వర్తించలేదు, మదరాసు స్థానిక సంస్థల శాసనము భూమి సెస్సు విద్యా సెస్సు మినహాయించబడినది. 1940 సం॥ సర్వే సెటిల్‌మెంటు జరిగినప్పుడుగూడా నిర్ణయించిన శిస్తు, ఇన్‌స్టాల్‌మెంటు రెమిషనుగా పది సం॥లో చెల్లించుటకు నిర్ణయించడమైనది 1958 సం॥ ఆంధ్రప్రదేశ్ పంచాయతీసమితి జిల్లాపరిషత్ శాసనముగూడ 1962 కు ప్రత్యేకమైన జి ఓ ద్వారా వర్తించలేదు

ఈ రకమైన వుదాహరణ లున్నప్పటికీ అదనపుశిస్తు శాసనము అమలుజరుపుచున్నారు ఈ క్రింది పాతశిస్తు కొత్తశిస్తు పేర్కొనబడింది.

	పాతది	కొత్తది
మెట్ట :	రూ 0–19	రు. 0–50
పల్లం :	రూ 2–00	రు. 6–00
	3–00	రు 9–00

పాతశిస్తుకు సెస్సులులేవు కొత్తశిస్తుకు సెస్సులు రూ 1 కి రూ 0–37 లు, సమితి, పంచాయతీలు ఏర్పడుటవలన పడినవిమొత్తం కతంపేట ఫిర్కాలో పాతశిస్తు రూ10వేలు, కొత్తశిస్తురూ 32 వేలు. కొత్తశిస్తుకు రూ1కి రూ37న పైన పడినందున మొత్తం శిస్తు సెస్సులు కలిపి రు 43 840 లు ఎడినది పదివేలు కట్టవలసిన గిరిజనులు కొత్త శాసనము ప్రకారము సుమారు 44 వేలు రూపాయలు కట్టవలసి యున్నది. అందుచేత యేజెన్సీలో 1872 వసలీకి శిస్తు బాకీలు వడి యున్నారు రెవిన్యూ అధికార్లు బాకీలు వసూలు జేయుటకు ముమ్మరంగా పండిపోయిన చేలను జప్తులు చేయుచున్నారు గిరిజనుల దగ్గర ప్రస్తుతం డబ్బులేనందున పంటలు నాశనమగు చున్నవి యేజెన్సీలో పరిసాగు చాల స్వల్పము పంటలుకూడా రూ 1 కి 0 6–0 కి మిత్తగల పంటలు పండును స్వల్ప పంటైనప్పటికి ప్రభుత్వంయొక్క సాకిదీకి తట్టుకోలేక స్వల్ప ఖరీదులకు ధాన్యము అమ్మవలసి యున్నది.

గిరిజనులకు చదువు సంధ్య లేనందున వారు ప్రభుత్వమునకు కట్టవలసిన డబ్బుకు రశీదులుండవు. రశీదులు వున్ననూ పట్టా నెంబరుగాని, వసలీగాని, శిస్తు ఎవరముగాని గ్రామాధికారి సంతకముగాని యుండవు మొత్తం యేజెన్సీలో శిస్తులు కట్టినంత రశీదు లుండవు ఈ విషయంపై మెమోరాండం ద్వారా నవంబరు 22 న తాలూకా తహశీలుదారుకు తెలిపారు ఆ సందర్భంలో 1000 మంది గిరిజనులతో రాయబారము వెళ్ళారు గ్రామాధికార్ల చర్యలపై బహిరంగ విచారణ జరపమని రాయబారవర్గం కోరింది. రాయబారవర్గం వెళ్ళిన తరువాత యేజెన్సీలో విరివిగా జప్తులు జరుగుటవలన గిరిజనులు మరింతగా భీతాహం చెందుతున్నారు

తాడేపల్లిగూడెం బెల్లం కమిషన్ వర్తక సంఘం

తాడేపల్లిగూడెం డిసెంబరు 7

పశ్చిమ గోదావరిజిల్లా తాడేపల్లిగూడెం బెల్లం కమిషన్ వర్తక సంఘానికి శ్రీ రామాయణం మునలయ్య అధ్యక్షులుగా శ్రీ ములగపాటి నారాయణరాజు ఉపాధ్యక్షులుగా శ్రీ గుడిమెట్ల వరహాలరెడ్డి కార్యదర్శిగా శ్రీ కోటిపల్లి సత్యన్నారాయణ సహాయ కార్యదర్శిగా శ్రీ గన్నమనీడి నాగేశ్వరరావుగారు కోశాధికారిగా కార్యవర్గం ఎన్నికయింది

గుంతకల్ జట్కా కార్మిక సంఘం

గుంతకల్ డిసెంబరు 10

అనంతపురంజిల్లా గుంతకల్లు జట్కా అసోసియేషన్‌వారు డిసెంబరు 8 వ తేదీన మాజీ శాసనసభ్యులు శ్రీ యం రాజారాంగారి అధ్యక్షతన సమావేశమై జట్కా సంఘాన్ని ఏర్పాటు చేసుకొన్నారు ఆ సంఘమునకు యీ క్రింది వారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు డా కె బి దేవసహాయం అధ్యక్షుడుగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు సంఘనియమావళిని తయారుచేసి రిజిష్టరు చేయించు

గుంటూరులో బంగారు వ్యాపారుల హర్తాళ్

గుంటూరు డిసెంబరు 10

గుంటూరు బంగారు వెండి వ్యాపారులు బంగారు కంట్రోల్‌కు నిరసనగా నేడు హర్తాళ్ జరిపారు.

శాసనమండలిలో ఉపాధ్యాయులు - ఎన్నికల సంఘం సిఫార్సు

భట్లపెనుమర్రు డిసెంబరు 10

జిల్లాపరిషత్ హైస్కూలు హెడ్‌మాస్టర్ శ్రీ సుంకర సూర్యనారాయణగారు యిలా వ్రాస్తున్నారు :

శాసన పరిషత్తులలో ఉపాధ్యాయ ప్రాతినిధ్యము రద్దుచేయవలసినదిగా ఎన్నికల సంఘము భారత ప్రభుత్వమునకు సిఫార్సు చేసినట్లు సెప్టెంబరు 20 వ తేదీన న్యాయశాఖ ఉపమంత్రి శ్రీ బి. మిశ్రా లోకసభలో తెలిపినారు శాసన నిర్మాణ సంస్థలకు ఎన్నికలు నిష్పక్షపాతముగా సక్రమముగా జరిపించుటకై ఎన్నికల సంఘము నేర్పరుపవలెనని రాజ్యాంగ మాదేశించు చున్నది. కాని శాసన సభలలో శాసనపరిషత్తులలో పార్లమెంటులో ఎవరికి ఎట్టి ప్రాతినిధ్యముండవలెనను విషయమున సిఫార్సుచేయుట ఎన్నికల సంఘపు పని కాదు దానికా యధికారము లేదు

శాసనసభలో తీర్మానింపబడిన బిల్లులు వగైరాలు సామాన్య ప్రజల ప్రతినిధులచే చేయబడును కాన వానిని గూర్చి మరల ఆలోచించుటకు మేధావులు, అనుభవజ్ఞులు సభగా శాసనపరిషత్తు యేర్పరుప బడినది. అందు విద్యాధికులకు విజ్ఞానశాస్త్ర, సాంఘికసేవ, సహకార రంగములలో కృషిచేయు వారికి స్థానముండవలెను అన్ని రంగములలో కృషి చేయు వారికి స్థానముండవలెను అన్ని రంగముల లోనికి వలయు నిపుణులను భావిపౌరులను తయారుచేయు ఉపాధ్యాయ ప్రతినిధులందుండు టెంతయు సమంజసము రాజ్యాంగపరిషత్తువారు బాగుగా ఆలోచించియే ఉపాధ్యాయ ప్రాతినిధ్యమును శాసన పరిషత్తులలో నేర్పరచుచూ రాజ్యాంగ శాసనమున పొందుపరచగారు ఆ యేర్పాటినపుడు మార్చ వలసిన పరిస్థితులేమియు రాలేదు అసలు శాసన పరిషత్తుల ఉనికి తప్పనపుడు అందు మేధావులను తయారుచేయు మేధావులైన వుపాధ్యాయుల ప్రాతినిధ్యముండుట అవసరము

'బందెలదొడ్లు పంచాయతీల పరం కారాదు'

అమృతలూరు డిసెంబరు 10

ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగ సంఘ ప్రచార కార్యదర్శి 'గ్రామోద్యోగి' సంపాదకులు శ్రీ పురిపాకసూర్యప్రకాశరావుగారిలావ్రాస్తున్నారు:

గ్రామములలోని పశువుల బందెలదొడ్లు పంచాయతీల పరము చేయాలని ప్రభుత్వం వారు సంకల్పించినట్లు దిన పత్రికలలో ప్రకటించబడినది అనాది నుంచి బందెలదొడ్లు గ్రామ మునసబు నిర్వహణలో నున్నవి బందెలదొడ్లలో పెట్టబడిన పశువులకు వసూలు చేయబడుచున్న జరిమానాలలో [illegible] వంతు కాంపౌండు కీపరు అయిన గ్రామమునసబుకు, 1/10 వంతు స్వీపర్ల (గ్రామసౌకర్లకు) యివ్వబడుచున్నందున స్వల్ప వేతనములతో బాధపడుచున్న గ్రామ సిబ్బందికి అదియొక రాబడిగా యుండేది వేతనాభివృద్ధికి ఆందోళన చేయుచున్న గ్రామాధికార్లకు జీతములు పెంచకపోగా కొద్దో గొప్పో రాబడి లభించే బందెల దొడ్లనుకూడా గ్రామ మునసబుల అధీనములో నుండి ప్రభుత్వము తీసివేయ సంకల్పించుట విచారకరం కనుక ప్రభుత్వమువారు యీ విషయమును పునరాలోచించవలసినదిగా విజ్ఞప్తి చేయుచున్నాను

సంక్షిప్త వార్తలు

శ్రీకాకుళం జిల్లా మందసాసమితి ఉపాధ్యాయ సంఘానికి శ్రీ కె మాధవయ్యగారిని కార్యదర్శి శ్రీ కె భాస్కరరావుగారిని సహాయ కార్యదర్శిగా ఎన్నుకొన్నారు. ఇంత వరకు కార్యదర్శిగా శ్రీ మార్పు బాలకృష్ణమ్మగారికి జిల్లా సంఘ కార్యదర్శిగా బాధ్యతలు పెరిగినందున ఈ ఎన్నికలు జరిగాయి

• • •

భారతీయయాత్రికులమండలి అధ్యక్షులు శ్రీ వి ఆర్ నాయుడు మైసూరు రాష్ట్ర అంతరంగిక మంత్రి శ్రీ ఆర్ యం పాటిల్ తిరుపతి వచ్చిన సందర్భంలో వారికి విందు చేయబడింది ఆ సందర్భమున మంత్రి శ్రీ పాటిల్ పున్నస్తూ హెచ్చుగా ప్రజలకు సేవ చేయుసంస్థ తిరుపతి దేవస్థానం తప్ప దేశంలోమరెచ్చటా లేదన్నారు.

• • •

గుంటూరు వెండి, బంగారు, వస్త్రాలవ్యాపారులు 8 వ తేదీ గుంటూరు షరాబుబజారులో నాలుగువేలమంది పేదలకు అన్నదానముచేశారు.

• •

తిరుమల-తిరుపతి దేవస్థానం కళ్యాణకట్ట మిరాశీ సంఘ సభ్యులకు తిరుమలపై వసతి గృహాలు నిర్మించుటకుగాను దేవస్థానం ఎగ్జిక్యూటివు ఆఫీసరు శ్రీ సి అన్నారావుగారు డిసెంబరు 8 వ శంకుస్థాపన జేశారు

• • •

వరంగలు జిల్లా మానుకోటలో 7 వ తేదీ ఉదయమున పర్వాల ఎరోజని అనే స్త్రీ ఎండ్రిన్ త్రాగి మరణించింది.

• • •

లైసెన్సులేని ఆంప్లిఫయర్ వాడినందుకు తిరుపతిలో ఒక వ్యక్తికి జరిమానా విధించారు

ఆంధ్రప్రదేశ్ విద్యా మహాసభల ఏర్పాట్లు సమాప్తి

విద్యా, ప్రణాళికాశాఖల మంత్రుల ఆగమనం

తాడేపల్లిగూడెం, డిసెంబరు 11

ఆంధ్రప్రదేశ్ టీచర్సు యూనియన్ కార్యవర్గ సమావేశం తాడేపల్లిగూడెం హయ్యర్ సెకండరీ పాఠశాలలో శ్రీ ఎం రామచంద్రరావుగారి అధ్యక్షతను మొన్న సమావేశమైనది. ఆ సమావేశములో ఇంతవరకు మహాసభ విషయమై ప్రకటించిన కార్యక్రమం అంగీకరిస్తూ తీర్మానించారు మహాసభ జయప్రదమగుటకు కార్యక్రమం నిర్ణయించారుకూడా

ఆ సందర్భములోనే పశ్చిమగోదావరిజిల్లా గిల్డు కార్యవర్గ సమావేశంకూడ శ్రీ చేబోలు లక్ష్మణరావుగారి అధ్యక్షతను సమావేశమైనది ఈ సమావేశంలో ఇక్కడ డిసెంబరు 21 22 తేదీలలో జరగబోవు ఆంధ్రప్రదేశ్ విద్యా మహాసభలకు ఇంతవరకు జరిగిన పనిని గూర్చి సమీక్షించారు,

మహాసభలు జయప్రదమగుటకు కార్యకర్తలు చేసిన కృషిని అభినందించారు ఇతర జిల్లాలనుండికూడ పెద్దయెత్తున ప్రతినిధులు వస్తామని తెలియపరుస్తూ వచ్చు వార్తలు కార్యకర్తలను ప్రోత్సాహపరిచాయి

మహాసభకు ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ పి వి జి రాజు ప్రణాళికా మంత్రి శ్రీ చెన్నారెడ్డిగార్లు విద్యాశాఖ డైరెక్టరు మరియు అనేక మంది విద్యాశాఖకు సంబంధించిన ప్రధాన ఉద్యోగులు రాష్ట్రంలోని ప్రముఖ విద్యావేత్తలు వచ్చుటకు అంగీకరించారు అఖిల భారత సెకండరీ టీచర్సు ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఎస్ పి. రాయ్ గారు మహాసభకు అధ్యక్షులుగా వస్తున్నారని విని ఉపాధ్యాయులు ప్రతినిధులుగా వచ్చుటకు వుత్సాహపడుచున్నారు మహాసభ జయప్రదమగుటకు ప్రభుత్వము కూడ శక్తికొలది సహాయ పడుచున్నది మహాసభకు వచ్చు ప్రభుత్వోద్యోగులకు ప్రతినిధులుగా వచ్చు సెకండరీ వుపాధ్యాయులకు మహాసభ జరుగు రోజులు, మహాసభకు హాజరగుటకు ప్రయాణ కాలము డ్యూటీగా పరిగణిస్తూ ప్రభుత్వము జి ఓ. నెం 1439 (విద్యాశాఖ తేది 29-11-1963) ని జారీచేశారు ఈ జి. ఓ. అనేకమంది వుపాధ్యాయులు ప్రతినిధులుగా వచ్చుటకు తోడ్పడినది

కార్యకర్తలు విరివిగావిరాళాలు వసూలుచేస్తున్నారు. ఇది విద్యకు సంబంధించిన చరిత్రాత్మక మహాసభగా ప్రతివారు భావిస్తున్నారు మహాసభకు ఏర్పాట్లు చురుకుగా కొనసాగుతున్నాయి

కావలి డిప్యూటీ కలెక్టర్ వద్దక ఆకలియాత్ర

కావలి, డిసెంబరు

నెల్లూరు జిల్లా - కావలి పట్టణంలో తాలూకాలోనూ ఆహారపదార్థాల కరువు రూపం ధరించిందనీ సేరు బియ్యం రు 1 న పైబడి పుట్టి ధాన్యం రూ 450/- అమ్ముతున్నదనీ విరివిగా చౌకడిపోలు పెట్టాలనీ మంచి బియ్యాన్ని సరఫరా చేయాలనీ కోరుతూ కావలితాలూకా కమ్యూనిస్టుపార్టీ తాలూకా రైతుసంఘం తాలూకా వ్యవసాయ కార్మిక సంఘాల తరపున మొన్న సాయంత్రం కావలి డిప్యూటీ కలెక్టరును ఒక రా వర్గం కలుసుకుని మెమొరాండం సమర్పించారు

సాయంత్రం 3 గంటలనుండి వరంవ పట్టణంలో ఊరేగింపు జరుపుతూ, నినాదా కొంటూ వెళ్లి మెమొరాండం సమర్పి కమ్యూనిస్టుపార్టీ తరపున తాలూకా కార్యదర్శి శ్రీ పి. వి సుబ్బారావు, సంఘం తరపున జిల్లా రైతుసంఘ కా శ్రీ దామా చెంచయ్య వ్యవసాయ సంఘం తరపున శ్రీ షేకు ఖాసిం డిప్యూటీ కలెక్టరుకు తాలూకాలోని వివరించారు వారిచ్చిన మెమొరాండంలో రెండువేల జనాభాకొక చౌక ప్రాతిపదికపై పట్టణంలోని వార్డుల లోనూ, తాలూకాలోని గ్రామాలన్నింట తెరవాలనీ (2) చౌకడిపోలలో బియ్యం రూ పావు 3 రెండుశేర్లు అమ్మాలనీ, (3) కార్డుల పద్ధతిని వసరాలకు సరిపడా బియ్యం సరఫరా లనీ (4) బియ్యం ఎంపకంపై ప్రభు అజమాయిషీ ఉండాలనీ (5) వ్యాపారాన్ని ప్రభుత్వమే చేపట్టాలనీ

మెమోరాండానికి సమాధానం ప్రస్తుతం కావలిలో 6 చౌక డిపోలు మనీ కొన్ని గ్రామాలలోగూడా యింకా అవసరమైనన్ని డిపోలు వెంటనే ఏర్పాట్లు చేస్తామని యింకా డిపోలు కావాలని కలెక్టరుకు వ్రా డిప్యూటీ కలెక్టరు అన్నారు అంతేగాక ప్రాంతపు బియ్యాన్నే సరఫరా చేసే నని, కార్డుల పద్ధతిపై పంపకం చేసే ఎంతవరకు మంచిదో పరిశీలి కూడా అన్నారు. ప్రజా అజమాయిషీ అనేది ఆ పద్ధతిలో గాని, మీరు ఎప్పటికప్పుడు లో ఎత్తి చూపుతూ ప్రభుత్వాధికారుల రిస్తే మీ సహకారాన్ని తప్పక అన్నారు ధాన్యం వ్యాపారాన్ని చేపట్టే విషయం ప్రభుత్వ పాలసీకి సంబంధించినది కనుక వారికి ఆ విషయం చెప్పారు

మొత్తం రాయబారంలో - కా తీవ్రమైన ఆహార కొరత ఏర్పడి మధ్యతరగతి ప్రజానీకం నానా టున్నారని, ప్రభుత్వం సకాలంలో తీసుకొనకపోతే తీవ్ర పరిణామాలు యని తేలింది.

త్వరగా వ్యవసాయోత్పత్తి పెరుగుదలకు గట్టిపునాదులు

లోక్ సభలో ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ డిసెంబరు 11

త్వరితగతిని వ్యవసాయోత్పత్తి పెరగడానికి గట్టిపునాదులు వేసుకున్నామని వ్యవసాయ రంగంలో ఫలితాలు అంత బాగా లేక పోయినప్పటికి దేశంలో వ్యవసాయం అభివృద్ధి చెందిందనీ భవిష్యత్తులో ఇంకా త్వరితగతిని పురోగమించ గలమనీ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు లోక్ సభలో చెప్పారు

(ప్రసంగం తొలిభాగాల నిన్న యిచ్చాము మిగిలిన భాగాలు నేడు యిస్తున్నాం)

ప్రణాళికలోగాని మరే పథకంలోనయినా కాని ప్రారంభంలో అభివృద్ధి తక్కువగానే వుంటుందనీ తరువాత మాత్రమే త్వరితగతిని అభివృద్ధి సాధ్యమవుతుందనీ ఆయన అన్నారు వచ్చే రెండు సంవత్సరాల్లో ప్రణాళికాలక్ష్యాలు ఎక్కువగా సాధించబడగలవని చెప్పారు

గత 50 ఏండ్లకు పైగా భారత దేశంఆర్థిక స్తబ్ధతతో బాధపడిందని దానిని అంత మొందించడంలో ప్రణాళికద్వారా మనం చాలా వరకు కృతకృత్యులమైనామని ఆయన అన్నారు

వ్యవసాయ ఉత్పత్తులలో నూటికి 41 వంతులు ఆహార ఉత్పత్తులో నూటికి 46 వంతులు పారిశ్రామిక ఉత్పత్తిలో నూటికి 14 వంతులు అభివృద్ధిని సాధించామన్నారు విద్యుచ్ఛక్తి రవాణా నీటిపారుదలఅభివృద్ధిలో గణనీయమైన కృషి జరిగిందన్నారు.

ప్రభుత్వమే ఉక్కు పరిశ్రమలు, యంత్ర పరికరాల ఉత్పత్తిఫ్యాక్టరీలను నడపడం చాలా పెద్దదని మసానీలాంటివారు వ్యతిరేకించినప్పటికి మొదటిసారిగా పారిశ్రామికాభివృద్ధికి పునాదులు వేయడం జరిగిందన్నారు

ప్రత్యేకించి సాంకేతిక విద్యా వ్యాప్తిలో ప్రగతిని అభివృద్ధిజరిగిందని జనాభా పెరుగుతున్నప్పటికీ, ప్రజల వినిమయ స్థాయి పెరిగిందనీ అన్నారు

మొదటి ప్రణాళికా కాలంలో మనిషి తలసరి గుడ్డ వాడకం 9 గజాలుండేదని ఇప్పుడు 14 5 గజాలకు పెరిగిందనీ అన్నారు

ఆరోగ్య పథకాలు మంచి అభివృద్ధిని సాధించాయని ప్రారంభంలో 32 సంవత్సరాలుగావున్న మనిషి జీవిత పరిమితి ప్రస్తుతం 40 నుండి 50 సంవత్సరాలకు పెరిగిందని అన్నారు. ఈ అభివృద్ధి గమనార్హమైనదని ఈ మార్పులతో సరితూగగల మార్పులు [illegible]ర దేశాల్లోనూ సంభవించ లేదని [illegible]త్ పురోభివృద్ధికి పునాదులువేయడం [illegible]ందని శీఘ్రగతిని భవిష్యత్ పురోగమనం [illegible]గలదనీ ఆయన అన్నారు ఈ రెండు[న్న]ర సంవత్సరాల పరిస్థితిని పర్యావలోకించే సందర్భంలో దేశ ఆర్థిక రంగంలో తలఎత్తగా తయారైన ఆత్యయిక పరిస్థితిని సభ్యులు [illegible]లోకి తీసుకోవాలని మూడవ పంచవర్ష ప్రణాళిక ఇంతవరకు సాధించిన అభివృద్ధిని పరిశీలించే ముందు ఈ విషయాలన్నింటిని [illegible]లో ఉంచుకోవాలన్నారు

అభివృద్ధిపొందే దేశాలలో ప్రణాళికా [illegible] గురించి మాట్లాడుతూ దేశంలో ప్రతి వ్యక్తికి సాధ్యమైనంతవరకు సమానావకాశాలను కలిగించేందుకు సోషలిస్టు రాజ్యాన్ని స్థాపించేందుకు మనం ప్రణాళిక వేసుకున్నామన్నారు ఇది ప్రజాస్వామ్య పద్ధతిలో కొనసాగాలని తాము కోరుతున్నానన్నారు. నిజమైన ఫలితాన్ని సాధించేందుకు ఎంతకాలం పడుతుందో తాను చెప్పలేనని కాని ప్రస్తుతమున్న [illegible]న సమస్య ఉత్పత్తిని పెంచడమేనని ఉత్పత్తిమాత్రమే ప్రజలకు చాలినన్ని వస్తువు[లు] సరఫరా చేయగలమని ఎంపిణీపై [illegible]ని కేంద్రీకరించగలమని అన్నారు

శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:

భాగ్యం ఎక్కువగా కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకరించడానికి ప్రణాళిక దోహదం చేయదు ఈ కేంద్రీకరణను నిరోధించడానికి ప్రణాళికా సంఘం ప్రభుత్వంకూడ సమర్థవంతమైన చర్యలు తీసుకోలేదు సోషలిస్టు [illegible]నికి విఘాతం కలుగకుండా ప్రభుత్వం ఈ విషయంలో చర్యలు తీసుకోవాలి అని [illegible]

ప్రణాళికా సంఘంయొక్క పాత్రను బలపరుస్తూ దాని కృషిని అభినందించారు ప్రణాళికా సంఘం లేకుండా దేశం ఇంతవరకు సాధించిన అభివృద్ధి సాధ్యమై ఉండేది [కా]దన్నారు ప్రణాళికా సంఘం అత్యవసర[ం] అది లేనిదే మనం పురోగమించలేమనీ [చె]ప్పారు గతంలో ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడుగా శ్రీ నందా చేసిన సేవను కొనియాడుతూ కొత్త ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతాను ఆహ్వానించారు

ప్రధానమంత్రి ప్రణాళికను జాతీయ ప్రణాళిక అని చెప్పడాన్ని స్వతంత్రపార్టీనాయకుడు రంగా వ్యతిరేకించడాన్ని ప్రస్తావిస్తూ ప్రణాళిక పట్ల రంగావ్యతిరేకం జగమెరిగిన దేనన్నారు ప్రణాళికను దేశమూ పార్లమెంటూ ఆమోదించిన దీనిపట్ల స్వతంత్రపార్టీ మసానీలు వ్యక్తపరుస్తున్న వ్యతిరేకతను ప్రజలెవరూ అభినందించరనీ ఆయన అన్నారు.

ప్రణాళిక స్థూల విధానాలను ఆయన బలపరుస్తూ వ్యవసాయాన్ని గురించి కీలక పరిశ్రమను గురించి నొక్కి చెబుతూ స్వాతంత్ర్యానికి పూర్వం రోజుల్లో దేశంలోని ప్రఖ్యాత పారిశ్రామికులే బొంబాయి ప్రణాళికను రూపొందించారు దీనిలో కీలకపరిశ్రమల ప్రాధాన్యాన్ని గురించి నొక్కి చెప్పారని ప్రస్తుత ప్రణాళికలో కీలక పరిశ్రమ గురించి నొక్కిచెప్పినందుకు, పారిశ్రామిక వేత్తలతో సంబంధాలున్న మసానీలాంటి వారే వ్యతిరేకించడం ఆశ్చర్యకరమని అన్నారు. కీలక పరిశ్రమలు లేకుండా దేశం పారిశ్రామికవంతంగా ముందుకు పోలేదన్నారు వ్యవసాయ ఉత్పత్తులను పెంపొందించడానికి సభ్యులు చేసిన సూచనలను ప్రభుత్వమూ ప్లానింగ్ కమిషను జాగ్రతగా పరిశీలిస్తుందని హామీ యిస్తూ వ్యవసాయ రంగంలో ఇబ్బందులను తొలిగిస్తామన్నారు ఏమైనప్పటికీ వ్యవసాయ రంగంలో వచ్చిన వైఫల్యాలకు తాను ఆందోళన చెందుతున్నానన్నారు

ప్రయివేటు రంగం విపరీతంగా అభివృద్ధి చెందిన విషయాన్ని గుర్తుచేస్తూ గతంలో కంటే మిన్నగా ఇది పుంజుకుందని చెప్పారు.

స్వతంత్రపార్టీనిగురించి ప్రస్తావిస్తూ స్వేచ్ఛా వ్యాపారం ఆ వర్గాల అభివృద్ధే స్వతంత్రపార్టీ విధానమన్నారు లక్షలాది మంది నిరుద్యోగులుగాను ఆదాయం లేకుండాను ఉన్న దేశం యొక్క నిజమైన అవసరాలను ఈ స్వేచ్ఛా వ్యాపారశక్తులు తీర్చలేవన్నారు ప్రస్తుత అవసరాలపై కొంతమేరకు ఈ స్వేచ్ఛావ్యాపార ప్రభావం ప్రసరించినా భవిష్యత్తు అవసరాలపై ఇది ప్రతిబింబించలేదని అన్నారు

ప్రస్తుతం మనం సాంఘిక వ్యవస్థలో త్వరితగతిని మార్పులు రావాలని కోరుకుంటున్నామని ఈ స్వేచ్ఛావ్యాపారం దీనినిసాధించలేకపోగా చివరకు సాంఘిక విపత్తును తెచ్చిపెడుతుం దన్నారు

ప్రణాళికకు గాని ఏ అభివృద్ధిపథకానికి గాని అవరోధంగా తయారైన సాంఘిక అలవాట్లపై మనం పోరాటం సాగించాలన్నారు ఇవి చాలావరకూ మార్పు చెందుతున్నాయని అయితే 450 మిలియన్ల ప్రజల సాంఘిక అలవాట్లను మార్చడం చిన్నపనేమీకాదన్నారు

ఈ సందర్భంలో సమస్యలు పరిష్కరించడానికి ప్రణాళిక మూలంగా చాలా కృషి జరిగిందని దీనిలో కొంతవరకు జయప్రదమైందని చెప్పారు

ఈ సందర్భంలో ప్రజా సోషలిస్టుసభ్యుడు శ్రీ హెచ్ వి కామత్ జోక్యం కలిగించుకుంటూ సమర్థవంతమైన పరిశుభ్రమైన పరిపాలన నెలకొనవలసిన అవసర ముందన్నారు

దీనిపై శ్రీ నెహ్రూ ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ దీనితో తాను పూర్తిగా ఏకీభవిస్తానన్నారు అయితే భారతదేశంలో అవినీతిని గురించి మాట్లాడే దానిలో కొంత అతిశయోక్తి ఉందన్నారు (ఈ మాటలనగానే ప్రతిపక్ష సభ్యులు లేదు లేదు అని కేకలు వేశారు)

ఈ అవినీతి నిర్మూలనకు మనశక్తి సామర్థ్యాలనన్నింటినీ వినియోగించాలన్నారు. ఈ సమస్యను అమెరికాలో జరుగుతున్న దానితో పోల్చాలని సభ్యులను కోరారు ఈ విషయములో తాను అనేక దేశాలను ఉదహరించగలనన్నారు

రామసేవక్ యాదవ్ (సోషలిస్ట్) ఇతర దేశాల్లో కూడ అవినీతి ఉన్నదంటూ ప్రధానమంత్రి భారతదేశంలోని అవినీతినిసమర్థిస్తున్నారన్నారు

శ్రీ నెహ్రూ తాను దానిని సమర్థించడం లేదని ప్రణాళికను గురించి దేశంలో జరుగుతున్న అభివృద్ధిని గురించి దేశ ప్రజలలో నిస్పృహ వాతావరణాన్ని కలిగించడమే సభ్యులు కోరుతున్నారని తాను అంటున్నానని అది అంత మంచిదిగాదని అన్నారు

మనం గొప్ప లక్ష్యాలను స్వీకరించామని దానికి ప్రజలతోడ్పాటు సానుభూతిఅవసరమనీ అన్నారు దేశంలో నిస్పృహను కలిగించినట్లయితే గౌరవనీయసభ్యులే నిస్పృహకు లోనైనట్లయితే వారు ఇతరులను ఉత్సాహపరచలేరని అన్నారు తమ నిరుత్సాహదృష్టిని విడనాడాలన్నారు దేశాన్ని ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్య దారిద్ర్యం స్వల్పాదాయం అనీ వాటిని ఎదుర్కోవాలనీ అన్నారు

ఇతర దేశాలతో పోల్చి చూసినప్పుడు మన దేశాలలో తలసరి ఆదాయం చాలా తక్కువగా ఉన్నమాట యదార్థమేననీ దీనికి కారణం మనం దానినిలా తక్కువస్థాయిలో ప్రారంభించడం పాతబడిన భావాలు ఇతర అలవాట్లు ఈ మార్గంలో అవరోధంగా నిలవడమేననీ వాటిని మనం మార్చుకుంటున్నామనీ ఈ మార్పుశీఘ్రగతిలోనే సాగుతూ వుందని ఆయన అన్నారు

దానినుండి మనం నేర్చుకున్న గుణపాఠాలు ప్రణాళికా సాంకేతిక వ్యవస్థను పథకాల అమలును పటిష్ఠం చేయాలని అప్పుడే ప్రణాళికను ముందుకు తీసుకొని పోవడానికి సాధ్యమౌతుందని ఆయన అన్నారు

జనాభా నియంత్రణ సమస్యను గురించి ప్రస్తావిస్తూ ఈ విషయంలో భారతదేశం కొంతవరకు సాధించిందనీ అందువలన ఈ మహాసభను ఇక్కడ ప్రారంభించడం జరిగిందన్నారు (ఆసియా జనాభా మహాసభను నిన్న యిక్కడ ప్రధాన మంత్రి ప్రారంభోత్సవం చేశారు)

కుటుంబ నియంత్రణను గురించి ప్రస్తావిస్తూ దీని విషయంలో జరిగిన కృషి సంతృప్తికరంగానే వుందన్నారు అనేక సంవత్సరాల తరువాతగాని దీని విజయాన్ని గుర్తించలేమని చెప్పారు

వ్యవసాయాభివృద్ధికి ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టామని గ్రామీణ పేదరైతాంగం అభివృద్ధికికృషిచేయాలని వారికి వ్యవసాయోత్పత్తి పెంచడానికి ఉత్సాహం కలిగించే విధంగా ఏదో ఒక పద్ధతి ప్రవేశపెట్టా లన్నారు

వ్యవసాయం పశుపోషణ మీద ఆధారపడి వుందని దానిని పెంపొందించేందుకు కృషిచేయాలని అన్నారు

తన ఉపన్యాసాన్ని ముగిస్తూ ప్రణాళిక లేకుండా మనం నిజమైన అభివృద్ధిని సాధించలేమని ఈ విషయాన్ని సభ్యులందరూ దృష్టిలోకి తీసుకోవాలని, ప్రజలలో నమ్మకాన్ని ఉత్సాహాన్ని కల్పించడానికి పూనుకోవాలని విజ్ఞప్తి చేశారు

ప్రణాళిక అమలు జరుగుతున్న తీరుపై లోక్ సభలో పలువురి విమర్శ

న్యూఢిల్లీ డిసెంబరు 11

ప్రణాళిక మధ్యంతర సింహావలోకనంపై నేడు లోక్ సభలో చర్చ తిరిగి కొనసాగింది శ్రీ పి సి బారువా (కాంగ్రెస్ - అస్సాం) మాట్లాడుతూ అన్ని రంగాలలోను ఉత్పత్తిని పెంచడమే ప్రధాన లక్ష్యంగా ఉండాలన్నారు. అస్సాంలో వరదల సమస్యకు ప్రాధాన్యం ఇచ్చి అవసరమయితే [illegible] సంస్థల సహాయం తీసుకొని పరిష్కారం సాధించాలన్నారు

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ యన్ జి రంగా ప్రసంగిస్తూ తను పార్టీ ప్రణాళికలకు వ్యతిరేకం అనడం సరికాదన్నారు రాజ్యాంగ చట్టం హామీ ఇస్తున్న స్వేచ్ఛావ్యాపారం పరిమితుల్లో ప్రణాళికల ద్వారా వ్యవసాయం పరిశ్రమలు హెచ్చుతగ్గులు లేకుండా అభివృద్ధి పొందాలనేదే తమ పార్టీ లక్ష్యమన్నారు పంచవర్ష ప్రణాళికలను రూపొందించడంలో ప్రతిపక్షాలకేమీ పాత్ర లేదు కాబట్టి అవి జాతీయ ప్రణాళికలు కావన్నారు

వ్యవసాయ సరుకుల ధరలను నిర్ణయించడానికి త్వరలోనే ఒక సంఘాన్ని నియమించాలని శ్రీ విభూతిభట్టాచార్య (కాం - బీహార్) అన్నారు.

శ్రీ బాకరలి మీర్జా (కాం-ఆంధ్ర) మాట్లాడుతూ ఉత్పత్తి పెరుగుతూనే ఉన్నట్లయితే ఐశ్వర్యం కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమయినా తనకు భయంలేదని ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి నిన్న అన్నమాటలేగనుక ప్రభుత్వ విధానమయినట్లయితే, ఆ విషయం స్పష్టంచేయాలన్నారు

కిందినుండి ప్రణాళిక అమలు జరగకపోతే వ్యవసాయ ఉత్పత్తి పెరగదని శ్రీ కాశీరామ్ (ఇం-రాజస్థాన్) అన్నారు

శ్రీ యచ్ యన్ భంజ్ దేవ్ (కాం - ఒరిస్సా) మాట్లాడుతూ రవాణా పరిశ్రమలో పోటీలు లేకుండా చేయడంకోసం అన్ని రాష్ట్రాల్లోనూ ఒకేలాంటి పన్నుల విధానం అవసరమన్నారు

శ్రీ వెంకటసుబ్బయ్య (కాం - ఆంధ్ర) మాట్లాడుతూ రైతులకు సహాయం చేయడానికి ఆచరణలో కొన్ని చర్యలు తీసుకోనకుండా ఉన్నంతకాలమూ వ్యవసాయ ఉత్పత్తి దెబ్బ తింటూనే ఉంటుందని హెచ్చరించారు మద్య నిషేధం ఘోరంగా విఫల మయిందన్నారు అటువంటి దానిని రద్దు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోనందువల్ల రాష్ట్రంలో సారా దుకాణాల వేలంపాట జరుగుతున్నదనీ ఇది మద్యనిషేధం విధానానికి విరుద్ధ మయినా ఆర్థికవనరులకోసం అలా చేయక తప్పడం లేదనీ అన్నారు

దేశ ఆర్థికరంగంలో ప్రభుత్వరంగమే ప్రధానమైనదని ప్రధానినెహ్రూ అన్నప్పటికీ వాస్తవంలో ప్రభుత్వపు విధానాలు ప్రయివేటు రంగం బలపడడానికే తోడ్పడుతున్నాయని శ్రీ నాథ్‌పాయ్ విమర్శించారు

ధనం కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమైనా తనకు భయంలేదని ఆర్థికమంత్రి అనడం వింతగా ఉన్నదన్నారు ఇలా అనడం దొంగ వ్యాపారులకు పచ్చజెండా చూపడమే అని విమర్శించారు

పట్టణాల్లో నిరుద్యోగమూ పల్లెల్లో పాక్షిక నిరుద్యోగమూ విపరీతంగా పెరుగుతున్నవనీ దీనిని అరికట్టకపోతే త్వరలో దేశంలో తీవ్ర పరిస్థితి ఏర్పడగలదనీ ఆయన హెచ్చరించారు

శ్రీ సి ఆర్ బసప్ప (కాం-మైసూర్) మాట్లాడుతూ ప్రణాళికను అమలు జరుపడం లోపభూయిష్టంగా ఉండటంవల్ల తీవ్రపరిస్థితి ఏర్పడిందన్నారు

ప్రణాళిక సరిగా అమలు జరగకపోవడానికి కారణం తగినంత మంది సాంకేతిక సిబ్బంది లేకపోవడం అని ప్రభుత్వం చేస్తున్న వాదన ఎవరూ నమ్మేదిగా లేదన్నారు ఎందువల్లనంటే సాంకేతిక శిక్షణ పొందిన వారు ఎంతో మంది నిరుద్యోగులుగా ఉన్నారన్నారు.

శ్రీ శివ్‌నారాయణ్ (కాం-యు పి) ప్రసంగిస్తూ ప్రణాళికా విజయాలని చెబుతున్నవి కాగితం మీద ఉన్న విజయాలే అనీ ప్రజలకు తిండి బట్టా గృహవసతి ప్రభుత్వం సమకూర్చలేక పోయిందనీ విమర్శించారు

తిరువనంతపురం బొంబాయి నగరాల మధ్య వచ్చే ఫిబ్రవరి నుండి సరాసరి విమాన యానం ప్రారంభిస్తారు.

యిలాండ్ కొత్తప్రధాని మ్యూనిస్టు వ్యతిరేక ఉన్మాదం

బాంకాక్ డిసెంబరు 11

కమ్యూనిజానికి వ్యతిరేకంగా పోరాటం సాగించడమే తన ప్రభుత్వ లక్ష్యంగా ఉందని థాయ్‌లాండ్ కొత్తప్రధాని జన[illegible] తానోం నేడు పత్రికాగోష్టిలో ప్రకటించారు ప్రభుత్వంలో అవినీతిని నిర్మూలించ[illegible] కూడా కృషిచేస్తానన్నారు.

శ్రీ నాగిరెడ్డి

(1 వ పేజీ తరువాయి)

దుస్థితికి రాష్ట్ర ప్రభుత్వం దిగజారిపోయిందని ఈ పథకాలవల్ల రాష్ట్రప్రభుత్వం పరిస్థితి ముందునుయ్యి-వెనుక గొయ్యిగా తయారయ్యిందని ఆయన అన్నారు ఈ పథకాల అమలుకు అంగీకరిస్తే వాటికై ఏటేటా జరిగే వ్యయం రాష్ట్ర ప్రభుత్వంపై అదనంగా పడుతుందని వాటిపై జరిగే వ్యయానికి తగినట్లుగా అవి సత్ఫలితాల నివ్వలేక పోతున్నాయని శ్రీ నాగిరెడ్డి తెలియజేశారు

దానికి బదులుగా ఈ పథకాలను గనుక తిరస్కరించినట్లయితే కేంద్రప్రభుత్వం వాటిని ఉచితంగా అమలుజరిపేసందర్భంలో గ్రాంట్లను తిరస్కరించడానికి రాష్ట్రప్రభుత్వానికి అవకాశం చిక్కుతుందని ఆయన అన్నారు

ఈ సందర్భంగా శ్రీ నాగిరెడ్డి కేంద్రప్రభుత్వం నిర్వహిస్తున్న నూనెవిత్తుల సమైక్య పథకం విషయం ప్రస్తావించి ఈ పథకానికై ప్రభుత్వం కొంతసొమ్ము కేటాయించాలని కోరిందని అయితే ఈ పథకంవల్ల త్వరితంగా చేకూరే ప్రయోజన మేమిటని ప్రశ్నించారు

ఇంకా ఇలా అన్నారు

ప్రభుత్వం ఈ పథకాన్ని ఆమోదించబోయే ముందు రాష్ట్రంలో నూనె విత్తుల ఉత్పత్తి పెరగడానికి ఇది దోహదం చేస్తుందా అన్న విషయాన్ని ప్రభుత్వం పరిశీలించిందా ? కొంత కాలం క్రితం నూనె విత్తుల ఉత్పత్తి విషయంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోకెల్ల రెండవ స్థానం ఆక్రమించింది గతమూడు సంవత్సరాలలో మన రాష్ట్రం నాల్గవ స్థానానికి నెట్టివేయబడింది మనకంటె వెనకవున్న మద్రాస్ రాష్ట్రం మన రాష్ట్రాన్ని అధిగమించి మూడవ స్థానానికి చేరుకొన్నది ఎందువల్ల ఈ పరిస్థితి ఏర్పడింది ? పంటలకు తెగుళ్లు చీడ పట్టడం వల్లనే నూనె విత్తనాల ఉత్పత్తి పడిపోవడానికి ప్రధానమైనకారణం వేరుశనగపంటను పట్టినచీడనునిర్మూలించడం ఈనాడుఅసాధ్యమైపోయింది ఈ పంటకు పట్టిన తెగులు నిర్మూలనకై క్రిమి సంహారక ఔషధులను చేతులతో చల్లాలని వ్యవసాయశాఖ వారు సూచించుతున్నారు ఈపంటలక్షలాదిఎకరాలలోవిస్తరించివున్నందువల్ల ఈ పద్ధతి ద్వారా తెగులును నిర్మూలించడం అసంభవం ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలించిందా ? వేరుశనగ పంటను తెగుళ్ళనుండి కాపాడ్డం కోసం ప్రభుత్వం ఏవైనా పద్ధతులు కనుగొన్నదా ? నూనె విత్తనాల సమైక్య పథకం విషయంలో ప్రభుత్వం అలాంటి పథకం ఏదీ రూపొందించినట్లే కన్పించడంలేదు

రాష్ట్రప్రభుత్వం తాను తయారుచేసుకున్న పద్ధతులలో నూనె విత్తనాల ఉత్పత్తిని పెంచడానికి ఈ పథకం తోడ్పడనప్పుడు కేంద్రం తలపెట్టిన ఈ పథకాన్ని ఆమోదించవలసిందిగా ఆంధ్రప్రదేశ్‌పై ఒత్తిడి చేయవలసిన అవసరమేమిటి ?

హోం గార్డుల పథకం

అలాగే పౌర రక్షణ పథకం హోం గార్డుల పథకాలుకూడా ఈ పథకంవంటివే ఈ పథకాలపై జరిగే వ్యయంకూడా అనవసరమే

(వి. వి)

వాలెంటినా ప్రభృతుల తిరుగు ప్రయాణం

ఢిల్లీలో మజిలీ

న్యూఢిల్లీ డిసెంబరు 11

భారత నేపాల్ సింహళం ఇండొనేషియా బర్మా దేశాల్లో నెలరోజులపాటు పర్యటించి మాస్కోకు తిరిగి వెళ్తుతూ సోవియట్ రోదసీ యాత్రికులు వాలెంటినా తెరెష్కోవా ఆండ్రియన్ నికోలయెవ్ వాలెరీ బైకోవ్‌స్కీ ఆయన భార్య ఈవేళ ఢిల్లీ (పాలమ్) విమానాశ్రయంలో కొద్దిసేపు ఆగారు వీరు రంగూన్ నుండి వచ్చారు

భారత దౌత్య మర్యాదలశాఖ అధిపతి శ్రీ యస్ కె బెనర్జీ సోవియట్‌రాయబార కార్యాలయాధికారులు పలువురు పౌరులు విమానాశ్రయంలో వారికి స్వాగత మిచ్చారు కొద్దిసేపు మాత్రమే అయినా తిరిగి భారత దేశం వచ్చినందుకు తమ కెంతో ఆనందంగా ఉందని సోవియట్ రోదసీ యాత్రికు లన్నారు రెండు గంటలుండి విమానంలో మాస్కో వెళ్ళారు

స్వతంత్ర రాజ్యంగా కీన్యా అవతరణ

88 ఏండ్ల బానిసత్వానికి స్వస్తి

నైరోబీ డిసెంబరు 11

దాదాపు రెండున్నర లక్షలమంది జయజయ ధ్వానాలు చేస్తుండంగా కీన్యా నేటిరాత్రి 88 సంవత్సరాల తన బ్రిటిష్ బానిసత్వాన్నుండి విముక్తిపొంది స్వతంత్రరాజ్యంగా అవతరించింది

ఇందుకు సూచనగా నేటిరాత్రి బ్రిటిష్ యూనియన్ జాక్‌ను దింపివేసి కీన్యా జాతీయ పతాకాన్ని ఉహురూ అనే నినాదాలు మారు మ్రోగుతుండగా ఎగురవేశారు

అత్యంత ఉత్సాహవంతమైన వాతావరణంలో జరిగిన కీన్యా స్వాతంత్ర్య ఉత్సవాలకు ప్రపంచంలోని అనేక దేశాల నుండి ప్రతినిధులు విచ్చేశారు అలా వచ్చిన ముఖ్యులలో భారతదేశం నుండి శ్రీమతి ఇందిరా గాంధీ చైనా నుండి విదేశాంగ మంత్రి మార్షల్ చెన్-యీ బ్రిటిష్ రాణి ప్రతినిధి ఎడిన్‌బరో ప్రభువు మొదలు గాగలవారున్నారు

ఉహురూ అనే పదం ఆఫ్రికాలో స్వాతంత్ర్యం అనేదానికి పర్యాయపదం

రెండున్నర లక్షల మంది ప్రజల సమక్షంలో సరిగా అర్ధరాత్రి సమయానికి కొద్దినిమిషాల ముందు దీపాల కాంతిని తగ్గించివేశారు ఇంతలో ఇద్దరు ఆఫీసర్లు వచ్చి బ్రిటిష్ యూనియన్ జాక్‌ను తీసివేస్తుండగా పూర్తిగా దీపాలను ఆర్పివేశారు వెంటనే మరల దీపాలను వెలిగించారు ఆ దీపాల వెలుగుల్లో ఆకుపచ్చ

(మిగతా 2 వ పేజీలో)

శ్రీ పణిక్కర్‌కు ప్రధాని జోహార్లు

న్యూఢిల్లీ డిసెంబరు 11

సర్దార్ కె యమ్ పణిక్కర్ మరణానికి ప్రధాని నెహ్రూ నేడు గాఢసంతాపం తెలిపారు ఆయన మరణం దేశానికే పెద్ద నష్టమని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్పకు పంపిన సానుభూతిసందేశంలో నెహ్రూఅన్నారు

కాశ్మీర్, అస్సాం సరిహద్దులపై ఏకకాలంలో పాక్ దాడులు

జమ్మూ డిసెంబరు 11

కాశ్మీర్ గ్రామం ఒక దానిపై సాయుధ పాకిస్తానీయులు నేడు దాడి జరిపారు ఇదే సమయంలో అటు అస్సాం సరిహద్దుపై కూడా కాల్పులు సాగిస్తున్నట్లు వార్త లందాయి

ఇక్కడికి 33 మైళ్ళ దూరంలో ఉన్న ఖౌర్ గ్రామంలోనికి పాకిస్థాన్ విచ్ఛిన్నకారులు ప్రవేశించి కాల్పులు జరిపారు దీని ఫలితంగా ఒకవ్యక్తి మరణించాడు ఈ గ్రామం యుద్ధ విరమణ రేఖకు 4 మైళ్ళ దూరంలో వుంది

నాయుధులైన పాకిస్తాన్ దుండగులు మూరా ఒకటి ఈ గ్రామంలో ప్రవేశించి ఒక బట్టల దుకాణాన్ని దోచుకున్నారని ఆ సందర్భంలోనే ఒక వ్యక్తిని కొట్టి చంపారని తరువాత పారిపోయారని ఇక్కడికి అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తుంది

అస్సాం సరిహద్దులపై కూడా -

షిల్లాంగ్ డిసెంబరు 11

అస్సాం తూర్పు పాకిస్తాన్ సరిహద్దుల్లోని లాతిథిల్లా దుంబారి ప్రాంతం కాల్పుల విరమణ మండలం ప్రాంతమంతటిలోను గత రాత్రి 10 గంటల తరువాత పాకిస్తాన్ సాయుధ సైనికులు కాల్పులు ప్రారంభించారని నేడిక్కడికి చేరిన అధికార వార్తలు తెలుపుతున్నాయి

గత సోమవారం లోబచెర్రా ప్రాంతంలోని టీ తోటలలోకి పాకిస్తాన్ సైనికులు అక్రమంగా ప్రవేశించి కాల్పులు సాగించడం ప్రారంభించిన వెంటనే లాతిథిల్లా దుంబారి ప్రాంతలో కూడ కాల్పులు సాగించారు

ఈ పాక్ సైనికులు పెద్దరకం చిన్నరకం మర తుపాకులతో రాత్రిపూటనే కాకుండా ఈ రోజువరకూ కాల్పులు సాగిస్తూనే ఉన్నారని నేడిక్కడికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తూ వుంది ఈ కాల్పులకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు అందుతూ వుంది

పూర్తిగా అన్యాయపూరితమైన పాకిస్తాన్ సైనికుల కాల్పులకు లాతిథిల్లా - దుంబారి ప్రాంతంలోని మన రక్షకకేంద్రం నిగ్రహంతో వుందని అధికార ప్రతినిధి తెలియజేశారు

ఈ ఘటనలపై తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వానికి అస్సాం రాష్ట్ర ప్రభుత్వం నిరసన తెలిపిందని సరిహద్దులో పాక్ సైనిక దళాలను అరికట్టవలసినదిగా కోరింది

భారతీయ సైనికులకు నష్టాలు జరిగినట్లుగా వార్తలేమీ అందలేదు

(ఈ ఘటనకు సంబంధించిన ప్రధాన మంత్రి నెహ్రూ ప్రకటనను వేరేచోట యిస్తున్నాం-సం)

నదీజలాల సమస్యపై సంప్రతింపులు

కేంద్రం ఆశాభావం

న్యూఢిల్లీ డిసెంబరు 11

కృష్ణా గోదావరి నదీ జలాల సమస్యపై మధ్యవర్తి పరిష్కారం జరగాలని మహారాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సూచించిందని కేంద్ర ఇరిగేషన్‌శాఖమంత్రి డాక్టరు కె యల్ రావు నేడు రాజ్యసభలో వి డి కొబర్‌గడె అడిగిన ఒకప్రశ్నకుజవాబుచెబుతూ తెలిపారు

అయితే ఈ సమస్యను పరస్పర సంప్రతింపులద్వారా పరిష్కరించుకోవచ్చుననే కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నదని ఆయన తెలిపారు

సంప్రతింపులద్వారా ఎన్నాళ్ళలో ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరిస్తుందని అడిగిన మరొక ప్రశ్నకు జవాబు చెబుతూ నదీలోయ సమస్యలను సంప్రతింపుల ద్వారా పరిష్కరించడమే ఇటీవల ప్రభుత్వ అనుభవమనీ ఈ సందర్భంలోకూడా కొంత విజయం చేకూరుతుందనే తాము ఆశిస్తున్నామనీ శ్రీ రావుగారన్నారు

కృష్ణానదిలోకి మళ్ళించేందుకు గోదావరిలో ఎంత నీరు లభ్యం కాగలదనే లెక్కలకోసం ప్రభుత్వం ఎదురు చూస్తున్నదనీ సమాచారం అందగనే ఈ విషయంలో మరికొన్ని చర్యలను తీసుకోగలరని ఆశిస్తున్నామనీ ఆయన తెలిపారు

ఆత్రేపై కేసు ఉపసంహరణ

బొంబాయి డిసెంబరు 11

భారత ఉద్యోగ రహస్య చట్టాన్ని ఉల్లంఘించారనే కారణంతో మరాఠా పత్రిక సంపాదకులు శాసనసభ్యులుఅయిన శ్రీ పి కె ఆత్రేపైన పత్రిక సహాయ సంపాదకులు శ్రీ బాపేపైన పెట్టినకేసును నేడు మహారాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకుంది

ఈ కేసును ఉపసంహరించుకొనడానికి గల కారణాలను వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాలకు భంగకరమైన సమాచారాన్ని ముద్దాయిసంపాదించాడనే విషయాన్ని ప్రాసిక్యూషన్ వారు రుజువుచేయవలసివుంటుందని అలా చేసినప్పుడు అది ఏదో ఒకరూపంలో శత్రువుకు ఉపయోగపడ గలదని ప్రభుత్వం అభిప్రాయపడిందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తెలియజేశారు

వివిధపార్టీల స్వభావం

పాంజిమ్ డిసెంబరు 11

గోవా ఎన్నికల్లో నాలుగు రాజకీయపార్టీలు చాలమంది ఇండిపెండెంటు అభ్యర్థులూ పోటీ చేస్తున్నారు

కాంగ్రెసు 30 నియోజకవర్గాల్లోనూ పోటీ చేసింది 20 నియోజకవర్గాల్లో హిందువులను 10 నియోజకవర్గాల్లో కాథలిక్‌లను అభ్యర్థులుగా నిలిపింది రెండు పార్లమెంటు స్థానాలకు కూడా కాంగ్రెసు పోటీ చేసింది

తరువాత వచ్చేపార్టీ మహారాష్ట్రవాది గోమంతక ఈ పార్టీ ప్రజాసోషలిస్టుపార్టీతో కలిసి పనిచేస్తున్నది

గోవాను వెంటనే మహారాష్ట్రంలో విలీనం చెయ్యాలన్న అంశంమినహా ఈ పార్టీ తతిమ్మా ఆశయాలన్నీ కాంగ్రెసుపార్టీకి ఉన్నవే

గోమంతక్ శాసనసభకు 27మంది అభ్యర్థులను పోటీపెట్టింది, రెండు పార్లమెంటు సీట్లకూ పోటీచేస్తున్నది ఈ పార్టీలో క్రైస్తవులు దాదాపు లేరనే చెప్పవచ్చు అయితే ముస్లిమ్‌లలో కొంత బలంవుంది

మూడోపార్టీ యునైటెడ్‌గోవన్స్ రెండు నెలల క్రిందటనే నాలుగు క్రైస్తవ గ్రూపులు కలిసి ఈ పార్టీగా ఏర్పడినాయి ఈ పార్టీ 24 శాసనసభా స్థానాలకు రెండు పార్లమెంటు స్థానాలకు పోటీపెట్టింది

యునైటెడ్ గోవన్స్ పార్టీకి అండగా మతాధిపతులు పనిచేస్తున్నారు

నాలుగోపార్టీ ఫ్రంట్ పాప్యులర్ కార్మికులు రైతులువున్న వామపక్షం పార్టీఇది ఈ నాయకత్వం మార్క్సిజం - లెనినిజాన్ని తన సిద్ధాంతంగా వుంచుకొని పనిచేస్తున్నది

ఫ్రంట్ ప్యాపులర్ పార్టీకి క్రైస్తవులెవరూ వోటు చేయరాదని క్రైస్తవ మతాధిపతులు ఫర్మానా జారీచేశారు

---

36 పంచాయతీలలో కమ్యూనిస్టుల గెలుపు

తిరువనంతపురం జిల్లాలో

తిరువనంతపురం డిసెంబరు 9

తిరువనంతపురం జిల్లాలోని 75 పంచాయతీలలోను 36 పంచాయతీలలో కమ్యూనిస్టులు మెజారిటీ సంపాదించారని ఇచ్చటకు అందిన అధికార సమాచారాన్నిబట్టి తెలుస్తోంది

సహకారసంఘాల ద్వారా రుణసేకరణ క్రమపద్ధతి

శాసనమండలిలో ఆర్థికమంత్రి సూచన

హైద్రాబాద్ డిసెంబరు 11

వ్యవసాయ రుణాలతోసహా అన్నిరకాల రుణసేకరణలను క్రమబద్ధం చేసేటందుకు సహకార సంఘాలను వినియోగించుకోవడం జరుగుతుందని ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న శాసనమండలిలో చెప్పారు

సహకార సంఘాల బిల్లులో రిజిస్ట్రారుకు హెచ్చు అధికారాలు యివ్వడాన్ని ఆయన సమర్థించారు

వడ్డీ రేటును తగ్గించేటందుకు గ్రామీణ పరపతి సౌకర్యాలకోసం బ్యాంకులను జాతీయం చేయాలనే శ్రీ జి బ్రహ్మయ్య (కాంగ్రెస్) సూచనకు తాము సుముఖులమేననీ అయితే ఆ విషయం కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత అని ఆయన చెప్పారు

గ్రామీణ సహకార సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా ఋణాలను సరఫరా చేస్తుందన్నారు

అంతకుముందు చర్చలో పాల్గొన్న శ్రీమతి భారతీదేవి రంగా (స్వతంత్ర) సహకార సంఘాల రుణాలపై వడ్డీరేటు చాలాహెచ్చుగా వుందని ఫిర్యాదు చేశారు

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ బదుకల్లు సదాశివన్ సహకారసంఘాలలో అసమర్థత అవినీతి పెరిగిపోయిందన్నారు సహకార వ్యవసాయాభివృద్ధిపట్ల ప్రభుత్వంశ్రద్ధవహించడం లేదన్నారు రిజిష్ట్రారుకు యివ్వతలపెట్టిన అదనపు అధికారాలలో కొన్నింటిని ఆయా సహకార సంఘాలకు రుణాలిచ్చే బ్యాంకులకు బదలాయించాలని ఆయన సూచించారు

వ్యవసాయ విశ్వవిద్యాలయ బిల్లుకు ఆమోదం

హైద్రాబాద్ డిసెంబరు 10

సంయుక్త కమిటీ తెలంగాణా ప్రాంతీయ కమిటీలు నివేదించినరూపంలో మూడవ పఠనం తరువాత వ్యవసాయ విశ్వవిద్యాలయ బిల్లును శాసనసభ నేడు ఆమోదించింది

వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఎ బలరామ రెడ్డి మూడవపఠన సందర్భంలో జరిగినచర్చకు సమాధానం చెబుతూ బిల్లు ఆశయాల కనుగుణంగా నిబంధనలను అమలు జరుపుతామని హామీ యిచ్చారు

ఉత్పత్తిని అభివృద్ధి చేయటానికి జాతీయ విధానాలకు అనుగుణమైన విధానాలనే విశ్వవిద్యాలయం అనుసరిస్తుందికానీ ఇతర దేశాల ఉత్పత్తి పద్ధతులను యాంత్రికంగా అనుసరించదని తెలియజేశారు విదేశీ వ్యవసాయ పద్ధతులను గ్రుడ్డిగా అనుకరించటమంటూ ఉండదన్నారు

గోవాలో గోమంతక పార్టీపై చేయి

ఎన్నికల ఫలితాల ప్రకటన

పాంజిమ్ డిసెంబరు 11

ఈవేళ రాత్రి పదిన్నరగంటలసరికి గోవా దయ్యూ డామన్ ఎన్నికల్లో 29 శాసనసభ నియోజకవర్గాల ఫలితాలను ప్రకటించారు ఇంకా ఒక్క ఫలితం ప్రకటించ వలసి ఉంది.

ఈ 29 స్థానాలలో మహారాష్ట్రవాది గోమంతక్‌పార్టీ పద్నాలుగు యునైటెడ్ గోవన్ పార్టీ 11 స్థానాలను గెలుచుకున్నాయి కాంగ్రెస్ ఒక్క స్థానంలోనే గెలిచింది ఇండిపెండెంట్‌లు మూడుస్థానాల్లో గెలిచారు పాపులర్ ఫ్రంట్‌కి ఒక్క స్థానంకూడా లభించలేదు

మార్మగోవా లోక్‌సభ నియోజక వర్గం

లోక్ సభకు మార్మ గోవా నియోజకవర్గం నుండి మహారాష్ట్రవాది గోమంతక్‌పార్టీఅభ్యర్థి శ్రీ ముకుంద పద్మనాభశిన్రె 43,798 ఓట్లతో ఎన్నికయ్యారు ఆయనతో పోటీ చేసిన యునైటెడ్ గోవన్‌పార్టీ అభ్యర్థికి 45 947 ఓట్లు కాంగ్రెసు అభ్యర్థికి 23 203 ఓట్లు వచ్చాయి

విజయవాడలో పంచదార పంపకం

విజయవాడ, డిసెంబరు 11

విజయవాడ పట్టణములో పదకొండవ తేదీ మొదలు 20వ తేదీ వరకు గుర్తింపుకార్డులపైన కుటుంబ పరిమితితో నిమిత్తములేకుండ కార్డు 1కి ఒక కిలో చొప్పున పంచదార అమ్మబడును కిలో 1కి రూ 1-24 న పై చొప్పున ధర నిర్ణయించడ మైనదని తహశీలుదారు తెలుపుతున్నారు.

ఏడెన్ - యెమెన్ సరిహద్దు బంద్

ఏడెన్ డిశంబరు 11

ఏడెన్-దక్షిణ అరేబియా సమాఖ్యకు యెమెన్ రిపబ్లిక్‌కు మధ్యనున్న సరిహద్దును సమాఖ్య ప్రభుత్వం నిన్న మూసివేసింది

బ్రిటిష్‌వలస ఉద్యోగులపైన కొంతమంది మంత్రులపైన నిన్న చేతి బాంబు విసరిన తరువాత సమాఖ్య అంతటా అత్యవసర పరిస్థితి ప్రకటించారు యెమెన్ వైపునుండి ఎవ్వరినీ సరిహద్దు దాటనివ్వము అనీ యెమెన్ విమానాలను వేటినీ దేశంలోకి రానివ్వము అనీ కూడా ప్రకటించారు

మూడవ ప్రణాళికా కాలంలో నూనె ఉత్పత్తి లక్ష్యాలు

న్యూఢిలీ డిసెంబరు 11

మూడవ ప్రణాళికా కాలంలో గుజరాత్ రాష్ట్రంలో 402 నూనె బావులను దింపడానికి నూనె- ఖనిజవాయు కమిషన్ ఉద్దేశించిందని నేడు లోక్‌సభలో పెట్రోలు, రసాయనిక పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ హుమయూన్‌కబీర్ తెలిపారు

మూడవ ప్రణాళికాకాలం ఆఖరుకు ఏటా ముప్పైలక్షల టన్నుల నూనె ఉత్పత్తి ని సాధించడం ఈ కమిషన్ తన లక్ష్యంగా పెట్టుకున్నదన్నారు

కంట్రోల్ ధరకంటే హెచ్చు ధరకు బియ్యం అమ్మినందుకు తాడేపల్లిగూడెంలో ఒక వర్తకునిపై కేసు పెట్టారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండరునోటీస్

సీలు వేయబడిన టెండర్లు రిజిష్టరు అయిన 'ఏ' క్లాసు కంట్రాక్టర్లుగాని లేక పెద్ద కంపెనీల నుండి దిగువ సుదహరించినపనులకొరకు తీసుకొనబడును

పని పేరు

కేశవపట్నము వాగు ప్రాజెక్టు (హుజూరాబాద్ తాలూకా కరీంనగర్‌జిల్లా) నకు సంబంధించిన ఈ క్రింది పనుల నిర్మాణము

1 నీటి పారుదల కాలువల నిర్మాణము రూ 1 30 లక్షలు.
2 క్రాసు డ్రైనేజి మేసన్రిపనుల నిర్మాణము రూ 1 35 లక్షలు.
మొత్తము 2 65 లక్షలు
కంట్రాక్టు సొమ్ము రు. 2 65 000/-
కంట్రాక్టు పద్ధతి లంప్‌సమ్
ధరావతు దబ్బు రు 6 625/-
టెండరు ఫారముల ఖరీదుడబ్బు రు 16-32
పని పూర్తిచేయుకాలం ఆరుమాసములు

1 టెండర్లు ది 27-12-1963 మధ్యాహ్నము గం 3 ల వరకు తీసుకోబడి అదే దినము గం 3-30 లకు తెరువబడును

2 టెండర్ల దస్తావేజు ఫారము వగైరాలు ది 20-12-1963 నుండి 26-12-1963 వరకు ఆఫీసు పనిచేయుకాలములో (సెలవు దినముల మినహా) పొందవచ్చును ఇట్టి దబ్బు బ్యాంక్ లేక ట్రెజరీ చలానా ద్వారా చెల్లించవలెను ఎట్టి పరిస్థితుల్లోనైనా వాపసు యివ్వబడదు

3 ఇన్‌కమ్‌టాక్స్, సేల్‌టాక్స్ సర్టిఫికెట్లు పొందిన కంట్రాక్టర్లు మరియు కంపెనీలే టెండరు దాఖలు చేయవచ్చును

4 యం డి యస్ యస్ మరియు ఇండియన్ స్టాండర్డుకోడ్ ఆఫ్ ప్రాక్టీసు మరియు యితర నిబంధనల ననుసరించి పని పూర్తి చేయవలెను

5 టెండరు దాఖలుచేయు ఫర్మ్‌లు తమ పూర్తిచేసిన పనులలిస్టు దాఖలు చేయవలెను

6 తదితర విషయములు డ్రాయింగులు, డిజైనులు మొదలగునవి యీ కార్యాలయమునందు చూడవచ్చును

యు జి కె మూర్తి,
సూపరింటెండింగ్ ఇంజనీయర్,
పి డబ్ల్యు డి వరంగల్ సర్కిల్
హనంకొండ

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు
పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

చిట్ టెండరునోటీస్

ఈదిగువనుదహరించబడిన పనికి ధవిళేశ్వరం సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరుగారిచే సీలువేయబడిన టెండర్లు 28-12-63 తేదీ సాయంకాలం 4 గంటలవరకు వారి ఆఫీసువద్ద తీసుకొనబడును

1 పనిపేరు కుంకాల గ్రామంవద్ద పెద్ద కాల్వపై ఆనకట్ట

ఆనకట్ట మరియు హెడ్‌స్లూయిస్ మూడు మైళ్ళ పొడవుగల కాలువ త్రవ్వకము మరియు దానిమీద యాక్విడెక్టు నిర్మాణము

2 ధరావతు సొమ్ము : రూ 6 325/-
3 టెండరు ఫారం ఖరీదు అమ్మకపు పన్నుతో సహా రూ 18-36
4 కాంట్రాక్టు ఫారం K 2,
5 టెండరు ఫారములు అమ్మబడు తేదీ 21-12-1963 నుండి

టెండరు దరఖాస్తు ఫారములు సూపరింటెండింగ్ ఇంజనీరు గారి ఆఫీసులో 27-12-63 తారీఖు లోపున చేరవలెను దరఖాస్తుపై సుదహరించిన ఫారములఖరీదు (అమ్మకపుపన్నుతో సహా) గోదావరి హెడ్ వర్క్సు డివిజను ఆఫీసులో చెల్లించి రశీదు జతపరచవలెను అట్లు సాధ్యము కాకపోయినచో గవర్నమెంటు ట్రెజరీలో సూపరింటెండింగ్ఇంజనీరువారి పేర P W III Other Remittences పేర జమకట్టి చలానా దరఖాస్తు ఫారములతో జతపర్చవలెను ఈ చెల్లించిన సొమ్ము ఎట్టి పరిస్థితులలో తిరిగి వాపసు యివ్వబడదు

టెండర్లు ధవిళేశ్వరం సూపరింటెండింగు ఇంజనీరు వారిచే 28-12-63 తేదీ 4 గంటలకు హాజరుగానున్న టెండరుదార్ల సమక్షమునగాని వారి అనుమతి పొందిన యేజంట్ల సమక్షమునగాని తెరువబడును.

టి సి కృష్ణారావు,
సూపరింటెండింగు యింజనీరు,
ధవిళేశ్వరం సర్కిలు

మున్సిపాలిటీల బిల్లు

ప్రజాభిప్రాయానికి పంపాలన్న కమ్యూనిస్టు సభ్యుని ప్రతిపాదన శాసనసభలో నిరాకరణ

హైదరాబాదు డిసెంబరు 11

మునిసిపాలిటీల బిల్లును ప్రజాభిప్రాయానికి పంపించాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ డి సీతారామయ్య తెచ్చిన సవరణ వీగిపోగా బిల్లును సెలెక్టు కమిటీకి పంపడానికి శాసనసభవారు ఆమోదించారు

రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రికి ఉన్నట్లుగానే వారి పరిపాలనలో మునిసిపల్ అధ్యక్షునకు కూడా స్వేచ్ఛ ఉండాలని శ్రీ తెన్నేటి విశ్వనాధంగారు మున్సిపాలిటీల బిల్లుపై నేడు జరిగిన చర్చ సందర్భంలో మాట్లాడుతూ చెప్పారు

కొంతమంది సహాయం సంపాదించటానికిగాను వదసంవత్సరాల క్రితం అప్పటి అధికారులు యీ స్థానిక పరిపాలనా విధానాన్ని ప్రవేశపెట్టారనీ అయితే అనధికారులకు ఎక్కువ అధికారాలను యివ్వటానికి భయపడ్డారని తెలియజేశారు ద్వంద్వ పరిపాలన ఏర్పాటుకుగాను జిల్లా మునిసిపాలిటీ చట్టాన్ని ఆమోదించారనీ అందువలననే వీరైనంతవరకు కౌన్సిల్ అధికారాలను తగ్గించటానికి అనేకక్లాజులు ప్రవేశపెటారన్నారు ఆ బిల్లుతో పోల్చినప్పుడు యీచట్టం ఏమీ అభివృద్ధికరమైనది కాదన్నారు స్వాతంత్ర్యం సముపార్జించిన తరువాత పరిస్థితులకు అనుగుణమైన మార్పులు ఏమీ చేయలేదన్నారు

కౌన్సిల్‌కి అధ్యక్షునికి పూర్తి అధికారాలు యివ్వాలన్నారు ఆ రకమైన అధికారాలను యివ్వకపోతే అదేమీ స్వతంత్ర ప్రతిపత్తి కలది కాదన్నారు పెద్దగా చదువుకొని అధ్యక్షుని క్రింద పనిచేయటానికి అధికారులు కొంత బాధపడతారనీ, అయితే వయోజన ఓటింగు పద్ధతి వచ్చిన తరువాత విద్య ఉండాలనేది ప్రధానం కాదన్నారు

మార్పులు అవసరం

ఈ చట్టం ప్రకారం ఏర్పడే కౌన్సిళ్ళకు ప్రభుత్వానికున్న అధికారాలన్నీ అప్పగించటానికి మంత్రి ధైర్యంగా పూనుకోవాలన్నారు అప్పుడే స్వపరిపాలనకు అర్థముంటుందన్నారు కౌన్సిళ్ళపై అధికారాన్ని అట్టిపెట్టుకోవటం స్వపరిపాలన సిద్ధాంతానికి వ్యతిరేకమన్నారు కౌన్సిల్‌ను రద్దుచేసే అధికారం ప్రభుత్వానికి ఉండకూడదనీ అధ్యక్షునితొలగించే అధికారం ఎన్నుకోబడిన సభ్యులకు ఉండాలన్నారు

కౌన్సిల్‌ను సూపర్ సీడ్ చేయాలనుకున్నప్పుడు అధికారాన్ని దుర్వినియోగపరచినట్లు నేరారోపణ చేయాల్సిఉందనీ ఈ విషయం న్యాయవిచారణ సంఘానికి పంపించాలన్నారు

ఎన్నికల ఫలితాలు ప్రకటించిన 24 గంటల లోపల అధ్యక్షుని ఎన్నిక జరిపేటట్లు నిబంధనలలో పొందుపర్చాలనీ అధ్యక్షుని ఎన్నికకు 30 రోజుల గడువు యివ్వటం ఎన్నికలలో అవినీతికి అవకాశం యివ్వటమేనన్నారు విశ్వాసరాహిత్య తీర్మానం యిచ్చిన 48 గంటల లోపల ఓటింగు పెట్టాలన్నారు లేకపోతే ఏ అద్భుతాలు జరుగుతాయో చెప్పలేమన్నారు

ఆర్థిక వనరులు

శ్రీ నన్నపనేని వెంకట్రావు (కాం) మాట్లాడుతూ యీ బిల్లు మునిసిపాలిటీ ఆర్థిక వనరులను పెంచటానికి అవకాశం కలించలేదన్నారు ప్రస్తుతం ఉన్న ఎక్కువ మునిసిపాలిటీల ఆర్థిక పరిస్థితి కనీస పౌర సౌకర్యాలు కలిగించటానికి చాలటంలేదన్నారు ఈ బిల్లు ద్వారా కౌన్సిల్‌కు అధ్యక్షునికి అమలుజరిపే అధికారాలు యిస్తున్నారు కానీ ఆర్థిక సౌకర్యం లేకపోతే నిరుపయోగమన్నారు ఆస్తి పన్ను అద్దెపై ఆధారపడి క్రమానుగతంగా వేయాలనీ 49 రూపాయలు లోపు అద్దెవచ్చేవాటిపై పన్ను తీసివేయాలన్నారు వందరూపాయలు లోపు జీతం వచ్చే ఉద్యోగులను కూడా వృత్తి పన్ను నుండి తొలగించాలన్నారు వృత్తిపన్ను కొనే బీదవారి బండ్లపైనా /పశువులపైనా పన్ను విధించకూడదన్నారు

శ్రీ వంగులూరి కోటేశ్వరరావు (కమ్యూ) మాట్లాడుతూ కమిషనర్ పేరు మార్చి కార్యదర్శి అన్నప్పటికీ అతనే పరిపాలనాధికారిగా ఉంటాడన్నారు కౌన్సిళ్ళకు ఏమి అధికారాలు యివ్వలేదనీ అధికారాలన్నీ కలెక్టర్లకు అప్పగించుతున్నారనీ అందువలన ఎన్నుకోబడిన సభ్యుల స్వేచ్ఛను అరికట్టడమేననీ ఇది నిరంకుశమనీ ప్రజాస్వామిక విరుద్ధమనీ ఏకపక్ష నిర్ణయమనీ అన్నారు

శ్రీ పి రాజగోపాలనాయుడు (స్వ) మాట్లాడుతూ పరిపాలన వికేంద్రీకరణ చేస్తున్నామని చెబుతూ ప్రభుత్వం అన్ని అధికారాలను చేతిలో పెట్టుకుంటోందన్నారు అన్ని మునిసిపాలిటీలు పరిపాలనా ఖర్చులు పెరిగి సతమతమౌతున్నాయనీ ప్రజలకు కనీస సౌకర్యాలు కూడా కలిగించలేకపోతున్నాయనీ అందువలన పరిపాలనా ఖర్చులను తగ్గించాలనీ చెప్పారు

శ్రీ ఎ సత్యనారాయణ (కాం) మాట్లాడుతూ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఏర్పాటుచేసే నిబంధనకు తమ ఆమోదాన్ని తెలియజేస్తూ ఆ కమిటీ అసమర్థమైనదని రుజువైతే అయిదు సంవత్సరాలు ఉంచకూడదనీ అయితే యీ సూత్రాన్ని అధ్యక్షునికి ఉపాధ్యక్షునికి అన్వయించకూడదనీ చెప్పారు

మంచినీటి సరఫరా

కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి కె అనందాదేవి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సౌకర్యం కల్గించటానికి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు మూడు మాసాలకొకసారి ఎగ్జిక్యూటివ్ అధికారిని మార్చాలన్న నిబంధన తన విధులను సక్రమంగా నిర్వర్తించటానికి ఆటంకంగా తయారౌతుందన్నారు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ ఉద్దిష్ట ప్రజాస్వామ్యానికి యీ బిల్లు నిదర్శనమన్నారు ప్రభుత్వం ఈ బిల్లు ద్వారా ముఖ్యమైన అధికారాలన్నీ తనచేతిలో పెట్టుకొని అప్రాముఖ్యమైన అధికారాలను మునిసిపాలిటీలకు అప్పగించిందన్నారు విశ్వాసరాహిత్య తీర్మానం ఆమోదించటానికి పూర్తి మెజారిటీ ఉండాలన్నారు మునిసిపాలిటీలో ఉద్యోగాలనియామకం పబ్లిక్ సర్వీస్ కమిషనుకు అప్పగించాలని సూచించారు

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వంకా సత్యనారాయణ మాట్లాడుతూ లక్షమంది ఓటర్లకు అయిదుగురు సభ్యులను ఎన్నుకోవాలనీ లక్షకు మించితే ఏడుగురిని ఎన్నుకోవాలనీ చెప్పారు

ఇరవై అయిదువేల జనాభా కలిగిన తణుకు పంచాయితీని మునిసిపాలిటీ చేయాలని ప్రభుత్వం అడిగినప్పుడు వారు అంగీకరించారనీ రెండువేల జనాభా కలిగి తణుకు ప్రక్కన ఉన్న వార్డులోనివారు కూడా మునిసిపాలిటీలో చేరటానికి అంగీకరించారనీ కాని పారిశ్రామిక ప్రాంతంలోని పరిశ్రమ దారులు తమ పలుకుబడిని ఉపయోగించి ఆ ప్రాంతం మునిసిపాలిటీలో చేరకుండా చేయగలిగారనీ చెప్పారు

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వి శ్రీ కృష్ణ మాట్లాడుతూ ఈ బిల్లుద్వారా అధికారాలను కలెక్టర్లకు అప్పగిస్తున్నందుకు కొన్ని అధికారాలు ప్రభుత్వం చేతిలో పెట్టుకున్నందుకు విమర్శించారు ప్రతిపక్ష సభ్యులు ఎగ్జిక్యూటివ్ కమిటీలోకిఎన్నుకోబడవచ్చునని ప్రభుత్వంచేసే వాదనను ప్రస్తావించి అసలు కౌన్సిల్‌లోకి రావటమే పెద్ద సమస్య అనీ యిందుకు గుంటూరు ఎన్నికలే నిదర్శనమనీ చెప్పారు

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ డి సీతారామయ్య బిల్లుపై చర్చను ముగిస్తూ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఏర్పాటువలన కౌన్సిల్ అధికారాలు తగ్గుతాయనీ అందువలన కమిటీని రద్దుచేసి ప్రస్తుతపద్ధతినే కొనసాగించాలన్నారు కౌన్సిల్‌కు అప్పీళ్ళను విచారించే అధికారం యివ్వాలన్నారు

ఈ బిల్లులో చెప్పబడిన 'ఆల్డర్ మన్' రిటైరు అయిన గెజిటెడ్ ఉద్యోగైనా లేక ఓడిపోయిన అధ్యక్షుడైనా అవుతారనీ ఇతనికి ప్రజలతో సంబంధం ఉండదనీ కాని శాసనసభ్యులు మాత్రం యితనికి సబార్డినేటులుగా ఉండాలని బిల్లు సూచిస్తోందన్నారు

విశ్వాసరాహిత్య తీర్మానంపై శాసనసభ్యులు వోటుచేసే అధికారం వుండాలన్నారు ఉద్యోగులను శిక్షించే అధికారం కార్యదర్శికి కాక కౌన్సిలుకు ఉండాలన్నారు మూడవ గ్రేడు మునిసిపాలిటీలలో మురుగునీటి పథకాలు ఎప్పుడు అమలు జరుపుతారో తాను తెలుసుకోగోరుతున్నానన్నారు

చాలచోట్ల రైల్వే ఓవర్ బ్రిడ్జీలు

ప్రభుత్వం నిర్మించనున్నట్లు శాసనసభలో మంత్రి వెల్లడి

హైద్రాబాదు డిసెంబరు 11

చాలాచోట్ల రైల్వే ఓవర్‌బ్రిడ్జీలను ప్రభుత్వం నిర్మించుతుందని రాష్ట్ర శాసనసభలో గృహనిర్మాణ రవాణాశాఖమంత్రి మీర్ అహమ్మద్ అలీఖాన్ నేడన్నారు

రాష్ట్రంలో చాలచోట్ల ఓవర్‌బ్రిడ్జీల నిర్మాణ ప్రతిపాదనలు ఏమయ్యాయని అనేకమంది సభ్యులు మంత్రిని ప్రశ్నించారు ఈ సదుపాయం లేనందువలన రాష్ట్రంలో పలుచోట్ల జరుగుతున్న ప్రమాదాలను గురించి వారు ప్రస్తావించారు

అనంతపురం రైల్వే క్రాసింగువద్ద ఈ మధ్య ముఖ్యమంత్రి అరగంటసేపు ఆగిపోవలసి వచ్చిందని అదేవిధంగా గవర్నరు ఒకసారి 45 నిమిషాలు వేచివుండవలసి వచ్చిందని శ్రీ పి ఆంతోని రెడ్డి తెలియచేశారు

ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్య మాట్లాడుతూ సంవత్సరానికి ఎప్పుడో ఒకసారి వెళ్ళే గవర్నరు 45 నిమిషాలు ఆగిపోవలసివస్తే అంతగా బాధపడవలసిన అవసరంలేదుగాని ప్రతిరోజూ అక్కడ వుండే ప్రజలకు ఎంత ఇబ్బంది కలుగుతున్నదో ఆలోచించమని అన్నారు

తృతీయ ప్రణాళికలో రైల్వే క్రాసింగుల వద్ద బ్రిడ్జీల నిర్మాణాన్ని గురించి ఏది ముందు జరగాలన్న దానిపై నిక్కచ్చిమైన నిర్ణయాలు లేవని శ్రీ కె గోవిందరావు ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు బ్రిడ్జీలపైకివెళ్ళే రోడ్ల నిర్మాణానికి అయ్యే మొత్తం ఖర్చు భరించడానికి రాష్ట్రంలో ఏ మునిసిపాలిటీగూడ సిద్ధంగా లేదు

అనంతపురం రైల్వే క్రాసింగ్‌వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రభుత్వం ఈ మధ్యనే మంజూరు చేసిందని ఈ సంవత్సరమే పని మొదలవుతుందని ఆయన అన్నారు

ఏలూరువద్ద ఓవర్‌బ్రిడ్జి విషయం వచ్చే సంవత్సరంలో చేర్చుకోవలసినదిగా కేంద్రంపై రాష్ట్రప్రభుత్వం వత్తిడి తెస్తుందని శ్రీ ఎ సర్వేశ్వరరావు ప్రశ్నకు మంత్రి జవాబిచ్చారు

మునిసిపాలిటీవారు ఐదు లక్షల రూపాయల ఖర్చు భరించడానికి అంగీకరించారు మిగతా మూడు లక్షల యాభై వేలు ప్రభుత్వం భరించాలి

శ్రీ తెన్నేటి విశ్వనాధం ప్రశ్నకు సమాధానంగా వచ్చే సంవత్సరం తాడేపల్లి గూడెం వద్ద ఓవర్ బ్రిడ్జిని చేర్చే విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తుందని అన్నారు

ఇతర బ్రిడ్జీల విషయమై సభ్యులుప్రశ్నించబోగా వాటికి సంబంధించిన వివరాలు తమవద్ద లేవని మంత్రి అన్నారు

ఒకానొక దశలో స్పీకర్ ఇలా అన్నారు ఏవో జవాబు మంత్రిగారివద్ద సమాచారం లేదు

కలకత్తా డాక్ కార్మికుల నిరసన సమ్మె

కలకత్తా డిసెంబరు 12

కలకత్తా డాక్ కార్మికులు 2 వేలమంది నిన్న 7 గంటలు నిరసన సమ్మె చేయడంవలన ఓడల ఎగుమతి దిగుమతి పనులు పాక్షికంగా ఆగిపోయాయి ఏడు గంటల తరువాత తిరిగి పనులు ప్రారంభమైనాయి

బొకారోకు అవసరమైన యంత్ర సామాగ్రి

సగానికి పైగా స్వదేశంలోనే తయారు చేయవచ్చుని నిపుణుల కమిటీ అభిప్రాయం

న్యూఢిల్లీ డిసెంబరు 11

బొకారో ఉక్కు కర్మాగార నిర్మాణానికి కావలసిన యంత్ర సామగ్రిలో చాలవరకు-అంటే సగం లేక మూడింట రెండు వంతులు స్వదేశంలోనే సంపాదించుకోవచ్చునని ఈ విషయాన్ని పరిశీలించిన సాంకేతిక కమిటీ అభిప్రాయపడుతుంది

తన మంత్రిత్వశాఖకు సంబంధించిన పార్లమెంటు సలహా కమిటీ సమావేశంలో ఉక్కు-గనులు భారీ ఇంజనీరింగ్‌శాఖ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఈ విషయాన్ని చెప్పినట్లు తెలుస్తోంది

ఈ కర్మాగారానికి కావలసిన ముడిపదార్థాల స్టాకింగ్ హేండ్లింగ్ సిస్టం యంత్ర పరికరాలలో 75 శాతం భారతదేశంలోనే తయారు చేసుకోవచ్చునని సాంకేతిక కమిటీ అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది

ఇంకా ఇవిగాక కొలిమికి సంబంధించిన పరికరాల్లోనూ బైప్రొడక్టు ప్లాంట్సులోనూ 80 శాతం బ్లాస్ట్‌ఫర్నేస్‌లో 60 శాతం ఉక్కును కరిగించే యంత్రాల్లో 20 శాతం మిల్లులలో పదినుండి ఇరవైశాతంవరకూ మనదేశంలోనే తయారుచేసుకోవచ్చునని ఆ కమిటీ తెలుపుతోంది

ఇవిగాక కర్మాగారానికి కావలసిన విద్యుచ్ఛక్తి సంబంధించిన పరికరాలన్నింటినీ మన దేశంలోనే తయారు చేసుకోవచ్చు అయితే ఇందులో 30 లేక 35 శాతం వరకూ విదేశాల నుండి దిగుమతి చేసుకొన్న పరికరముండి తయారు చేసుకోవలసి వస్తుంది

వందటన్నులకు లోపు క్రేన్ లన్నింటినీ భారతదేశంలోనే తయారు చేసుకోవచ్చు ఫౌండ్రీలలో యాభై శాతం భారతీయులే నిర్మించుకోవచ్చు స్ట్రక్చరల్స్‌లో బొకారోకు కావలసిన 1 40 000 టన్నులలోనూ 90 000 టన్నులను స్వదేశంలోనే తయారు చేసుకోవచ్చు

మొదటిదశలో బొకారో 15 లక్షల టన్నుల ఉక్కు కడ్డీలను తయారు చేయగలుగుతుంది

బొకారో కర్మాగారం నిర్మాణ విషయాలను పరిశీలించుతున్న దస్తూర్ అండ్ కంపెనీ తాలూకు నిపుణుల కమిటీ తన నిర్ణయాలను డిసెంబరు ఆఖరుకు సమర్పించగలదని శ్రీ సుబ్రహ్మణ్యం పార్లమెంటు కమిటీకి తెలిపారు

కర్మాగారానికిసంబంధించినయంత్రపరికరాల వివరాలు ఆరుమాసాల లోపునే తయారుకాగలవనీ వాటికోసం ప్రపంచమంతటి నుండి టెండర్లను వచ్చే సంవత్సరం మధ్యలోనే పిలవగలమని ఆయన చెప్పారు దానితోపాటే స్వదేశంలో తయారు చేసుకోగలిగిన వాటిని తయారు చేయడం ప్రారంభిస్తామన్నారు బొకారో మొదటిదశ నిర్మాణం 1967-68 కల్లా పూర్తికాగలదు అన్నారు

ఈ సమావేశంలోనే శ్రీ సుబ్రహ్మణ్యం రూర్కెలా కర్మాగార విస్తరణకు సంబంధించిన అభివృద్ధి నివేదికకూడా యిచ్చారు

రాంచీలోవున్న హెవీ ఇంజనీరింగు కార్పొరేషను గురించి శ్రీ సుబ్రహ్మణ్యం చెపుతూ బ్లాస్ట్ ఫర్నేసులను రోజుకు ఒక వెయ్యినుండి రెండు వేల వరకూ తయారుచేసే ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు మొదట తయారయ్యే బ్లాస్టుఫర్నేసులు భిలాయ్ కర్మాగార విస్తరణకు సరఫరా చేయబడతాయి ఈ ఫర్నేసులను తయారుచేయడానికి రష్యానుండి డిజైనులను సాంకేతిక వివరాలను తెప్పించగలమన్నారు ఇందుకు సంబంధించినవివరాలూ, ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు

మద్రాసు రాష్ట్రంలోని సేలంలో నిర్మించదలచిన ఇనుము-ఉక్కు కర్మాగారానికి సంబంధించిన వివరమైన నివేదికను తయారుచేయడంలో కొంత జాప్యం జరిగిందని మంత్రి కమిటీకి చెప్పారు

గోవా-హాస్పెట్ ప్రాంతంలో నాలుగో ప్రణాళికాకాలంలో మరొక ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పడానికి గల అవకాశాలను గురించి జరుగుతున్న పరిశీలన త్వరలోనే పూర్తికాగలదని చెప్పారు

బళ్ళారి హాస్పెట్ సాందూరు ప్రాంతంలో ఉన్నతశ్రేణికి చెందిన కాకిరాయి ఉందని వాటిలో 60 - 68 శాతంవరకు ఇనుము లభ్యం కాగలదని తెలుస్తోందని ఆయన చెప్పారు

ఈ ప్రాంతంలో వున్న ముడి ఇనుము 90 కోట్ల టన్నులవరకూ ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు.

కాంగ్రెసులో పెట్టుబడిదారుల ప్రవేశమే సోషలిస్టు ఉద్యమానికి నిజమైన ప్రమాదం:

కేంద్ర మాజీ మంత్రి శ్రీ మాలవీయ ప్రకటన

పాట్నా, డిసెంబరు 11

కాంగ్రెస్‌పక్షంలోకి పెట్టుబడిదార్లు జొరబడటమే నేడు భారతదేశంలో సోషలిస్టు ఉద్యమానికి నిజమైన ప్రమాదమని కేంద్ర మాజీ మంత్రి శ్రీ కె డి మాలవీయ నేడిక్కడ పత్రికావిలేకరుల గోష్ఠిలో స్పష్టంచేశారు

ఈనాడీ ప్రమాదం మరింత ఎక్కువ అవటానికి కారణం పెట్టుబడిదారీ పత్రికలతో సహా అన్ని అభివృద్ధినిరోధకశక్తులు కాంగ్రెస్‌కు విపత్తు కల్గించడమేనని శ్రీమాలవీయ అన్నారు

కాంగ్రెస్ సంస్థలోని అన్ని అభివృద్ధి నిరోధక శక్తులను నిర్మూలించడానికి ఏదో మార్గం కనుగొనాలని ఆయన అన్నారు, భువనేశ్వర్‌లో జరుగనున్న కాంగ్రెస్‌మహాసభ తన యీదృక్పధాన్ని ఆమోదిస్తుందని తాను ఆశించుచున్నట్లు తెలియజేశారు ఎందుకంటే ఇది ప్రజాభిప్రాయానికి ప్రతిబింబమనీ దీనికి ఎవరూ ఎదురీదలేరనీ శ్రీ మాలవీయ అన్నారు

కపూర్ కేసులో కైరాన్‌కు సమన్లు

అలహాబాద్ డిసెంబరు 11

అంబాలా డివిజన్ మాజీ కమిషనర్ ఆర్ కె కపూర్ కేసులో పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్‌కు అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ బ్రూమ్, శ్రీ జ్ఞానేంద్రకుమార్‌లు సమన్లు పంపారు తనపై తప్పు కేసు తప్పు సాక్ష్యాలు సృష్టించేశారని కపూర్ ఆరోపించారు

అమెరికా గొప్ప సోషలిస్టు రాజ్యమట!

శ్రీమతి తారకేశ్వరిసిన్హా అభిప్రాయం

మీరట్ డిసెంబరు 12

కేంద్ర ఆర్థిక డిప్యూటీమంత్రి శ్రీమతి తారకేశ్వరి సిన్హా ఇటీవల ఇక్కడ హిలర్‌క్లబ్‌లో ప్రసంగిస్తూ నేడు ప్రపంచంలోకెల్లా గొప్ప సోషలిస్టురాజ్యం అమెరికాయేనని అభిప్రాయం వెలిబుచ్చారు

సోషలిజాన్ని సాధించడానికి కృషి చేయకుండా కేవలం నినాదాలను యిస్తున్నారని ఆమె విమర్శించారు

ఆమె యింకా ఇలా అన్నారు

నియంతృత్వంతో కూడుకొన్న సోషలిజంలో మనదేశానికి నమ్మకంలేదు మనదేశానికి కావలసింది ప్రజాతంత్రయుతమైనసోషలిజం పెట్టుబడిదారులతో సహా ప్రజల హృదయాల్లో మార్పును తీసుకొనిరావడం ద్వారా మనం సోషలిజాన్ని స్థాపించుకోవాలి, ఇతరులపై మన భావాలను రుద్దడానికి గాంధీజీ కూడా వ్యతిరేకమన్న విషయాన్ని మరచిపోవలదు ఈ దృష్టితో చూస్తే నేడు ప్రపంచంలో కెల్లా గొప్ప సోషలిస్టు రాజ్యం అమెరికాయేనని చెప్పవలసివస్తుంది

స్వేచ్ఛా వ్యాపారాన్ని ప్రోత్సహించడం మంచిదని కూడా ఆమె అన్నారు

చైనా గూఢచారుల అరెస్టు?

లోక్‌సభలో ప్రశ్న

న్యూఢిల్లీ డిసెంబరు 11

"ఉత్తరప్రదేశ్‌లోని పితోరగర్ జిల్లాలో కొంతకాలంక్రితం కొంతమంది చైనా గూఢచారులను అరెస్టుచేయడం జరిగిందా? మన పోలీసులను వారు మోసగించి పారిపోయారా? అని నేడు లోక్‌సభలో శ్రీ ప్రకాశచంద్ర వీరశాస్త్రి ఒక ప్రశ్న అడిగారు హోమ్ శాఖ సహాయ మంత్రి శ్రీ హజర్‌నవీస్ దీనికి సమాధానం యిస్తూ ప్రజాక్షేమం దృష్ట్యా దీనికి సమాధానం యివ్వడం మంచిదికాదని అన్నారు

భారత-పోలెండుల మధ్య వాణిజ్యం

దీర్ఘకాల ఒప్పందం చేసుకోడానికి పోలిష్ మంత్రిరాక

న్యూఢిల్లీ డిసెంబరు 11

భారత-పోలెండుల మధ్య ఒక దీర్ఘకాల వాణిజ్య ఒప్పందాన్ని చేసుకొనే విషయమై తుది సంప్రతింపులు జరపడానికి పోలెండు విదేశ వాణిజ్యశాఖ ఉపమంత్రి ఫ్రాన్‌సిస్ మెద్రెడ్ స్కీ నేడిక్కడికి వచ్చారు

ఆయనతోపాటు పోలెండు ప్రభుత్వానికి చెందిన ముగ్గురు ఆఫీసర్లుకూడా వచ్చారు.

పోలెండు మంత్రి రేపు అంతర్జాతీయ వాణిజ్యశాఖ మంత్రి శ్రీ మనూభాయి షాను కలుసుకొని మాట్లాడుతారు.

ఉభయ దేశాల ప్రతినిధివర్గాల మధ్య వాణిజ్య సంభాషణలు గత నెల 18 వ తేదీ నుండి సాగుతూనే వున్నాయి

1963 లో ఉభయ దేశాలమధ్య వాణిజ్యం దాదాపు 25 కోట్ల రూపాయలవరకూ వుంటుందని అంచనా వేస్తున్నారు

ప్రావిడెంటు నిధి వాటా హెచ్చింపు

న్యూఢిల్లీ డిసెంబరు 11

మరో 12 పరిశ్రమలకు ప్రావిడెంట్ నిధి వాటాను 8 శాతానికి హెచ్చించే సమస్యను కేంద్ర కార్మికశాఖ పరిశీలిస్తూంది ఈ పరిశ్రమలలో తేయాకు కాఫీ రబ్బరు ఏలకులు మిరియాలు సున్నపురాయి బంగారం గనులు కాకిరాయి మాంగనీస్ ఆల్కహాల్ యాస్‌బెస్టాస్ కాఫీ క్యూరింగ్‌సంస్థలు ఉన్నాయి

జనుపరిశ్రమతో సహా 19 పరిశ్రమలలో ఇటీవల ప్రావిడెంట్ నిధి వాటారేటును హెచ్చించారు

ప్రేలుడు మందు ఫ్యాక్టరీలో సమ్మె

బీహార్‌లో

పాట్నా డిసెంబరు 11

హజారీబాగ్ జిల్లాలోని గోమియాలోవున్న భారతీయ ప్రేలుడు మందు ఫ్యాక్టరీ కార్మికులు జీతాలు కరువుభత్యం సమస్యలపై ఈ ఏడాదిలోనే రెండోసారి సమ్మె జరిపారు

సమ్మె గతరాత్రి ప్రారంభమైంది

ఇంతకు ముందు మే 11 వ తేదీన ప్రారంభమై ఎనిమిది రోజులవరకూ సాగింది

దేశానికి ఎంతో అత్యవసరమైన ఈ ఫ్యాక్టరీలో సమ్మె జరగడం చట్టవిరుద్ధమనీ అనాలోచితమైనదనీ ఇందుకు తాము ఎంతగానో విచారిస్తున్నామని బీహార్ ప్రభుత్వం ఒక పత్రికా ప్రకటన చేసింది

జనవరి ఒకటినుండి ధాన్యం లెవీ?

హైద్రాబాద్ డిసెంబరు 11

రైతునుండి యకరాకు 2 బస్తాల ధాన్యం సేకరణకు జనవరి ఒకటవ తేదీనుండి పూనుకొనవచ్చునని రాష్ట్ర శాసనసభలో వ్యవసాయ శాఖా మంత్రి సూచించారు

శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ప్రవేశపెట్టిన సభవారి దృష్టికితెచ్చే తీర్మానంపై మాట్లాడుతూ ఈ విషయం ప్రభుత్వం నిర్ణయంచేయలేదని మంత్రి అన్నారు రైతులతో సంప్రతించి నివేదికలు పంపమని కలెక్టర్లను కోరారట కొంతమంది ఇంకా నివేదికలు పంపలేదు

అయితే త్వరలో నిర్ణయం జరుగుతుందని జనవరి 1 నుండి పథకం ప్రారంభమవుతుందని ఆయన అన్నారు

ఇటువంటి చర్యలను తాము బలపరుస్తామని అయితే పది యకరాలలోపువారికి ఈ ధాన్య సేకరణనుండి మినహాయింపు వుండాలని శ్రీ విశ్వేశ్వరరావు అన్నారు

కేంద్ర ఎక్సైజుతో అమ్మకంపన్ను విలీనంచేసే సమస్య

న్యూఢిల్లీ డిసెంబరు 11

ప్రస్తుతానికి ఇక ఏ సరకుకు కూడా అమ్మకం పన్నును కేంద్ర ఎక్సైజు పన్నుతో విలీనం చేయాలన్న ప్రతిపాదనకు రాష్ట్రాలేవీ అంగీకరించలేదని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి నేడు రాజ్యసభలో తెలియజేశారు.

కామన్‌వెల్తులో కీన్యాకు సభ్యత్వం

నైరోబీ డిసెంబరు 11

కీన్యాను బ్రిటిష్ కామన్‌వెల్తులో సభ్యదేశాలుగా చేర్చుకోవడానికి తాము నిర్ణయించుకొన్నట్లు బ్రిటీషు ప్రధాని కీన్యా ప్రధాన మంత్రికి తంతి నిచ్చారు

కీన్యా తరపున న్యూఢిల్లీలో ఒక రాయబార కార్యాలయాన్ని నెలకొల్పుతామని కీన్యా ఆర్థికమంత్రి నేడిక్కడ ప్రకటించారు

నైరోబీలో భారతదేశం తరపున హైకమీషన్ నెలకొల్పుతామని ఢిల్లీనుండి ప్రకటన వెలువడటంతో కీన్యా ఆర్థికమంత్రి ఈ విషయం తెలిపారు.

చైనా చే కీన్యా గుర్తింపు

హాంకాంగ్ డిసెంబరు 11

నూతనంగా స్వతంత్ర రాజ్యంగా అవతరించిన కీన్యాను చైనా ప్రజా రిపబ్లిక్ గుర్తించింది

ఈ విషయాన్ని కీన్యా ప్రధాని కెన్యాట్టాకు తెలుపుతూ చైనా విదేశాంగ మంత్రి మార్షల్ చెన్ - యీ టెలిగ్రామ్ పంపించారు ఈ సందర్భంలో ఆయన కీన్యా ప్రజలకు చైనా తరపున అభివందనలను తెలియజేశారు

స్వదేశానికి గగన విహారుల ఆగమనం

మాస్కో డిసెంబరు 11

రష్యా గగన విహారులు వాలెంటినా ఆమె భర్త నికొలయేవ్ బైకోవస్కీ దంపతులు ఆగ్నేయాసియా పర్యటన ముగించుకొని టాస్కెంట్ చేరారని టాస్ వార్తాసంస్థ తెలియజేసింది

బియ్యం టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనపర్చుకోవాలి

కేరళ కమ్యూనిస్టు కార్యదర్శివర్గ ప్రకటన

తిరువనంతపురం డిసెంబరు 11

బియ్యం టోకు వర్తకాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం ఒక్కటే ధరల స్థిరీకరణకు మార్గమని కేరళ కమ్యూనిస్టుసమితి కార్యదర్శివర్గం నేడు ఒక ప్రకటన చేసింది ప్రభుత్వంపై వత్తిడి తీసుకొని వచ్చేనిమిత్తం పార్టీ శాఖలన్నీ ఈ సమస్యపై సభలు ప్రదర్శనలు జరిపి ఆందోళన చేయవలసిందిగా కోరింది

ఆంధ్రదేశంనుండి వచ్చే బియ్యంతోసహా అన్ని రకాల బియ్యం ధరలు రాష్ట్రమంతటా విపరీతంగా పెరిగిపోయాయనీ అందుచేత చౌక దుకాణాలద్వారా ఎక్కువ మేరకు బియ్యం సరఫరాచేయాలనీ బియ్యం అమ్మకంపై పన్ను తొలగించాలనీ, ఎక్కువ చౌక దుకాణాలు తెరవాలనీ ఈ ప్రకటనలోకోరింది ఈపై చర్యలు తీసుకొనేటట్లు పెద్దయెత్తున ప్రజాందోళన సాగించాలని విజ్ఞప్తి చేసింది

అమ్మబడును
35 H P పారన్ మేక్
ఫెర్గూసన్ [illegible]క్టరు
కంప్లీటు సెట్టు రూ 18 000 లు.
వివరములకు కనకదుర్గా మిల్ స్టోర్సు.
పోస్టు బాక్సు నెం 38 విజయవాడ - 1

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
మచిలీపట్టణం - డివిజన్

శ్రీ ద్రాక్షారపు మల్లిఖార్జునరావుగారి జీవితం మీద మచిలీపట్టణం డివిజనల్ ఆఫీస్ వారిచే జారీ చేయబడిన నెంబరు 38309220 గల పాలసీ పోయినట్లు నోటీసు యివ్వబడి యుండుటచే యీ తేదీనుండి నెల లోపున మాకు యెట్టి ఆక్షేపణ అందనిచో డూప్లికేటు పాలసీ జారీ చేయబడును

(సం) పి యస్ సుందరం,
డివిజనల్ మేనేజరు
మచిలీపట్టణం 12 12-1963

కోరింత దగ్గు అనే
కక్కాయ దగ్గుకు

స్టాకువారి కొంగ మార్కా మందు ప్రాణదానమిచ్చును పిల్లలకు ఎంతవించు కోరింత దగ్గుకు నిరపాయకర మైన మందు 8 అమావాస్యలు పోవలయుననియేమారవద్దు 8 రోజులలో తప్పక గుణమిచ్చును ఆంధ్రలో అన్ని మందుల షాపులలో దొరకును

జి ఎస్ స్టియర్స్ & కో.,
మద్రాసు 1



సంపాదకవర్గం: కొటగడ్డ రాజగోపాలరావు (అధ్యక్షులు), ఏటుకూరు బలరామమూర్తి తుమ్మల వెంకటరామయ్య విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్, కొటగడ్డ రాజగోపాలరావు; స్వతంత్ర అక్షు ప్రింటర్స్ విజయవాడ-4